సమావేశము - VI
వాల్యూము - V
సెం. 3

వెల : రూ. 26-00
27 డిసెంబరు, 2016
మంగళవారం,
(శక సం. 1938,
పుష్యం - 6)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | సభాకార్యక్రమము | ... | 1 |
| 2. | ప్రకటన | ... | 2 |
| 3. | సభాకార్యక్రమము | ... | 2 |
| 4. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | ... | 2 |
| 5. | ప్రభుత్వ తీర్మానము : కొంతమంది శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి | ... | 6 |
| 6. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (కొనసాగింపు) | ... | 7 |
| 7. | ప్రభుత్వ తీర్మానము : కొంతమంది శాసన సభ్యుల సస్పెన్షన్ ఎత్తివేత గురించి | ... | 14 |
| 8. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (కొనసాగింపు) | ... | 14 |
| 9. | సభాకార్యక్రమము : వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 17 |
| 10. | జీరో అవర్ | ... | 17 |
| 11. | లఘుచర్చ : "బలహీన వర్గాల గృహనిర్మాణంతో పాటు రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప మరియు రెండు పడక గదుల ఇళ్ల" గురించి | ... | 20 |

# తెలంగాణ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి. ఎస్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## (ఆరవ సమావేశము – తొమ్మిదవ రోజు)

## మంగళవారం, డిసెంబరు 27, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. SPEAKER: Please resume your seats. Now, Question Hour.

(కాంగ్రెస్, తెలుగుదేశం, బి.జె.పి సభ్యులు వారి సీట్ల దగ్గర నిలబడి ఒక నిమిషం మాట్లాడటానికి అవకాశమివ్వాలని కోరసాగారు)

### సభాకార్యక్రమము

శ్రీ సండ్ర వెంకట వీరయ్య (సత్తుపల్లి) (మైకు లేకుండా): అధ్యక్షా, ఎస్.సి వర్గీకరణ మీద ప్రధానమంత్రిగారి దగ్గరకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలనే విషయమై వాయిదా తీర్మానం ఇచ్చాం. కాబట్టి మాకు ఒక నిమిషం మాట్లాడటానికి అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్: శాసనసభ ఆల్‌రెడీ తీర్మానం చేసి పంపించింది. గౌరవ సభ్యులందరికీ బిఏసిలో తీసుకున్న నిర్ణయాల గురించి తెలుసు, సభా సంప్రదాయాలు తెలుసు. ముఖ్యమంత్రి గారు సభకు వచ్చిన సందర్భంగా ఏమైనా ఉంటే అప్పీల్ చేయండి.

శ్రీ టి. హరీష్ రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, మేం అప్పీల్ చేస్తున్నదేమిటంటే ఏ అంశమైనా ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉన్నది. బిఏసి నిర్ణయాల ప్రకారం క్వశ్చన్ అవర్ తరువాత వాయిదా తీర్మానాలను సభాపతిగారు పరిశీలించడం జరుగుతుంది. సభ్యులు క్వశ్చన్ అవర్‌ను ఈ రకంగా డిస్టర్బ్ చేయడం మంచిది కాదు. మీరు అడిగిన అంశాన్ని కూడా చర్చించడానికి మేం సిద్ధంగా ఉన్నాము. మీరు ఏ ఫాంలో వస్తారో వచ్చి టీ బ్రేక్‌లో సభాపతి గారిని కలవండి. The Government is ready to discuss any issue for any number of hours. కానీ ఈ రకంగా సభా సమయాన్ని వృథా చేయడం మంచిది కాదు. చాలా విలువైన ప్రశ్నలున్నాయి. సభ్యులందరూ వెయిట్ చేస్తున్నారు. నేను అంశంలోకి పోవడం లేదు. అంశంలోకి వెళితే నేను కూడా చాలా విషయాలను చెప్పాల్సి వస్తుంది. సభ సజావుగా జరగడానికి సహకరించండి. పోడియంలోకి రావద్దు. గతంలోనే తీసుకున్న నిర్ణయాల ప్రకారం పోడియంలోకి వస్తే కఠినమైన నిర్ణయాలు తీసుకుంటామని బిఏసీలో నిర్ణయించుకున్నాము. సభ సజావుగా జరిగి క్వశ్చన్ అవర్ జరగడానికి గౌరవ సభ్యులందరూ సహకరించాలి. మీరు అడుగుతున్న అంశాన్ని కూడా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. మీరు ఏ ఫాంలో వస్తారో స్పీకర్‌గారికి చెప్పండి. The Government is ready to discuss any issue.

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్(అలంపూర్)(మైకు లేకుండా): మాదిగలను బయటికి పంపించి సభ నడుపుకోవాలనుకుంటున్నారు. మా హక్కులను అణగదొక్కుతున్నారు.

మిస్టర్ స్పీకర్: ఇది ప్రశ్నోత్తరాల సమయం. మీరు అడుగుతున్న అంశానికి సంబంధించి శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చేసి గతంలో ఢిల్లీకి పంపింది. ఈ విషయంలో ఎవరికీ భిన్నాభిప్రాయం లేదు. అవసరాన్ని, సందర్భాన్ని బట్టి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని పోదాం.

(కొంత మంది కాంగ్రెస్, తెలుగుదేశం, బి.జె.పి సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట)(మైకు లేకుండా): అధ్యక్షా, ఒక నిమిషం అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్: కిషన్ రెడ్డి గారూ, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారూ, రేవంత్ రెడ్డి గారూ ఒక నిమిషం కాదు కదా హాఫ్ మినిట్ కూడా ఇవ్వడానికి అవకాశం లేదు. క్వశ్చన్ అవర్‌ని డిస్టర్బ్ చేయకుండా సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(కొంత మంది కాంగ్రెస్, తెలుగుదేశం, బి.జె.పి సభ్యుల నుంచి అంతరాయం)



J.320-1 [G]

## ప్రకటన

MR.SPEAKER: I am to announce to the House that the following Bills will be taken up by the House tomorrow i.e., Wednesday, the 28th December, 2016 and the amendments to the Bills will be received upto 3.00 p.m. today.

The Telangana transfer of pending cases of the State of Telangana from the Andhra Pradesh Administrative Tribunal to High Court of Judicature, at Hyderabad, 2016.

The Telangana Acts (Repealing) Bill, 2016.

The Telangana Value Added Tax (Fourth Amendment) Bill, 2016.

The Telangana Value Added Tax (Fifth Amendment) Bill, 2016.

The Right to fair compensation and Transparency in land acquisition, rehabilitation and resettlement (Telangana Amendment) Bill, 2016.

The Khammam (Metropolitan Area) Police Bill, 2016.

The Greater Hyderabad Municipal Corporation (Second Amendment) Bill, 2016

## సభాకార్యక్రమము

(కొంత మంది కాంగ్రెస్, తెలుగుదేశం, బి.జె.పి సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్(మైకు లేకుండా): దళితులను అన్ని రకాలుగా అణచివేస్తున్నారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళతామని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్: ఎస్.సి, ఎస్.టిల అంశం మీద చర్చ జరిగినప్పుడు మీరు ప్రస్తావిస్తున్న అంశం గురించి మాట్లాడండి. I am appealing to all the Members to resume their seats and maintain silence. Please co-operate with the Chair. Now, Question No.2167, Minister for Irrigation….

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## భక్త రామదాసు ప్రాజెక్టు

ప్రశ్న నెం.78( 2167)

శ్రీ బానోత్ మదన్‌లాల్ (వైరా): – సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) భక్త రామదాసు ప్రాజెక్టు పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి;

(ఆ) ప్రాజెక్టు అంచనా వ్యయం ఎంత? సదరు ప్రాజెక్టు క్రింద ఎంత విస్తీర్ణంలో ఆయకట్టుకు సాగునీటిని సమకూర్చాల్సి ఉంది;

(ఇ) ఎప్పటిలోగా ప్రాజెక్టు పూర్తవుతుంది; ఆయకట్టు అంతటికి నీటిని విడుదల చేయడమవుతుందా?

సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్‌రావు ):- (అ)దాదాపు 92 శాతం పనిని పూర్తిచేయడమయింది. మిగిలిన పని చురుకుగా కొనసాగుతున్నది.

(ఆ) (1) ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 90.87 కోట్లు.

(2) ఆయకట్టు: డిబిఎం 60 – ఎస్.ఆర్.ఎస్.పి. II వ దశ వ్యవస్థ క్రింద 58.958 ఎకరాలను స్థిరీకరించడమయింది.

(ఇ)ఇటీవల 2017, జనవరిలో పథకాన్ని ప్రారంభించడ మవుతుందని అంచనా వేయడమయింది. ఆయకట్టుకు ఈ కాలంలో పాక్షికంగానూ, 2017, ఖరీఫ్‌లో ఆయకట్టు అంతటికి నీటిని విడుదల చేయడమవుతుంది.

(ఈ దశలో శ్రీ సండ్ర వెంకట వీరయ్య, శ్రీ ఎస్.ఏ సంపత్ కుమార్ పోడియం దగ్గరికి వచ్చారు)

MR.SPEAKER: This is Question Hour. క్వశ్చన్ అవర్‌లో డీవియేషన్‌లను అనుమతించేది లేదు.

శ్రీ బానోత్ మదన్‌లాల్: అధ్యక్షా, హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి. వెంకట వీరయ్య గారూ ఖమ్మం జిల్లా గురించే మాట్లాడుతున్నాను. మాలాంటి జూనియర్ సభ్యులకు మాట్లాడే అవకాశమిస్తే మాట్లాడనివ్వండి.

(పోడియం దగ్గర ఉన్న సభ్యులు సభకు అంతరాయం కల్గించసాగారు )

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్‌కు ఉండే ప్రాధాన్యతను గుర్తించండి.

10.10 ఉ.

శ్రీ బానోత్ మదన్ లాల్ : అధ్యక్షా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే వర్షపాతం తక్కువగా ఉన్న మండలం తిరుమలాయ పాలెం. ఆ మండలంలో సరైన వర్షపాతం లేకపోవడం వల్ల కనీసం ఒక పంట కూడా పండుతుందనే నమ్మకం ఉండేది కాదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆఖేరుపైన డ్యాములు కట్టి నీళ్లివ్వాలని ఎన్ని సార్లు ప్రభుత్వాన్ని వేడుకున్నప్పటికి ఆనాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి గారు తిరుమలాయ పాలెం ఆవేదనను, అవసరాన్ని

గుర్తించి భక్తరామదాసు ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసినందుకు...........

( గౌరవ సభ్యులు శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్, శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు పోడియంలో నినాదాలు చేస్తూ సభకు ఆటంకం కలిగించసాగారు.)

( అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మనం తీర్మానాన్ని ఆమోదించడం న్యాయం జరగడం కోసమే, షార్ట్ డిస్కషన్‌కు అలౌ చేశాము, ఇంకా మీరేమైనా ప్రస్తావించదల్చుకుంటే జీరో అవర్‌లో ప్రస్తావించండి. ఈ విధంగా ఇచ్చిన అవకాశాలను వాడుకోకుండా సభను అడ్డుకోవడం సభా సంప్రదాయం కాదు.

(అంతరాయం)

శ్రీ బానోత్ మదన్ లాల్: అధ్యక్షా, భక్త రామదాసు ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారాతిరుమలాయ పాలెం మండలానికి నీళ్లిచ్చే కార్యక్రమాన్ని చేపట్టినందుకు నీటి పారుదల శాఖ మంత్రి గారికి, మా జిల్లా మంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదములు. 92 శాతం పనులు ఇప్పటికే పూర్తయ్యాయని చెప్పడం జరిగింది. కావున మిగతా పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే విషయాన్ని తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

(ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాల కాలం గడిచిందని, దళితులు లేని సభ, మాదిగలు లేని మంత్రి వర్గమని, దళితులకు న్యాయం చేయాలనుకునే వారు నిలబడి మద్దతు తెలియజేయాలని, ఈ జాతి వ్యతిరేకులు కూర్చోమని, శాసనసభ సాక్షిగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని నెరవేర్చాలని గౌరవ సభ్యులు శ్రీ సంపత్‌కుమార్ పోడియం దగ్గర నిలబడి నినాదాలు చేస్తూ సభకు ఆటంకం కలిగించడం జరిగింది)

(గౌరవ సభ్యులు శ్రీ సండ్ర వెంకటవీరయ్య గారు , సంపత్ కుమార్ గార్ల నుంచి అంతరాయం)

శ్రీ టి. హరీశ్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఉత్తమ్ కుమార్ గారు, చిన్నారెడ్డి గారు మీరు ప్రధాన ప్రతిపక్షంగా ఉండి మీ సభ్యులను ప్రోత్సహించి పోడియంలోకి పంపించి, ఈ విధంగా సభను అడ్డుకోవడం భావ్యం కాదు. దయచేసి మీ సభ్యులను వెనకకు పిలిచి కూర్చోపెట్టండి. మీరు సీనియర్‌లు, గతంలో మంత్రులు గా పనిచేశారు. సభా వ్యవహారాలను ఎలా నడపాలో మీకు తెలుసు, బిఏసి సమావేశంలో చర్చించాం. ఎప్పుడంటే అప్పుడు సభ్యుడు పోడియంలోకి వచ్చి నాకు మైక్ ఇవ్వాల్సిందే, ఇది మాట్లాడాల్సిందే అంటే There are some Rules and Procedures. మీరు ఇష్టం వచ్చినట్లుగా సభా సంప్రదాయాలను అడ్డుకోవడం మంచిది కాదు. మీరు ఏ అంశాన్ని చర్చించాలన్నా మేము చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని మరలా చెబుతున్నాను. ఈరోజు బిజినెస్ ఆల్‌రెడీ లిస్ట్ అయింది. కావున, ఆ రకంగా తీసుకొని ముందుకు పోదాము. దయ చేసి మీ సభ్యులను కూర్చోబెట్టండి, మీరు వారిని ప్రోత్సహించి పోడియంలోకి పంపడం, ఈ రకంగా సభను అడ్డుకోవడం సభా నిబంధనలకు విరుద్ధంగా ఉంది. దయచేసి మీ మీ సభ్యులు పోడియంలోకి రాకుండా, వారి సీట్లలో కూర్చోమని కోరుతున్నాను. సభను సజావుగా జరిగే విధంగా సహకరించండి. మీరేమైనా మాట్లాడాలనుకుంటే జీరో అవర్ ఉంది. ఏ అంశాన్నైనా మాట్లాడే అవకాశం ఉంది కనుక ఆ అవకాశాన్ని తీసుకోండి లేదా గౌరవ సభ్యులు తమ స్థానాల్లో కూర్చోవాలని కోరుతున్నాను. మీ పార్టీ సభ్యులను వారి సీట్లలో కూర్చోపెట్టాలని వారి నాయకులకు చివరి సారిగా అప్పీల్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్‌కు సంబంధించి మీకేమైనా సమయం కావాలంటే ఇస్తాము. మీరు జీరో అవర్‌లో మీ సమస్యను రెయిజ్ చేయండి.

(గౌరవ సభ్యులు శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్ గారు, శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు తమకు న్యాయం చేయాలని కోరడం జరిగింది.)

( అంతరాయం)

శ్రీ బానోత్ మదన్ లాల్: అధ్యక్షా, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం ద్వారా తిరుమలాయ పాలెం, ఖమ్మం రూరల్ రఘునాధపాలెం మండలంలో ఉన్నటువంటి 17 గ్రామాలు సాగర్ ఆయకట్టుకు అవతల, సాగర్ కెనాల్ డీప్ కట్‌లో ఉండటం మూలానా ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నాయి. ఆ17 గ్రామాలకు కూడా భక్త రామదాసు ఎత్తిపోతల పథకాన్ని ఎక్స్‌టెండ్ చేసి రఘునాధ పాలెంకి కూడా నీటిని అందిస్తే మంచిదని కోరుతున్నాను.

(అంతరాయం)

( తమకు న్యాయం చేయాలని గౌరవ సభ్యులు శ్రీ సంపత్ కుమార్ మరియు సండ్ర వెంకటవీరయ్య గార్లు పోడియం దగ్గర కూర్చొని నినాదాలు చేశారు)

మిస్టర్ స్పీకర్: తీర్మానం చేసిన తరువాత జీరో అవర్‌లో సమయం ఇస్తామని చెప్పిన తరువాత..

శ్రీ టి. హరీశ్ రావు: అధ్యక్షా, భక్త రామదాసు ఎత్తిపోతల పథకాన్ని ఈ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని తిరుమలాయ పాలెం, కూసుమంచి పల్లి, ముదిగొండ, నేల కొండ పల్లి, ఖమ్మం రూరల్ కరవు మండలాలకు నీరందించే పథకాన్ని గౌరవ మంత్రి గారు చేపట్టడం జరిగింది. సాగు నీరు మరియు త్రాగునీరు రాకుండా అనేక ఇబ్బందులు పడుతున్న ఖమ్మం జిల్లా ప్రజలకు భక్తరామదాసు ప్రాజెక్టు వరప్రదాయని. ఖమ్మం జిల్లా ప్రజల సాగునీటికి సంబంధించిన అంశం గురించి చర్చ జరుగుతుంటే ఖమ్మం జిల్లా ఎమ్మెల్యే అయిన సండ్ర వెంకట వీరయ్య గారు ఈ విధంగా సభను అడ్డుకోవడమనేది ఆ ప్రాంత ప్రజలకు అన్యాయం చేయడమే, ఖమ్మం జిల్లా ప్రజలకు నీళ్లందించే విషయాన్ని సభ్యులు కోరితే మంచిది. 5.5 టి.ఎమ్.సి.ల ద్వారా 58,958 ఎకరాలకు ఈ ప్రాజెక్టు ద్వారా నీటిని అందించబోతున్నాము. ఈ ప్రాజెక్టులో భాగంగా సబ్‌స్టేషన్, హై టెన్షన్ లైన్ నిర్మాణానికి 30 కోట్ల రూపాయలు, భూసేకరణకు 16 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత రికార్డు సమయం 1 సంవత్సర కాలంలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేసి, ఖమ్మం జిల్లా ప్రజలకు నీళ్లిచ్చామని గర్వంగా చెబుతున్నాను. గతంలో ఇరిగేషన్ ప్రాజెక్టులంటే సంవత్సరాల తరబడి కట్టేవారు. కానీ, టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాత ఖమ్మం జిల్లాలోని కరవు పీడిత ప్రాంతాలకు నీళ్లందించాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూనుకుంది. పనులన్నీ దాదాపుగా పూర్తి కావచ్చాయి. జనవరి మొదటి వారంలోనే ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఈ ప్రాజెక్టుని ప్రారంభించి జాతికి అంకితం చేస్తామని తెలియజేస్తున్నాను.

( గౌరవ సభ్యులు శ్రీ సండ్ర వెంకట వీరయ్య గారు, శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్ గారు పోడియం వద్ద కూర్చున్నారు. "దళిత వ్యతిరేక ప్రభుత్వం నశించాలి", "దళితులను అణగదొక్కుతున్న ప్రభుత్వం నశించాలి" అంటూ నినాదాలు చేస్తున్నారు.)

**(అంతరాయం)**

## నిజామాబాదు జిల్లా జైలు

ప్రశ్న నెం.79(2050)

డాక్టర్ జి. చిన్నారెడ్డి (వనపర్తి):– హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) నిజామాబాదు జిల్లా జైలును కొత్త ఆవరణలోకి మార్చిన విషయం వాసవమేనా; అయితే సదరు ఆవరణలో అన్ని సౌకర్యాలు కల్పించడమయిందా;

(ఆ) పాత ఖిల్లా జైలుకు చెందిన భూమిని దేవదాయ శాఖకు బదిలీ చేసిన విషయం వాస్తవమేనా;

(ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి?

హోం శాఖ మంత్రి **(శ్రీ నాయిని నరసింహారెడ్డి):-**(అ) అవునండీ. నిజామాబాదు జిల్లా జైలును పాత ఖిల్లా నుండి 2007లోనే సారంగపూర్ గ్రామం వద్ద గల కొత్త ఆవరణలోకి తరలించడమయింది. సంబంధిత నియమావళి క్రింద అవసరమైన విధంగా లోపల వుండే వారికి అన్ని సౌకర్యాలను కల్పించడమైంది.

(ఆ) & (ఇ) 14.10.2008 తేదీ గల ప్రభుత్వ మెమో నెం.37402/జైళ్లు.బి2/2005-5 ద్వారా ఇచ్చిన ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాత ఖిల్లా జైలు వద్ద జైళ్ల శాఖ ఆధీనంలో వున్న 53 ఎకరాల 16 గుంటల మొత్తం భూమి, కట్టడాలను 2009, జనవరి 21వ తేదీన నిజామాబాదు కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్‌కు అప్పగించడమయింది. అయితే దేవాదాయ శాఖకు బదిలీ చేయలేదు.

(అంతరాయం)

**10.20 ఉ.** శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి) : అధ్యక్షా, ముందు సభ్యులు వారి వారి స్థానాల్లో కూర్చుంటే మాట్లాడదాము. తెలంగాణ రాష్ట్రసమితి సంపూర్ణమైన మద్దతుతోనే కాకుండా యునానిమస్‌గా ఈ సమస్యపై తీర్మానం చేశాము. రెండవది తెలంగాణ రాష్ట్రసమితి గాని, మా ప్రభుత్వం గాని మెప్పు కోసం చేయలేదు. ఏదైనా పని చేస్తే మనస్ఫూర్తిగా చేస్తాము. ఆ సమస్య పరిష్కారం కోసం తన శక్తి వంచన లేకుండా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుంది. గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు కడియం శ్రీహరి గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి గారితో సహా తెలంగాణ రాష్ట్ర సమితి శాసన సభ్యుల బృందం ఢిల్లీకి పోయి ప్రధాన మంత్రి గారికి మెమొరాండమ్ కూడా ఇచ్చాము. తెలంగాణ రాష్ట్రప్రభుత్వ పరంగా ఏ ఏ చర్యలు చేపట్టాలో వాటన్నింటికీ చర్యలు చేపట్టాము. ఈ విషయంపై మరోసారి చర్చ పెట్టాలని అంటే తప్పకుండా ఇంకో ఫాంలో రండి, షార్ట్ డిస్కషన్ పెట్టండి. నిజంగానే మీకు ప్రేమ ఉంటే, ఈ సమస్య పరిష్కారం కావాలనే తపన ఉంటే అసెంబ్లీలో షార్ట్ డిస్కషన్‌కి చర్చ పెడదాము. అవసరమైతే ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోడానికి కూడా మాకు అభ్యంతరం లేదు. కాని, ఈ విధంగా చేయడం మాత్రం తగదు.

మిస్టర్ స్పీకర్ : చిన్నారెడ్డి గారూ, ప్రశ్న మీకు సంబంధించింది. మీరు మాట్లాడండి. చిన్నారెడ్డిగారు, I am going to another Question.

(అంతరాయం)

(సభ్యులు సర్వశ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్, సండ్ర వెంకట వీరయ్య పోడియం వద్ద నిలబడి "దళిత వ్యతిరేక ప్రభుత్వం నశించాలి" అని నినాదాలు చేయసాగారు.)

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, పదే పదే క్వశ్చన్ అవర్‌లో గౌరవ సభ్యులు చిన్నా రెడ్డి గారికి మైక్ ఇస్తే కూడా వారు నిరాకరిస్తున్నారు. చిన్నారెడ్డిగారూ ఇది మీకు తగదు. మీరు సీనియర్ శాసన సభ్యులు, మీరు క్వశ్చన్ అవర్‌ను వినియోగించుకోవాలి. మీరు ప్రశ్న అడగండి, ప్రభుత్వం సమాధానం చెప్తుందని ఐదు సార్లు స్పీకర్ గారు మిమ్మల్ని నేమ్ చేసిన తరువాత కూడా మాట్లాడకపోవడం చాలా దురదృష్టకరం. ఒకవేళ వారు మాట్లాడడానికి ఇష్టపడకపోతే మూడవ ప్రశ్న ఉంది. చాలా విలువైన ప్రశ్నలు ఉన్నాయి. సభ్యులందరూ వేచి యున్నారు. తరువాతి ప్రశ్నకు వెళ్లాల్సిందిగా తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్‌లో ఏ సబ్జెక్ట్ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చేది లేదు. దయచేసి సహకరించాలి.

## మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవులు

ప్రశ్న నెం.80 (2178)

శ్రీమతి బోడిగ శోభ (చొప్పదండి), శ్రీమతి కోవ లక్ష్మి (ఆసిఫాబాద్), శ్రీమతి అజ్మీరా రేఖ(ఖానాపూర్):– ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) రాష్ట్రంలోని మహిళా ఉద్యోగులు, మహిళా ఉపాధ్యాయులకు శిశు సంరక్షణ సెలవులను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఆ ) అయితే, పెంచిన సెలవుల సంఖ్య ఎంత;

(ఇ) ప్రసూతి సెలవులకు అదనంగా ఈ సెలవులు ఉన్నాయా;

(ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్):- (అ) ప్రభుత్వం శిశు సంరక్షణ సెలవు అనే కొత్త సెలవు కేటగిరిని మహిళా ఉద్యోగుల కోసం ప్రవేశ పెట్టింది.

ఆ) 3 నెలలు.

ఇ) అవునండీ.

ఈ) మహిళా ఉద్యోగులు పిల్లలకు 18 సంవత్సరాల వయస్సు వరకు మొదటి ఇద్దరు పిల్లలను చూసుకోవడానికి (వికలాంగ పిల్లల విషయంలో 22 సంవత్సరాలు) 3 నెలల వరకు శిశు సంరక్షణ సెలవును పొందవచ్చు.

శ్రీమతి కోవా లక్ష్మి : అధ్యక్షా, మహిళా ఉద్యోగుల పిల్లల సంరక్షణ కోసం 90 రోజుల సెలవు దినాలు ప్రకటించడం జరిగింది. ఆ సెలవు దినాలను మహిళా ఉద్యోగులు ఏ విధంగా ఉపయోగించుకోవాలి అని సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను.

(శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్ డిస్కషన్ నిమిత్తం సమయం కేటాయించమని స్పీకర్ గారిని కోరుతున్నారు.)

శ్రీమతి గొంగిడి సునీత : అధ్యక్షా, ఈ ప్రభుత్వం మొదటి నుండి అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. గతంలో మార్కెట్ కమిటీలు వేసినప్పుడు 50శాతం రిజర్వేషను ఇవ్వమని ప్రతిపక్షనాయకులు అడగగానే వెంటనే ప్రకటించారు మా ముఖ్యమంత్రి గారు. రేపు రిక్రూట్‌చేసుకోబోతున్న ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడం, ఈమధ్యనే హోం గార్డుల విషయంలో కూడా రిజర్వేషన్లు కల్పించడం మాకు చాలా సంతోషంగా ఉంది. మహిళా ఉద్యోగస్తులు ఉద్యోగాల్లో ఉంటూ పిల్లల సంరక్షణ కోసం సెలవు దినాలు కావాలని కోరుకున్నప్పుడు పిల్లల సంరక్షణే దేశ సౌభాగ్యానికి ప్రతీక అని ముఖ్యమంత్రి గారు గుర్తించి 90 రోజుల సెలవు దినాలు ప్రకటించినట్లుగా మాకు సమాచారం ఉంది. మెటర్నిటీ లీవు కాకుండా ప్రత్యేకంగా అదనంగా 90 రోజుల సెలవు వర్తిస్తుందా అని మంత్రి గారిని అడుగుతున్నాను. 90 రోజుల సెలవులు ఒక్కసారిగా వినియోగించుకోడానికి అవకాశం ఉంటుందా, ఎన్ని స్పెల్స్‌లో వాడుకోడానికి అవకాశం ఉంటుందో మంత్రి గారు వివరించాలని కోరుతున్నాను. పిల్లలను సంరక్షించుకోడానికి మహిళా ఉద్యోగులకు మంచి అవకాశం ఇచ్చారు. కాబట్టి, ఈ విషయంపై పూర్తి వివరాలను చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఈ సెలవు దినాలను ఉపయోగించుకోడానికి ముందుగానే అప్లై చేసుకోవాల్సి ఉంటుందా, లేకా తరువాత అయినా తెలియపరచవచ్చా, ఈ సెలవు దినాలను, ఎల్.టి.సి.ని కలిపి అవెయిల్ చేసుకోవచ్చా అనే విషయంపై క్లారిటీ ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, టి.ఎన్.జి.ఓ. సంఘంతో సహా అనేక రకాల ఉపాధ్యాయ సంఘాలు, అనేక రకాల ఉద్యమ సంఘాలు మహిళలకు ప్రసూతి సెలవులతోబాటు కేంద్ర ప్రభుత్వం కొన్ని అదనపు

సెలవులను మంజూరు చేసింది, మన రాష్ట్రంలో కూడా ఆ విధంగా ఇవ్వాలని 10వ పి.ఆర్.సి.కి రికమండ్ చేస్తే, ఆ పదవ పిఆర్‌సి ప్రభుత్వానికి రికమండ్ చేసింది. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి తెలియజేసినప్పుడు ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా మహిళలకు ఈ సెలవులు తప్పకుండా కావాలి, మంజూరు చేయలనే ఉద్దేశంతో 6నెలల ప్రసూతి సెలవులకు తోడుగా మరో 3నెలల సెలవులను మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నాము. ఈ సెలవులు 3నెలల పసి పాప నుండి 18 సంవత్సరాలు వచ్చే వరకు ప్రతి సారి 15రోజులకు మించకుండా 6సార్లు ఈ సెలవులను ఉపయోగించుకునే ఆస్కారం ఉంది. ఒకవేళ కుటుంబంలో వికలాంగ పిల్లలు ఉండి ఉంటే 22 సంవత్సరాల వరకు ఈ 3నెలల సెలవులను వాడుకునే వెసులుబాటును తెలంగాణ ప్రభుత్వం కల్పించింది. మహిళా ఉద్యోగుల పట్ల తెలంగాణ ప్రభుత్వం మంచి స్కీమ్‌ను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో మహిళా ఉద్యోగులకు మొదటి సారి ఈ సెలవులను ఇవ్వడం జరిగింది.

శ్రీమతి గొంగిడి సునీత : అధ్యక్షా, మంత్రి గారిని ఒక చిన్న క్లారిఫికేషన్ అడుగుతున్నాను. ప్రసూతి సెలవులు 6నెలలు కాకుండా మరొక 90రోజులు ఇచ్చామని చెప్తున్నారు. మెటర్నిటీ లీవు ఇద్దరు పిల్లలకు ఉపయోగించుకోడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా మీరు అదనంగా ఇచ్చిన 90 రోజుల సెలవులు ఇద్దరికీ వేర్వేరుగా ఇస్తారా అనే విషయంపై క్లారిటీ ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను.

(అంతరాయం)

**10.30 ఉ.** (సర్వశ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్, సండ్ర వెంకట వీరయ్య గార్లు పోడియం వద్ద ఉండి సమయం కేటాయించాలని కోరారు. )

శ్రీ టి.హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులను పదే పదే రిక్వెస్ట్ చేసినా కూడా, ఉద్దేశపూర్వకంగా సభను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. మా ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ గారు చెప్పారు. 29,నవంబర్,2014నాడు ఈ అంశాన్ని ఏకగ్రీవంగా వెంటనే పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సభలో తీర్మానాన్ని చేశాము. రెండవ సారి కూడా ఏకగ్రీవంగా సభ ద్వారా సమస్యను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాము. గౌరవ ఉప ముఖ్య మంత్రి కడియం శ్రీహరి గారి నేతృత్వంలో ఢిల్లీకి వెళ్లి గౌరవ ముఖ్య మంత్రి గారి నాయకత్వంలో ప్రధాన మంత్రి గారిని కలిసి వెంటనే పరిష్కరించాలని, మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున వారిని కోరడం జరిగింది. ఏ ఫార్మ్‌లో వచ్చినా ఈ అంశాన్ని ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉందని పదే పదే చెప్పినా ఉద్దేశపూర్వకంగా సభను అడ్డుకోవాలని, గౌరవ సభ్యులు ప్రయత్నం చేస్తున్న దృష్ట్యా, తమ ఆదేశం మేరకు కొంతమంది సభ్యులను సస్పెండ్ చేయడానికి తీర్మానం ప్రవేశ పెడుతున్నాను.

## ప్రభుత్వ తీర్మానము

### కొంతమంది శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

SRI T. HARISH RAO (MINISTER FOR LEGISLATIVE AFFAIRS): Speaker sir, with your permission, I beg to move:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Telangana State Legislative Assembly the following Members named by the Hon"ble Speaker be suspended from the service of the House for the remaining days of Session."

Sri S.A. Sampath Kumar

Sri A. Revanth Reddy

Sri S. Venkata Veeraiah"

(సభ్యులు శ్రీ రేవంత్ రెడ్డి తన సీట్‌లో తాను ఉన్నా కూడా తనను సస్పెండ్ చేయడం సరి కాదని "దళిత వ్యతిరేక ప్రభుత్వం నశించాలని" స్లోగన్‌లను చేశారు.)

(అంతరాయం)

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి (కొడంగల్): (మైక్‌లేకుండా) న్యాయాన్ని అడిగినందున దళిత సభ్యులను సభ నుంచి బయటికి పంపుతున్నారా. దళితులకు అవమానం, అన్యాయం జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్: జీర్ అవర్‌లో మాట్లాడేందుకు పర్మిట్ చేస్తాను.

MR. SPEAKER: Motion moved. The question is:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Telangana State Legislative Assembly the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for the remaining days of Session."

Sri S.A. Sampath Kumar

Sri A. Revanth Reddy

Sri S. Venkata Veeraiah"

(PAUSE)

The motion was carried and the Members were suspended from the service of the House for the remaining days of the Session.

I request the Members suspended to leave the House. చాలాసార్లు రిపీటెడ్‌గా అప్పీల్ చేశాను. జీరో అవర్‌లో అవకాశం ఇస్తానని చెప్పాను. ఎస్.సి., ఎస్.టి వర్గాల గురించి మాట్లాడేందుకు అవకాశం ఇస్తానన్నాను. ఇన్ని అవకాశాలు ఇచ్చినా కూడా సభను కంటిన్యుయస్‌గా డిస్టర్బ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. I request the Members suspended to leave the House.

(అంతరాయం)

(ఈ సందర్భంలో సభ్యులు సర్వశ్రీ ఎ.రేవంత్ రెడ్డిని, ఎస్.ఎ. సంపత్ కుమార్, సండ్ర వెంకట వీరయ్యలను సభ నుంచి మార్షల్స్ ఎత్తుకుని తీసుకెళ్లారు.)

(కొంతమంది కాంగ్రెస్, బి.జె.పి సభ్యుల నుంచి అంతరాయం)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

### షీ టీములు

ప్రశ్న నెం.81 (2168)

శ్రీమతి గొంగిడి సునీత (ఆలేరు), శ్రీమతి బోడిగ శోభ , శ్రీమతి అజ్మీరా రేఖ:– హోంశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) హైదరాబాదు, రాష్ట్రంలోని ఇతర నగరాలలో పనిచేస్తున్న “షీ” టీంల సంఖ్య ఎంత;

(ఆ) సదరు బృందాలను ఏర్పాటు చేసిన తరువాత నమోదు చేసిన కేసుల సంఖ్య ఎంత;

(ఇ) కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలలోని ప్రధాన కార్యస్థానాలలో “షీ” టీంలను ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా;

(ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

హోంశాఖ మంత్రి గారు (శ్రీ నాయిని నర్సింహారెడ్డి): (అ) తెలంగాణ రాష్ట్రంలో ఈ రోజు వరకు 221 “షీ” టీంలు పనిచేస్తున్నాయి.

(ఆ) “షీ” టీంలను ఏర్పాటు చేసిన తరువాత ఇప్పటి వరకు 3171 కేసులను నమోదు చేయడమయింది.

(ఇ) అవునండీ.

(ఈ) రాష్ట్రంలో ఇప్పటి వరకు 221 “షీ” టీంలను ఏర్పాటు చేయడమయింది.

(కొంతమంది కాంగ్రెస్, బి.జె.పి సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీమతి గొంగిడి సునీత: అధ్యక్షా, షీ టీంల ఏర్పాటు ద్వారా ఈవ్‌టీజర్స్ నుంచి మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని చెబుతున్నారు. ఈవ్‌టీజింగ్ చేస్తున్న పిల్లల్ని మీరు ఏవిధంగా దారిలో పెడుతున్నారు. ఆ పిల్లలపై కేవలం కేసులు మాత్రమే నమోదు చేస్తున్నారా? లేక ఆ పిల్లలకు కౌన్సిలింగ్ అందించి, వారి మైండ్ సెట్‌ను మార్చే ప్రయత్నం చేస్తున్నారా? మైనర్ పిల్లలు, స్కూల్లో చదువుతున్న పిల్లలు వీరి వల్ల ఇబ్బందులు పడుతున్నారు.

**10.40 ఉ.** మహిళలకు పూర్తి భద్రత కల్పించడం కోసం షీటీమ్‌లతో పాటు వీళ్లకు కౌన్సిలింగ్ ఏమైనా ఇప్పిస్తున్నారా? ఒకటి రెండు సార్లు కౌన్సిలింగ్ ఇచ్చిన తర్వాత కూడా వారి ప్రవర్తనలో మార్పు రాకపోతే మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే విషయాలను సవివరంగా చెప్పవలసినదిగా మంత్రిగార్ని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి: మహిళా భద్రత అనేది అత్యంత ఆవశ్యక మరియు ప్రధానమైన అంశం . ఈ ఉద్దేశ్యం తోనే, ఎన్నికలకు ముందు మా ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే మహిళా భద్రతకు, ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని టి.ఆర్.ఎస్. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నాము. మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా మా ప్రభుత్వం ఏర్పడిన వెనువెంటనే, మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ గౌరవ ముఖ్యమంత్రిగారు, ఒక ఉన్నత స్థాయి కమిటీ వేయడం, ఆ కమిటీ దేశంలోనే వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధానాలను సమీక్షించి నివేదిక ఇవ్వడం, అట్టి నివేదికపై ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవడం జరిగింది. మహిళా రక్షణ భద్రతలో భాగంగానే, హైదరాబాద్ సైబరాబాద్‌లలో షీ టీంలను 2014 అక్టోబర్ ఇరవై నాలుగవ తేదీ నుండి ఏర్పాటు చేయడం జరిగింది. షీటీంలు ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు పూర్తి అయ్యింది. ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులను నిరోధించి, రాష్ట్రాన్ని మహిళలకు ఒక సురక్షితమైన రాష్ట్రంగా మార్చడమే వీటి ముఖ్య ఉద్దేశ్యం. ప్రస్తుతం హైదరాబాద్ మహానగరంలో వంద, రాచకొండ, సైబరాబాదుల్లో 11 షీ టీంలు పనిచేస్తున్నాయి. ఈ టీంలు కొత్తగా ఏర్పడిన కమీషనరేట్‌లలో యాభై ఐదు షీ టీంలు పని చేస్తున్నాయి. ఇవి మహిళల రక్షణ కొరకు 24గంటలు పనిచేస్తున్నాయి.

కొత్తగా ఏర్పడిన జిల్లాల హెడ్‌క్వార్టర్లలో కూడా షీటీంలు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలలో మొత్తం 49 షీ టీంలు ప్రస్తుతం

పనిచేస్తున్నాయి. సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌లో ఐదు షీ టీంలు ఉన్నాయి. ఇంకా కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లలోనూ, అవసరమైన ఇతర ప్రాంతాలలోను షీ టీంలు ఏర్పాటు చేస్తాము. అన్ని కమీషనరేట్లలోను, జిల్లాలలోను మొత్తం 19 మంది ఆఫీసర్లతో కలిపి మొత్తం 147 మందికి షీ టీంలపై రెండు రోజుల ట్రైనింగ్ ప్రోగ్రాం గత నవంబర్‌లో పెట్టబడింది. రెండవ విడత ట్రైనింగ్ జనవరిలో ఇవ్వబడుతుంది. దాదాపు రెండువేల ఏడువందల ముప్పై మందిని కౌన్సిలింగ్ చేశాము. వేధించే వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు వారిని వారి తల్లిదండ్రుల సమక్షంలో నిపుణులచే కౌన్సిలింగ్ చేస్తున్నాము. మైనర్‌ల విషయంలో వారిలో పరివర్తన తేవడానికి ప్రభుత్వేతర సంస్థల సహాయం కూడా తీసుకుంటున్నాము. కౌన్సిలింగ్ తరువాత, చాలామంది మహిళల పట్ల వారి ప్రవర్తనకు పశ్చాత్తాప పడి ప్రవర్తనను మార్చుకోవడానికి అంగీకరించారు.

వీరిలో చాలా మంది పరివర్తన చెంది, ఈవ్ టీజింగ్‌కు వ్యతిరేకంగా ఫేస్‌బుక్, వాట్స్ ఆప్, ట్విట్టర్‌ల ద్వారా ప్రచారం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ఉమెన్ ట్రావెల్ మేడ్ సేఫ్ అనేది రాత్రి పూట ప్రయాణం చేయాల్సి అవసరమున్న మహిళల భద్రత కొరకు, మరియు దాడుల నిరోధం కోసం మొదలు పెట్టిన మరొక పద్ధతి. షీ టీంల వల్ల మహిళలో భద్రతా భావం పెరిగిందని, ఈవ్ టీజర్స్‌లో భయం కలిగిందని సాధారణ ప్రజలు, కాలేజీలు, స్కూళ్ల విద్యార్థుల నుండి ఉద్యోగినుల నుండి ఫీడ్ బ్యాక్ వచ్చింది. ప్రజలతోనే ఫీడ్ బ్యాక్ తీసుకున్నాను. కేసుల తీవ్రతను బట్టి, కౌన్సిలింగ్ చేయడమా లేక కేసు నమోదు చేసి చట్టప్రకారం శిక్షించడమా అనేది నిర్ణయించి చర్య తీసుకోబడుతోంది. తీవ్రతర కేసులలో, నిర్భయ చట్టాన్ని, రెండు కేసులలో పీడీ యాక్ట్‌ను కూడా పెట్టడం జరిగింది. ఈ ప్రభావంతో మొత్తానికి, మహిళలపై నేరాలు 20 శాతం తగ్గాయి. వేధింపులు కూడా తగ్గాయి. హైదరాబాద్‌లో షీ టీంల విజయంతో మొదట సైబరాబాద్‌కి, తరువాత రాష్ట్రం మొత్తానికి విస్తరణ చేయడం జరిగింది. మన రాష్ట్రంలోని షీ టీంల గురించి ప్రత్యేకంగా మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్ రాష్ట్రాల అధికారులు తెలుసుకొని ఆయా రాష్ట్రాలలో అమలు చేస్తున్నారు. ఇది మన రాష్ట్రానికి గర్వకారణం.

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ఈ సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో సివిక్స్‌లో షీ టీంలపై పాఠం చేర్చడం జరిగింది. ఇది, విద్యార్థులను చైతన్యపరచడమే కాకుండా, మహిళలను గౌరవ భావంతో చూడాలనే అవగాహన కల్పిస్తుంది. ఫిర్యాదులను నేరుగానే కాకుండా డయల్ 100, ఫేజ్‌బుక్ ఈ మెయిళ్ళు హాక్ఐ అనే మొబైల్ అప్లికేషను, వాట్సప్ మరియు వివిధ మాధ్యమాల ద్వారా కూడా తీసుకుని చర్య తీసుకుంటున్నాము. మహిళలపై వేధింపుల విషయంలో పట్టుపడిన వివిధ వయస్సులలో 23 శాతం మైనర్లు, 18 నుండి 20 ఏళ్ల యువకులు 41 శాతం, నడి వయస్సులు అంటే 40 ఏళ్ల వరకు వారు కూడా ఉన్నారు. షీ టీంల ఏర్పాటు, అవి పని చేస్తున్న తీరుపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

### తెలంగాణ జలవనరుల సమాచార వ్యవస్థ

ప్రశ్న నెం.83 (2191)

సర్వశ్రీ ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి (దేవరకద్ర), పువ్వాడ అజయ్‌కుమార్ (ఖమ్మం), హన్మంత్ షిండే (జుక్కల్):– సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) తెలంగాణ నీటి వనరుల సమాచార వ్యవస్థను (టి.డబ్ల్యు.ఆర్.ఐ.ఎస్.) ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోతో ఇటీవలే ఒప్పంద పత్రాన్ని కుదుర్చుకున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) సదరు ఎం.ఓ.యు.తో రాష్ట్రంలోని సాగునీటి రంగానికి చేకూరుతున్న ప్రయోజనాలు ఏమిటి?

సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి.హరీష్‌రావు):(అ) అవునండీ.

(ఆ) రాష్ట్రంలోని నీటి వనరుల సమర్థవంతమైన నిర్వహణ కోసం ఉత్తమ భౌగోళిక విధానాలను వినియోగిస్తూ ప్రత్యేక వెబ్ ఆధారిత జియోపోర్టల్ తెలంగాణ నీటి వనరుల సమాచార వ్యవస్థను అభివృద్ధిపరచడానికి 2016, ఆగస్టు 6వ తేదీన ఎన్.ఆర్.ఎస్.సి., ఇస్రోతో తెలంగాణ ప్రభుత్వ సాగునీరు, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి శాఖ అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. వివరాలను అనుబంధం –1 రూపంలో సభాపక్షంలో ఉంచడమయింది.

#### అనుబంధం –1

పరిష్కారంలో భాగంగా పరిగణించిన తెలంగాణ నీటి వనరుల సమాచార వ్యవస్థ (టి.డబ్ల్యు.ఆర్.ఐ.ఎస్.) ప్రధాన అంశాలను.

**1. భారీ, మధ్యతరహా సాగునీటి వ్యవస్థలు :**

భారీ, మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టులన్నింటి వివరాలను ఈ విధానం క్రింద ఉంచడమవుతుంది. ప్రాజెక్టు ప్రదేశం, జలాశయాల వివరాలు, ఆయకట్టు ప్రాంతం, శాటిలైట్ చిత్రాలను వినియోగిస్తూ జలాశయాలలో గతిశీలక నీటి విస్తరణ ప్రాంతం, కాలువ నెట్‌వర్క్,

ప్రతి కాలానికి పంట ప్రాంతం, పంట విధానాలకు సంబంధించిన ఉత్తమ భౌగోళిక డేటాను లభ్యంగా ఉంచడమవుతుంది.

**2. చిన్నతరహా సాగు నీటి వ్యవస్థ:**

రాష్ట్రంలోని చెరువులన్నింటిని జియోట్యాగ్ చేయడమవుతుంది. చెరువులు, ఆయకట్టు సరిహద్దు, శాటిలైట్ చిత్రాలను వినియోగిస్తూ గతిశీలక నీటి విస్తరణ ప్రాంతం, ఆయకట్టు ప్రాంతం, ప్రతి కాలానికి పంట ప్రాంతం వంటి వివిధ విశిష్ట సమాచారాన్ని టి.డబ్ల్యూ.ఆర్.ఐ.ఎస్.లో లభ్యంగా ఉంచడమవుతుంది.

**3. నదీ పరీవాహక ప్రాంతాల సమాచారం :**

నది పరీవాహక ప్రాంతాల సమాచారం, వాస్తవిక నీటి స్థాయిలు, నదీ ఉప పరీవాహక ప్రాంతాలలోకి వచ్చి చేరే నీరు, బయటికి వెళ్ళే నీరు, ప్రధాన ఉపనదులు, రాష్ట్రం వారీ ప్రాంతం, శాతం, పరీవాహక ప్రాంతాలు, ఉప-పరీవాహక ప్రాంతాల జిల్లావారీ ప్రాంతం మున్నగువంటివి కల్పించినట్టి సి.డబ్ల్యూ.సి., ఇతర వనరులను వెబ్‌సైట్‌లో లభ్యంగా ఉంచడమవుతుంది.

**4. హైడ్రోమెట్ డేటా:**

ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ల నుండి రమారమి వాస్తవిక డేటా (వర్షపాతం, ఉష్ణోగ్రత, తేమ, పవన తీవ్రత, ఎం. ఎస్. ఎల్. ఒత్తిడి, పవన దిశ) ప్రచురించడమవుతుంది. దీనికి అదనంగా, మొబైల్ అప్లికేషన్ నుండి తాజా పరిచిన రోజువారీ రిజర్వాయర్ స్థాయి డేటా, భూగర్భజలాల ధోరణులు, ప్రస్తుత నెలవారీ భూగర్భ జలాల స్థాయిలను కూడా ఈ కేటగిరీ క్రింద లభ్యంగా ఉంచడమవుతుంది. సందేహాల నివృత్తికి నివేదిక సమర్పణ కోసం సాధనాలను కలిగి ఉంటుంది.

**5. ప్రణాళిక వేత్తలు, నిర్ణాయకకర్తల డ్యాష్ బోర్డులు:**

ప్రస్తుత నీటి లభ్యత, పంట విధానం, ప్రాజెక్టుల ప్రగతి, వినియోగించిన సాగునీటి సామర్థ్యం, పరీవాహక ప్రాంతంలో గ్యాప్ ఆయకట్టు మున్నగువాటి గురించి స్నాప్‌షాట్‌లను ఇవ్వడం ద్వారా ప్రణాళికవేత్తలు, నిర్ణాయక కర్తలకు సహకరించడానికి ఈ పోర్టల్‌ను ఉద్దేశించడమయింది. ప్రస్తుత నీటి లభ్యత పై ఆధారపడుతూ పంట విధానంపై సలహాతో రైతులకు సహకారమందించాలని కూడా ఉద్దేశించడమయింది.

(ఇ) ప్రయోజనాలకు సంబంధించిన వివరాలను అనుబంధం-2 రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం -2

రాష్ట్ర ప్రభుత్వం, ఎన్.ఆర్.ఎస్.సి. & ఇస్రోల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంతో రాష్ట్రంలోని సాగునీటి రంగానికి చేకూరిన లాభాలు.

1. రాష్ట్రంలోని నీటి వనరులన్నింటి ఏకీకృత జియో-స్పాషియల్ డేటా బేసును శాశ్వతంగా ఏర్పాటు చేయడమవుతుంది.

2. జలాశయాలన్నింటి గతిశీలక నీటి లభ్యతను రాష్ట్రస్థాయిలో పర్యవేక్షించవచ్చు.

3. శాటిలైటు చిత్రాలను వినియోగించి ప్రతి కాలంలో (ఖరీఫ్, రబీ) పంట భూభాగం, పంట విధానం, గ్యాప్ ఆయకట్టు వివరాలను విశ్లేషించవచ్చు.

4. ప్రాజెక్టుల నిర్వహణ పురోగతిని పర్యవేక్షించవచ్చు.

5. ప్రస్తుత నీటి లభ్యత, పంట విధానం, ప్రాజెక్టుల పురోగతి, వినియోగించిన సాగునీటి సామర్థ్యం, పరీవాహక ప్రాంతంలో గ్యాప్ ఆయకట్టు మున్నగువాటి స్థితిపై స్థూలంగా తాజా సమాచారాన్ని ఇవ్వడానికి ప్రణాళికవేత్తలు, నిర్ణాయకకర్తలకు సహకరించేందుకు డాష్ బోర్డును రూపొందించడమయింది.

6. రైతుల లబ్ధి కోసం వాతావరణ సూచన ఆధారిత, నీటి లభ్యత ఆధారిత క్రాప్ అడ్వైజరీలను లభ్యంగా ఉంచడమవుతుంది.

7. శాటిలైట్ చిత్రాల ద్వారా పంట భూభాగాన్ని పండించడానికి ముందు, ఆ తరువాత విశ్లేషించడం ద్వారా మిషన్ కాకతీయ వంటి ప్రధాన కార్యక్రమాల ప్రభావాన్ని మదింపును చేయవచ్చు.

8. డేటా మెరుగైన ఉపయోగం, కోసం పరిస్థితి మెరుగుగా విశ్లేషించడంలో సహాయపడడానికి టి.ఎస్.డి.పి.ఎస్, ఐ.ఎం.డి., డి.ఇ.ఎస్., వ్యవసాయ, భూగర్భజలాలు, సి.డబ్ల్యూ.సి. వంటి వివిధ సంబంధిత శాఖల నుండి డేటాను ఒకే చోట ఏకీకృతం చేయడమవుతుంది.

శ్రీ ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు ఈ ప్రభుత్వం కెసిఆర్ గారి నాయకత్వంలో నడుస్తున్నది. రైతుల పక్షపాతి అని ఈ రోజు క్లియర్‌గా అర్థమవుతోంది. రాష్ట్రం స్పేస్ టెక్నాలజీని వాడుకొని సాగునీటి చెరువులకు సంబంధించి, రిజర్వాయర్లకు సంబంధించి వివరాలు తీసుకోవడం చాలా గొప్ప విషయం. రైతు బాగుండాలంటే ముందు చెరువు బాగుండాలి. ఆ చెరువుకు సంబంధించిన వివరాలను మొత్తం కూడా జియోట్యాగింగ్ ద్వారా స్పేస్ టెక్నాలజీతో వాడుతున్న మంత్రిగారికి ఈ డిపార్ట్‌మెంట్‌కు

ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇటువంటి వ్యవస్థను ఒక్క మన రాష్ట్రంలోనే అమలు చేస్తున్నారా? లేక వేరే రాష్ట్రంలో కూడా అమలు చేస్తున్నారా, ఒక వేళ వేరే రాష్ట్రంలో చేస్తుంటే దాని వలన వచ్చే ఫలితాలేమనేది తెలియజేయవలసినదిగా కోరుతున్నాను. అదే విధంగా పట్టణప్రాంతాలకు సంబంధించి చెరువుల కబ్జాలు చాలా జరిగాయి కాబట్టి దీని ద్వారా నిరోధించే అవకాశం ఏమైనా ఉందా, అనే విషయాన్ని అడుగుతున్నాను. మిషన్ కాకతీయలో జియోట్యాగింగ్ జరుగుతుందని వార్తల్లో వస్తున్నాయి కాబట్టి ఈ జియోట్యాగింగ్ సమాచార వ్యవస్థలో అంతర్భాగమైన చెరువుల నిర్వహణ ఈ సమాచార వ్యవస్థ ఏ విధంగా ఉపయోగపడుతున్నదని తెలియజేయవలసినదిగా కోరుతున్నాను. అదే విధంగా మూడు నాలుగురోజుల క్రితం నమస్తే తెలంగాణ పేపర్‌లో దీనికి సంబంధించిన ఒక మంచి ఆర్టికల్ వచ్చింది. దాని ద్వారా తెలిసిన విషయం ఏమంటే దాదాపు రాష్ట్రంలో ఉన్న 18000గొలుసు కట్టు చెరువుల గురించి సమాచారం మొత్తం ఆ పేపర్‌లో రావడం జరిగింది. గొలుసు కట్టు చెరువులకు సంబంధించి ఎన్ని సంవత్సరాలు నీళ్లు నిండలేకపోయింది, ఎందుకు నిండలేకపోయింది, కాలువకు సంబంధించిన కార్యక్రమాలన్నీ వివరంగా పత్రికలో ఇవ్వడం జరిగింది. నా నియోజకవర్గంలో అన్ని గొలుసు కట్టు చెరువులే ఉన్నాయి. ఒక్క చెరువును నింపితే దాదాపు 9,10 చెరువులు కూడా గొలుసు కట్టు చెరువులే ఉన్నాయి. దాని ఫలితాలు కూడా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. అప్పుడు కెసిఆర్ గారు ఎంపిగా ఉన్నారు కాబట్టి మాకు ముచ్చింతల ఆనకట్టను తీసుకొని వచ్చారు.

**10.50 ఉ.** మా దగ్గర ముచ్చింతల ఆనకట్ట ఉంది. దాన్నుంచి గుడిబండ, ముచ్చింతల, అక్కంపల్లి, గూడూరు, దాసర పల్లి, దేవుల చెరువు వరకు గొలుసు కట్టు చెరువు ఉంది. ఆ గ్రామ రైతులంతా సంవత్సరానికి రూ.20 వేలు, 30 వేలు చందాలు వేసుకొని చెరువులు రిపేర్ చేయించుకుంటున్నారన్న విషయం మా దృష్టికి వచ్చింది. అప్పుడు కె.సి.ఆర్ గారు ఎమ్.పి. గా ఉన్నారు. ఈ విషయాన్ని మేము వారి దృష్టికి తీసుకు వెళితే వెంటనే వారు రూ.15 లక్షలు శాంక్షన్ చేస్తే దాని ఫలితాలు మేము అనుభవించాము. ఈ గొలుసు కట్టు చెరువులు బాగుపడాలంటే, ఈ చెరువులకు సంబంధించి అన్ని కాలువలు వైడెనింగ్ చేసి స్ట్రక్చర్‌లు చేయాలి, అప్పుడే ఈ కాలువలు బాగు పడతాయి. కాబట్టి దాని మీద దృష్టి పెట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను. మా నియోజక వర్గానికి సంబంధించి ముచ్చింతల ఆనకట్ట అదేవిధంగా వడ్డెమాన్ ఆనకట్ట నుంచి పోయే సి.సి. గుంట, ఏదులాపూర్, మద్దూర్, అల్లిపూర్ వరకు నీటికి సంబంధించిన వివరాలు ప్రభుత్వానికి పంపించాము కాబట్టి వాటిని మోడ్రనైజేషన్ చేయాలని కోరుతున్నాము. అదేవిధంగా అడ్డాకుల మండలంలోని మూసపేట పెద్ద చెరువు నుంచి దాదాపుగా 4,5 చెరువులు మొత్తం కొమేడ్ పల్లి, వేముల, నందిపేట్, కొండకల్, రాజ్యాల, గింగిరాల వరకు కంటిన్యూగా గొలుసు కట్టు చెరువులున్నాయి. వీటన్నింటిని కూడా మోడ్రనైజేషన్ చేయాలని కోరుకుంటూ జియో ట్యాగింగ్ ద్వారా రాబోయే ఫలితాలను క్లియర్‌గా మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్: మీ ద్వారా మంత్రి గారిని నేను అడిగే ప్రశ్న ఇది. గొలుసు కట్టు చెరువులకు సంబంధించి మాత్రమే అంతరిక్ష పరిశోధనా కేంద్రంతో అంగీకార పత్రం చేసుకోవడం జరిగిందా లేదా మీడియం ఇరిగేషన్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి కూడా ఇలాంటి అంగీకారం జరిగిందా. గతంలో ఆంధ్ర రాష్ట్రం శ్రీశైలం నుంచి క్రిష్ణా వాటర్‌ను పోతిరెడ్డి పాడుకు అవసరానికి మించి తరలించుకుపోతున్నప్పుడు ప్రభుత్వం గమనించి ప్రభుత్వ అధికారులతో అత్యవసరంగా ఇన్‌స్పెక్షన్‌కు వెళితే వాళ్లు గేట్లు మూసివేయడం జరిగింది. ఈ అంతరిక్షపరిశోధనా కేంద్రం ద్వారా మనం అగ్రిమెంట్ చేసుకోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ చేసే జల దోపిడీని ఆపడానికి మనకేదైనా అవకాశం ఉంటుందా అని అడుగుతున్నాను. మేజర్ ట్యాంకులన్నింటిలో కూడా ఎంత మేర నీటి వసతిని నిల్వ చేసుకున్నాము, ఎన్ని టి.ఎమ్.సి.ల ద్వారా సాగుకు, త్రాగునీటికి అవకాశం కల్పిస్తాము, రైతులకు, సామాన్య ప్రజానికానికి కూడా మనం తెలియజేసే అవకాశం ఈ అగ్రిమెంట్ ద్వారా ఉంటుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ హనుమంత్ షిండే: సాగు నీటి శాఖలో అభినందనీయమైన స్పేస్ టెక్నాలజీ సాయంతో కాలువల ద్వారా విడుదల చేసిని నీటి వాడకాన్ని ఖచ్చితంగా తెలుసుకునే అవకాశం ఉందా, ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన నీరు స్లూయిస్ దగ్గర ఉన్న డిస్చార్జ్, అదేవిధంగా పది డిస్ట్రిబ్యూటర్లుంటే అందులో నెంబర్ వన్ డిస్ట్రిబ్యూటర్ దగ్గర డిస్చార్జ్, ఆ డిస్ట్రిబ్యూటర్ ద్వారా డ్రా చేసే నీటి క్వాంటమ్ కూడా దీని ద్వారా తెలుసుకునే అవకాశం ఉందా? అదేవిధంగా డ్యామ్ సేఫ్టీ విషయంలో డ్యామ్ మట్టి కట్ట, రస్టులు, గేట్‌లు గాని, తూములు, అలుగులు, కాలువల్లో ఉన్నటువంటి డ్రాప్‌ల పరిస్థితి తెలుసుకొని ఎక్కడున్నా రిపేర్ అవసరముంటే ఏదన్నా లోటుపాట్లుంటే ఈ స్పేస్ టెక్నాలజీ ద్వారా కనిపెట్టే అవకాశం ఉందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ టి.హరీష్ రావుః దేశంలో మొట్టమొదటి సారిగా మన తెలంగాణ రాష్ట్రంలోనే రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ ద్వారా చిన్న నీటి పారుదల, మధ్య నీటి పారుదల, మేజర్ ఇరిగేషన్ మొత్తం కూడా దీని క్రిందకు తీసుకువచ్చాము. మన ప్రభుత్వం చేసిన ఈ కార్యక్రమాన్ని చూసి ఇప్పుడిప్పుడే మన ప్రక్క రాష్ట్రాలైన కర్నాటక ఆంధ్రప్రదేశ్‌లు కూడా ఎన్.ఆర్.ఎస్.ఇ.ని అప్రోచ్ అయి వారి రాష్ట్రాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని చేయాలని ముందుకు వెళుతున్నాయి. జియో ట్యాగింగ్ ద్వారా చెరువులను చేయడం కూడా దీంట్లో భాగమే. జియో ట్యాగింగ్‌ను నవంబర్ 28న ప్రారంభించి మన రాష్ట్రంలో ఉన్న 46 వేల చెరువులకు గాను ఇప్పటికే 38 వేల చెరువులను ఈ జియో ట్యాగింగ్ చేయడం ద్వారా పూర్తి చేసుకున్నాము. మిగతా అన్ని చెరువులను కూడా రాబోయే రోజుల్లో దీని క్రిందకు తీసుకు వచ్చి ముందుకు తీసుకు వెళ్తాము.

గౌరవ సభ్యులు ఫీడర్ ఛానల్స్, ఇతరత్రా దీంట్లోకి వస్తాయా అని అడిగారు మొత్తం దీంట్లోకి వస్తాయి, దీని ద్వారా ఏ చెరువులో ఎంత నీరు ఉంది, చెరువు యొక్క పరివాహక ప్రాంతం ఎంత ఉంది, చెరువు క్రింద ఏ రకమైన పంటలు వేస్తున్నారనే విషయాలను అనాలసిస్ చేసుకునే అవకాశం ఉంది. మిషన్ కాకతీయలో ఒక చెరువు చేపడితే గత సంవత్సరం ఎంత ఆయకట్టు వచ్చింది, ఏమేమి పంటలు వేసుకున్నారు, ఈ సంవత్సరం ఎంత ఆయకట్టు వచ్చింది, ఏమేమి పంటలు వేసుకున్నారు, అలాంటి అన్ని వివరాలు తెల్సుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా పారదర్శకత పెరిగి పట్టణ ప్రాంతాల్లో చెరువులు కబ్జాలకు గురి కాకుండా ప్రభుత్వం మానిటరింగ్ చేసుకునే వెసులుబాటు దీని ద్వారా కలుగుతుంది. బడ్జెట్ తరహా మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో ఆయకట్టు ఎంత సెన్సేషన్ అయింది, ఎంత నీరు ఉంది ఎంత ఆయకట్టును మనం ఇచ్చే అవకాశం ఉందని డిపార్ట్‌మెంట్ ఎప్పటికప్పుడు అసెస్ చేసుకోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీని దేశంలోనే మన రాష్ట్రం మొదటిసారిగా వాడడం మనకెంతో గర్వకారణం. దీని ద్వారా రాబోయే కాలంలో రైతులకు మరింత మెరుగైన నీటి పారుదల నిర్వహణ జరిగి, తద్వారా రైతులకు మేలు జరుగుతుంది. గౌరవ సభ్యులు ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి గారు తన నియోజక వర్గంలోని కొన్ని గొలుసుకట్టు చెరువుల గురించి ప్రస్తావించారు. తప్పకుండా ఆ అంశాలన్నీ పరిశీలించి ఏ మాత్రం అవకాశం ఉన్నా ఆ చెరువులను మిషన్ కాకతీయ క్రింద తీసుకునే అవకాశం ఉంటే తప్పకుండా తీసుకుని గౌరవ సభ్యులకు తెలియజేస్తాము.

(At that juncture, the Members belonging to the Congress Legislature Party went into the Well and entered into argument with the Hon'ble Speaker)

మిస్టర్ స్పీకర్ః ఇది క్వశ్చన్ హవర్, జీరో హవర్ ఉంది, అలాగే షార్ట్ డిస్కషన్ కూడా ఉంది. Please, please.

శ్రీ టి.హరీష్‌రావుః కాంగ్రెస్ పార్టీ వారందరికీ ఒకటే విజ్ఞప్తి, టీ బ్రేక్‌లో స్పీకర్ గారిని కలవండి, మీరు ఏ ఫామ్‌లో వస్తారో రండి, Government is ready to discuss. మొత్తం అజెండా ప్రక్కన పెట్టండి, మేము చెప్పిందే జరగాలంటే ఎలా, 10, 15 మంది కాదు 119 మంది సభ్యులున్నారు. మీరు ఈ రకంగా అడ్డు కోవడం సబబు కాదు. దయచేసి అందరూ ఛైర్‌లలో కూర్చోండి. ఈరోజు డబుల్ బెడ్‌రూమ్‌ల మీద డిస్కషన్ ఉంది. మీకు చర్చలో పాల్గొనడం ఇష్టం లేదా? కాంగ్రెస్ పార్టీ కోరితేనే కదా ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్‌ల మీద చర్చను ఒప్పుకుంది. దాని మీద మాట్లాడితే మీ చరిత్ర అంతా బయటకు వస్తుందని, ముఖ్యమంత్రి గారు గత చరిత్ర అంతా తీస్తారని మీరు బయటకు వెళ్లాలనుకుంటున్నారా? You don't want to discuss the subject. మీ అవినీతి బయటకు వస్తుందనే ఉద్దేశంతో బయటకు వెళ్లాలనే ఆలోచనతో ముందే పోడియం వద్దకు వస్తున్నారా మీరు? నేను మళ్లీ మళ్లీ అప్పీల్ చేస్తున్నాను, దయచేసి మీ ఛైర్‌లలో కూర్చోండి, చర్చలో పాల్గొనండి, మీరు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు అడిగిన అంశం మీద ప్రభుత్వం మీకన్నా బాధ్యతగా ఉంది. టి.ఆర్.ఎస్. పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టింది. ఎట్టి పరిస్థితుల్లో మేము వెనుకడుగు వేయము. మాట్లాడాలనుకుంటే మీరు టీ బ్రేక్‌లో రండి, రేపో, ఎల్లుండో చర్చకు తేదీని స్పీకర్ గారు నిర్ణయిస్తారు. డీమానిటైజేషన్ మాట్లాడదామన్నా మాట్లాడదాము. వ్యవసాయం మీద మాట్లాడదామంటే ప్రభుత్వం మాట్లాడింది. హౌజింగ్ మీద మాట్లాడదామంటే మాట్లాడదాము. ఏ అంశం గురించైనా ప్రభుత్వం మాట్లాడ్డానికి సిద్ధంగా ఉంది. తప్పకుండా ఒక డేట్ పెట్టుకొని దాని మీద చర్చిద్దాము, ఏ పార్టీ ఏమి చేసిందో యావత్ రాష్ట్రానికి తెలియాల్సిన అవసరం ఉంది. సభను అడ్డుకోవద్దని మీ ద్వారా మళ్లీ మళ్లీ అడుగుతున్నాను. అవినీతి బయటపడుతుందనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ వారు సభను అడ్డుకుంటున్నారని ప్రజలు భావిస్తారు.

11.00 ఉ.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది శాసనసభ్యులు పోడియం వద్ద ఉండి సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. SPEAKER: Please resume your seats. This is question hour.

## సరోజినీ దేవి కంటి ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు

ప్రశ్న నెం. 84(1883)

సర్వశ్రీ ఎస్.ఏ. సంపత్ కుమార్, తమ్మన్న గారి రాంమోహన్‌రెడ్డి, డాక్టర్ జి. చిన్నారెడ్డి:– వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) సరోజినీ దేవి కంటి ఆసుపత్రిలో 2016 జూలై, 7 వ తేదీన జరిగిన కంటి సర్జరీలు విఫలమైనందున దాదాపు ఏడుగురు వ్యక్తులు తమ కంటి చూపును కోల్పోవడం మరియు అనేక మంది చికిత్స పొందుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, దానికి గల కారణాలేమిటి;

(ఇ) సంబంధితులపై తీసుకున్న చర్య ఏమిటి, పేద రోగులకు అందించిన సహాయం ఏమిటి?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ సి. లక్ష్మారెడ్డి): (అ) లేదండి. 8 మంది రోగులకు శస్త్ర చికిత్స చేసిన కన్నులో వారి కంటిచూపును కోల్పోయారు. మరో కన్నులో కంటి చూపు సాధారణంగా ఉన్నందున వారు కంటిచూపును పూర్తిగా కోల్పోలేదు.

(ఆ) సర్జరీ సమయంలో వినియోగించిన కలుషిత రింగర్ లాక్టేట్ సొల్యూషన్ వల్ల ఇన్‌ఫెక్షన్ వచ్చింది. ఈ సొల్యూషన్‌లో "క్లెబిసిఎల్లా బాక్టీరియా" పాజిటివ్ కల్చర్ వుంది.

( ఇ) I)1940 ఔషధాలు, సౌందర్య సాధనాల చట్టంలోని 27 (డి ) విభాగం క్రింద శిక్ష విధించదగు 18(ఏ ) (1) విభాగం, 18 (ఏ) (VI) విభాగాల ఉల్లంఘన నిమిత్తం నాగ్‌పూర్, ఎంఐడిసి, ప్లాట్.నెం. ఎఫ్ -ఫ 9/15ప లోని మెసర్స్ హసీబ్ఫార్మాసూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యూసుఫ్ బాదర్ పై 24-08 – 2016 తేదీన పి.ఐ.ఎం. 167/2016, ఎస్ఆర్.నెం. 2975/2016 ద్వారా నాంపల్లి 6 వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదును దాఖలు చేయడమయ్యింది. ట్రైల్ కోర్టులో కేసు పెండింగ్ ఉంది.

(II)తదుపరి సంక్లిష్టతలను నివారించడానికి సముచిత నిపుణుల సంరక్షణను ఇవ్వడం జరిగింది.

శ్రీ టి. హరీష్ రావు : మీరు కూర్చోండి. ఒక మాట చెప్పమంటున్నారు. మీరు కూర్చుంటే చెబుతాము. మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. మీరు సీనియర్ సభ్యులు. ఆ విధంగా చెయ్యకండి. జానారెడ్డి గారు మీ సభ్యులను కూర్చోమనండి. కూర్చుంటే మీరు ఏదైనా మాట్లాడవచ్చు. దయచేసి కూర్చోండి. కిషన్‌రెడ్డి గారు దయచేసి కూర్చోండి. మాకు ఎల్.ఓ.పి. అంటే ప్రత్యేక గౌరవం ఉంటుంది.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది శాసనసభ్యులు పోడియం వద్ద నుండి తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్): అధ్యక్షా, దళితులకు సంబంధించిన అంశంపై మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. ఈ విషయమై ప్రభుత్వానికి కన్సర్న్ ఉంది. ఇదే సభలో మనం ఒక తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాము. ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లమని రిప్రజెంట్ చేశాము. ఢిల్లీకి తీసుకెళ్తారా, తీసుకెళ్లరా అని అడుగుతున్నాము. మేము ఇప్పుడే చర్చించాలని, ఈ విషయమై రాద్ధాంతం చెయ్యాలని మా ఉద్దేశ్యం కాదు. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని మా ఉద్దేశ్యం. ఈ విషయమై ప్రభుత్వం ఒక మాట చెబితే సరిపోతుంది. దీని గురించి సభ్యులను సస్పెండ్ చెయ్యడం కరెక్ట్ కాదు. నేను సభలోకి వస్తున్నప్పుడు మంత్రి గారు ఒక మాట చెప్పారు. టూ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలో మీ అవినీతి, మీ చరిత్ర బయటపడుతుందని మీరు ఈ విధంగా చేస్తున్నారని అన్నారు. ఏ,బీ,సి,డి వర్గీకరణకు సిద్ధంగా లేక మమ్మల్ని ఈ విధంగా చేస్తున్నారా అని అడిగితే మీరు ఏమి చెబుతారు? నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. జరిగిన అవినీతికి సంబంధించి తప్పించుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. అవినీతిని వెంటనే వెలికి తియ్యాలి. అవినీతికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చెయ్యాలి. నిజంగా అవినీతి ఎప్పుడు జరిగిందో నిర్ధారించాలి. పదే పదే ఇటు వైపు చూపిస్తూ ఈ విధంగా మాట్లాడడం హుందాతనం కాదు. అవినీతికి సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలి, ఎంక్వైరీని పూర్తి చెయ్యాలి. పదే పదే ఇతరుల గురించి మాట్లాడం మంచిది కాదు. అలా చేస్తే మీ గురించి కూడా మాట్లాడతాము. కాబట్టి ఇది మంచిది కాదు. ఇప్పటికి చాలాసార్లు మాట్లాడారు. అవినీతిని వెలికితీయండని ఇంతకు ముందు చెప్పాను. ఆ విషయమై కూడా చర్చించాలి. అర్థవంతమైన చర్చ జరగాలి. అందుకని, సస్పెన్షన్‌పై ప్రభుత్వం పునః పరిశీలించాలని కోరుతున్నాను. మీరు తగినటువంటి అడ్వైజ్ చెయ్యాలి. అదే విధంగా దళితులకు సంబంధించిన అంశంపై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తారా లేదా అని అడుగుతూ సభముందుకు సాగాలని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ విషయమై గతంలో కూడా మేము వాయిదా తీర్మానం ఇవ్వడం జరిగింది. ఈరోజు కూడా

ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని మేము శంకించడం లేదు. ఈ అంశంపై ముఖ్యమంత్రి గారి సమక్షంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని కోరుతున్నాను. ఈ విషయమై తెలంగాణాలో ఏకాభిప్రాయానికి వచ్చాము. ముఖ్యమంత్రి గారు తీర్మానం ప్రవేశపెట్టారు, మనం పాస్ చేశాము. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి వెళ్తే పని అవుతుంది సార్. కోట్లాది మంది దళితులకు సంబంధించిన ఆకాంక్ష సార్ ఇది. ఈ విషయమై సీ.యం., పీ.యం గారి సమయం తీసుకోవాలి. కన్వీనియెంట్ టైం చూసుకొని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని హామీ ఇవ్వండి. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని చెప్పండి, మేము డేట్ అడగడం లేదు. ఈ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని మా ఆలోచన కాదు. సస్పెండ్ అయిన సభ్యులకు సంబంధించి మళ్లీ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టి సస్పెన్షన్‌ని ఉపసంహరించుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, పెద్దలు జానారెడ్డి గారికి మా కంటే ఎక్కువ అనుభవం ఉంది. అడ్జర్న్‌మెంట్ మోషన్స్, ఇతర అంశాలు ఏవైనా ఉంటే క్వశ్చన్ అవర్ తరువాత తీసుకోవాలని మనం బిఏసిలో ఒక నిర్ణయం తీసుకున్నాము. బిఏసిలో తీసుకున్న నిర్ణయాలను ఉల్లంఘించి ఇప్పుడే సమాధానం చెప్పాలన్న ధోరణి మంచిది కాదు. మీరు ఏ అంశంపైన మాట్లాడాలనుకున్నా మాకు అభ్యంతరం లేదు. ఎన్నిసార్లు అయినా సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. సభను ఎన్ని రోజులైనా నడపడానికి సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆల్‌మోస్ట్ అన్ని అంశాలు చర్చకు వచ్చాయి. వర్గీకరణ అంశంపై మీరు అడగకముందే స్వయంగా ముఖ్యమంత్రి గారు ఈ సభలో తీర్మానం పెట్టి కేంద్రప్రభుత్వానికి పంపించారు. ఒక్కసారి కాదు అధ్యక్షా, రెండుసార్లు తీర్మానం చేశాము. ఈ అంశంపై ముఖ్యమంత్రి గారు స్వయంగా ప్రధానమంత్రి గారిని కలిసిన సందర్భం గురించి మనకు తెలుసు. ఎస్సీలకు అనుకూలంగా ఈ ప్రభుత్వం ఉంది. పేదలు, మిగిలిన అన్ని వర్గాలవారితో సమానంగా, బలంగా ఉండాలని నమ్ముతున్నాము.ఈ ప్రభుత్వం, త్వరలోనే ప్రధానమంత్రి గారి సమయం తీసుకొని, రాష్ట్రం నుండి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తుంది. ఈ విషయంలో టీ.ఆర్.ఎస్. పార్టీ, టీ.ఆర్.ఎస్. ప్రభుత్వం కట్టుబడి ఉంది. మీరు పది సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. మీరు ప్రజలకు ఏం చేశారో తెలుసు. మేము ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ప్రజల కోసం పనిచేస్తున్నామని తెలియజేస్తూ ఆల్‌పార్టీ డెలిగేషన్‌ను ఢిల్లీకి తీసుకెళ్లడం జరుగుతుందని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

**11.10 ఉ.** శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పినట్లుగా బిఏసి సమావేశంలో పరస్పరం సహకరించుకునే విధంగానే క్వశ్చన్ అవర్ తరువాత వాయిదా తీర్మానాలు తీసుకోవడానికి అవకాశమిస్తామని చెప్పారు. మేం ఆ దృష్టితోనే వాయిదా తీర్మానం ఇచ్చినప్పుడు అధ్యక్షుల వారు తప్పనిసరిగా దీని అర్జన్సీని బట్టి వీరి ఆందోళనను బట్టి క్వశ్చన్ అవర్ తరువాత సదరు విషయాన్ని పరిశీలిస్తామని అధ్యక్షులవారి నుంచి ఒక హామీ వస్తే మాకు అభ్యంతరం లేదు కానీ ఇక్కడ ఏం జరుగుతుందంటే క్వశ్చన్ అవర్ పూర్తయిన తరువాత వెంటనే జీరో అవర్ టేకప్ చేయడమో లేదంటే టీ బ్రేక్ ఇవ్వడమో జరుగుతున్నది. కాబట్టే సభ్యులు పట్టుబట్టి ఆ విషయాన్ని చెప్పించుకునే ప్రయత్నం చేశారే గానీ బిఏసీలో నిర్ణయించుకున్నట్లుగా సభను కొనసాగించడానికి మాకు అభ్యంతరం లేదు. అటువంటి హామీ ఛైర్ నుంచి గానీ, ప్రభుత్వం నుంచి గానీ వస్తే బాగుంటుందని ఆశించినట్లుగా ఇప్పుడు మంత్రిగారు చెప్పారు, సంతోషం. తరువాత సస్పెన్షన్‌ను ఉపసంహరించి సభను కొనసాగించండి.

శ్రీ టి. హరీష్ రావు: జానారెడ్డి గారూ, మీరు సభలో ఉండి ఉంటే ఈ సమస్య వచ్చి ఉండేది కాదు. మీ పార్టీలో ఒకరంటే ఒకరికి పడదు. ఎవరేం చెబుతారో అర్థం కాదు. జానారెడ్డి గారు సభలో ఉంటేనేమో మైకు తీసుకునేవారు, ఇష్యూ సార్టవుట్ అయ్యేది. పెద్దలు జానారెడ్డి గారికి నా మనవి ఏమిటంటే పోడియంలోకి వచ్చి సభను అడ్డుకొని, స్లోగన్సిచ్చి, క్వశ్చన్ అవర్ అడ్డుకుంటే ఏం చేయాలి. అక్కడికి కూడా అరగంటపాటు మూడు, నాలుగు సార్లు అప్పీల్ చేసిందేమిటంటే క్వశ్చన్ అవర్ తరువాత వారు అడిగిన అంశం మీద ప్రభుత్వం మాట్లాడటానికి సిద్ధంగా ఉంది. టీ బ్రేక్‌లో స్పీకర్ గారిని కలవండి, చర్చకు మేం సిద్ధమని పదేపదే అప్పీల్ చేశాము. మనమే రూల్స్ ఫ్రేమ్ చేసుకుని మనమే రూల్స్ ఉల్లంఘిస్తాము అంటే ఎలా? వారు చెప్పినట్లుగానే సభ జరగాలంటే ఎలా? ఇది సభా సంప్రదాయాలకు మీ యొక్క సీనియారిటీకి తగునా అనేది మీకే వదిలేస్తున్నాను.

గౌరవ సభ్యులు కూడా సంయమనంతో ఉండి ఒక ఫాంలో రావాలి తప్ప పోడియంలోకి రావడం కరెక్ట్ కాదు. అయినప్పటికీ పెద్దలు జానారెడ్డి గారి మాట మీద గౌరవంతో సభ హుందాతనాన్ని పెంచడం కోసం, సభా సంప్రదాయాలను మరింత పెంచాలనే ఉద్దేశంతో ఒక పాజిటివ్ కోణంలో.

## ప్రభుత్వ తీర్మానము

### కొంతమంది శాసన సభ్యుల సస్పెన్షన్ ఎత్తివేత గురించి

Speaker Sir, I beg to move:

"That under proviso to Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, the suspension imposed today against the following members be terminated"

Sri A. Revanth Reddy

Sri S. Venkata Veeraiah

Sri S.A. Sampath Kumar

MR. SPEAKER: Motion moved. The Question is:

"That under proviso to Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, the suspension imposed today against the following members be terminated"

Sri A. Revanth Reddy

Sri S. Venkata Veeraiah

Sri S.A. Sampath Kumar

(PAUSE)

The motion was carried and the suspension against the Members was revoked.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: చిన్నారెడ్డి గారూ క్వశ్చన్ నెం. 1883కి సంబంధించి మాట్లాడండి.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, ఈ విషయం ఎలా ఉన్నదంటే కంటిపైన పొర ఏర్పడి చూపు మందగించినందున ఆ పొర తీసేసి మళ్లా చూపునివ్వమని సరోజినీదేవి హాస్పటల్‌కి వెళితే ఉన్న చూపునే పోగొట్టిన ఉదంతం. ఒకనాడు ప్రభుత్వపరంగా నడుస్తున్న ఈ సరోజినీదేవి హాస్పటల్‌కి చాలా గొప్ప పేరు ఉండేది. పి. శివారెడ్డి గారు చాలా గొప్ప ఆప్తమాలజిస్టు, అతనికి ఈ ప్రపంచంలోనే మంచి పేరున్న వ్యక్తి. అప్పటి ఉమ్మడి రాష్ట్రం గానీ ఇప్పటి రాష్ట్రం గానీ ఎవరికైనా చూపులో ఇబ్బంది ఉందనుకుంటే సరోజినీదేవి హాస్పటల్‌కి వెళితే బాగుపడుతుందనే నమ్మకం ఉండేది. గౌరవ మంత్రివర్యులు తెలియజేసిన విధంగా జూలై,7, 2016నాడు 13 మంది క్యాటరాక్ట్ ఆపరేషన్ కోసం సరోజినీ హాస్పటల్‌లో చేరితే అందులో 8 మందికి చూపు పోయిందని మంత్రిగారు వారి సమాధానంలో చెప్పారు. దానికి ప్రధాన కారణం సర్జరీ చేసేటప్పుడు ఆ కన్నును కడగడానికి వాడేటటువంటి రింగర్స్ ల్యాక్టేడ్ అనే ద్రవం కలుషితమైంది, దాంట్లో క్లెబిసెలియా అనే బ్యాక్టీరియా ఉన్నట్లుగా కనుగొన్నాం, దీనిని హాసీం ఫార్మాస్యూటికల్, నాగపూర్‌కి చెందిన సంస్థ సప్లై చేసిందని చెప్పారు. 8 మంది కంటిచూపు పోయిన తరువాత ఎంక్వైరీ కోసం ఒక టీంను వేసి వారిని 72 గంటల్లో రిపోర్టు ఇవ్వమంటే 15 రోజుల తరువాత ఈ రిపోర్టు వచ్చింది.

రిపోర్టు అందిన తరువాత ఏం చర్యలు తీసుకున్నారంటే కేవలం నాంపల్లిలో ఉండే 6వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదు చేశాం, ఇప్పుడు ట్రయల్ కోర్టులో కేసు పెండింగు ఉన్నదని చెబుతున్నారు. ఈ రింగర్స్ ల్యాక్టేడ్ అనే ద్రవం కలుషితమైనదనే ఉద్దేశంతోనే వెస్ట్ బెంగాల్‌లో బ్యాన్ చేయబడింది. బ్యాన్ చేయబడిన ఈ ద్రవాన్ని మన రాష్ట్రంలో ఎందుకు తీసుకరావలసి వచ్చిందని నేను అడుగుతున్నాను.

గత ప్రభుత్వంలో ఒక కన్ను పోయినా 50 శాతం విజువల్లీ హ్యాండీక్యాప్డ్‌గా భావించి అప్పుడు వారికి పూర్తి స్థాయిలో ఆ విజువల్లీ హ్యాండీక్యాప్డ్ పెన్షన్ ఇచ్చేవాళ్లం. కానీ ఈ ప్రభుత్వంలో కొత్త రూల్ పెట్టారు. ఒక కన్ను పోయినా ఇంకొక కన్ను ఉంది కాబట్టి కనబడుతుందని ఆ పెన్షన్ ఇవ్వడం లేదు. ప్రభుత్వ డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల చూపు కోల్పోయిన 8 మందికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వబోతున్నారు? వీరికి విజువల్లీ హ్యాండీక్యాప్డ్ పెన్షన్ ఇచ్చే అవకాశమున్నదా?

తెలంగాణ స్టేట్ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వారు మందులు, ఎక్విప్‌మెంటును తీసుకొస్తారు కాబట్టి కలుషితమైన బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ ఉండే ఈ మందులను కొనుగోలు చేసిన అధికారులపైన ఎలాంటి చర్యలు తీసుకున్నారనేది చెప్పాల్సిన అవసరమున్నది. ఇప్పటికైనా రింగర్స్ ల్యాక్టేడ్‌పైన మన రాష్ట్రంలో నిషేధం పెట్టారా లేదా? లేదంటే ఇంకేమైనా ఫార్మాస్యూటికల్స్‌కి సంబంధించిన మందులు ఈ హాసీం ఫార్మా నుంచి కొనుగోలు చేయకుండా ఈ ప్రభుత్వమేమైనా నిషేధం విధించిందా అన్నది తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

جناب جعفر حسین (Janab Jaffar Hussain): محترم اسپیکر صاحب ! آج Sarojini Devi Eye Hospital میں surgeries کے بارے میں جو question آیا ہے میں آپ کو یہ بتانا چاہتا ہوں کہ یہ واقعہ میری constituency میں آتا ہے 07.07.2016 کو جو incident ہوا تھا میں نے خود personally وہاں پر visit کیا تھا میں پچھلے دنوں وہاں پر visit کیا تو کوئی proper Doctor نہیں تھا اگر کوئی incident ہو تو اس کی وجہ سے ... ہے اگر

کسی دوسری وجہ سے ہوا سو ہے تو ڈاکٹرس کی team کا کام یہ رہتا کہ وہ وہاں پر موجود رہیں۔ میں نے DME کو فون کیا، اس کے بعد ایک ڈاکٹر میرے ساتھ آیا۔ آ کر جب inspection کرنے لگا تو main چیز کیا ہے صاحب؟ تقریباً غریبوں کی آنکھ۔۔۔ یعنی آج آپ پلٹ کر بولتے ہیں کہ آٹھ لوگوں کی بینائی چلی گئی جس کو operate کئے تھے۔ کس کی وجہ سے گئی؟ تو نکال کر آپ نے ایک Haseeb Pharmaceutical پر ذمہ داری ڈال دی۔ ہوسکتا ہے کہ اس کی دوا میں کچھ بھی infection تھا ہوگا، لیکن میں یہ پوچھنا چاہتا ہوں کہ فرض کیجئے اگر کسی بڑے آدمی کی آنکھ چلی جاتی تو کیا آپ لوگ یہ excuse دیتے تھے؟ اس وقت یہ excuse ہرگز نہیں دیتے تھے۔ ویسی صورت میں ہم اس کے اوپر proper انکوائری بٹھاتے تھے۔ میرا کہنے کا مطلب یہ ہے کہ اس ایک Pharmaceutical کی طرف سے negligence نہیں ہے، یہ پوری team کی طرف سے negligence ہے۔ یہاں پر آپ سوچئے، میری طرف سے حکومت کو سوال ہے کہ اس کے اوپر جیسی proper انکوائری ہونا تھا، ویسی انکوائری نہیں ہوئی، اس میں صرف eyewash کیا گیا ہے۔ اس میں اگر آپ detailed انکوائری کریں گے تو اس میں ڈاکٹرس بھی involve رہیں گے، اس میں آپ کا operation theatre جو ہے، وہ properly maintained نہیں ہے، اس کے اندر بھی bacteria form ہو رہا ہے جس کی وجہ سے آنکھ کے اوپر اثر ہو رہا ہے۔ وہاں پر کئی ڈاکٹرس ایسے ہیں کہ اگر کوئی آپریشن کیلئے کہتا ہے تو اس کو اپنے clinic کا پتہ دیتے ہیں، اپنے private hospital کا پتہ دیتے ہیں اور یہی کہتے ہیں کہ آپ وہاں پر آجاؤ، آپ کی آنکھ ٹھیک ہو جائے گی، اور یہ پرانے references دیتے ہیں۔ تو میں یہ سمجھتا ہوں کہ جب آپ سرکاری دواخانوں کو improve کرنا چاہتے ہیں تو Sarojini Devi Eye Hospital کے اندر آپ کو regular meetings کرنا چاہئے۔ آج تک کبھی ایچ ڈی ایس میٹنگ نہیں ہوئی۔ کیوں نہیں ہوئی ہے؟ یہ بھی میرا ایک سوال ہے۔ تو اس پر میں منسٹر صاحب سے یہ خواہش کرتا ہوں کہ آنکھ انسان کے لئے بہت اہمیت کی چیز ہے۔ اگر اس کی آنکھ چلی جاتی ہے تو اس کی زندگی چلی جاتی ہے، اس کے اوپر بھی آپ کو غور کرنا چاہئے۔ اگر کوئی انسان اندھا ہو جاتا ہے تو اس کا پورا خاندان اندھا ہو جاتا ہے۔ اس کے اوپر پورے dependents رہتے ہیں۔ تو اس دواخانہ کی یہ انکوائری کیس کے اوپر ختم نہیں کرنا چاہئے۔ اس پر آپ detailed انکوائری کر کے اور کچھ نہ کچھ ایکشن لے کر اس دواخانہ کو improve کرنا چاہئے۔ مجھے یہ موقع دئے جانے پر میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

**11.20 ఉ.** శ్రీ టి. రామ్‌మోహన్ రెడ్డి (పరిగి): అధ్యక్షా, ఈ రోజు సరోజిని దేవి కంటి ఆసుపత్రికి సంబంధించిన ప్రశ్న ఉన్నందున నేనే వెళ్లి అక్కడి వైద్య బృందంతో మాట్లాడి రోగులకు అందిస్తున్న సేవలు, అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని ఇక్కడకు వచ్చాను. గత 5 సంవత్సరాల నుంచి ఎక్విప్‌మెంట్ లేదు. ఆరు ఆపరేషన్ థియేటర్‌లకు గాను కేవలం ఒకటే పనిచేస్తుంది. రెండు కోట్ల రూపాయలతో ఎక్విప్‌మెంట్‌ను కొనుగోలు చేసినట్లైతే అక్కడ సౌకర్యాలు మెరుగయ్యే అవకాశం ఉంది. ఆసుపత్రికి కావాల్సిన ఎక్విప్‌మెంట్‌ను వెంటనే కొనుగోలు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. రోగులకు గతంలో బ్యాక్టీరియా ఉన్న సెలైన్‌ను ఎక్కించడం మూలాన 13 మంది రోగులకు గాను 5 మంది రోగులకు పూర్తిగా కనుచూపు లేకుండా పోయింది. సెలైన్‌ను తయారు చేసిన కంపెనీని కేవలం బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడమే కాకుండా, పెనాల్టీ కూడా వేయాలి. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల హెల్త్ మినిస్టర్‌లకు ఇలాంటి మందులను తీసుకోకూడదనే మెసేజ్‌ను పంపించాలి. ఇలాంటి ప్రొడక్ట్స్‌ని బ్యాన్ చేయాలనే విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్తే బాగుంటుందని నా మనవి. ఈ హాస్పిటల్‌ను 1957లో శ్రీ నీలం సంజీవరెడ్డి గారు ప్రారంభించారు.

మేడమ్ డిప్యూటి స్పీకర్: ప్రశ్న గురించి మాట్లాడండి.

శ్రీ టి. రామ్‌మోహన్ రెడ్డి: అధ్యక్షా, పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. శివారెడ్డి గారు పేరున ఉన్న చౌల్ట్రిలో సదుపాయాలను మెరుగు చేయాల్సి ఉంది. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన రూ.5లకే భోజన పథకాన్ని సరోజిని దేవి ఆసుపత్రి నందు కూడా కొనసాగించాలని మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, సరోజిని దేవి కంటి ఆసుపత్రి చాలా సంవత్సరాలుగా బీద రోగులకు కంటికి సంబంధించిన వైద్యాన్ని అందిస్తోంది. ఈ ఆసుపత్రి ద్వారా సంవత్సరానికి 40 నుండి 50 వేల సర్జరీలు జరుగుతున్నాయి. ఆరోజు జరిగిన సంఘటన దురదృష్టకరం, అలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా అన్ని రకాల చర్యలు చేపట్టడం జరిగింది.

WHO నార్మ్స్ ప్రకారం వెయ్యికి ఒకటో రెండో ఇన్‌ఫెక్షన్ కేసులు నార్మల్‌గా వస్తుంటాయి. అలా అని నేను ఈ విషయాన్ని సమర్థించడం లేదు. గౌరవ సభ్యులందరికి ఈ విషయం తెలుసునని అనుకొంటాను. అందరికి తెలుసుండాలని మళ్లీ చెబుతున్నాను. ఫ్లూయిడ్స్ సప్లై చేసిన హసీం ఫార్మాస్యూటికల్ కంపెనీపైన అన్ని రకాల చర్యలు తీసుకున్నాము. క్రిమినల్ కేసును కూడా నమోదు చేయడం జరిగింది. మన స్టేట్‌లో ఆ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో కూడా పెట్టడం జరిగింది. హాస్పిటల్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతోంది. గౌరవ సభ్యులు రామ్ మోహన్ రెడ్డి గారడిగినట్లుగా ఎక్విప్‌మెంట్ కోసం ప్రాసెస్ ప్రారంభమైంది. టెండర్ ప్రాసెస్ పూర్తవగానే ఎక్విప్‌మెంట్‌ను సరఫరా చేస్తాము. టెండర్ల విధానంలో కొన్ని లోపాలున్న మాట వాస్తవమే. 2007, 2009, 2011,2013, 2015 సంవత్సారాల్లో కూడా ఈ కంపెని టెండర్లల్లో పాల్గొన్నది. నార్మ్స్ ప్రకారం వారికి టెండర్ ఇవ్వడం జరిగింది. ఇటువంటి నాసిరకం మందులు, ఎక్విప్‌మెంట్‌లను కొనే అవకాశం లేకుండా పూర్తిగా టెండర్స్ సిస్టమ్‌లోనే రిఫార్మ్స్ తేవడం జరిగింది.

టెండర్ విధానాలను పూర్తి స్థాయిలో రెక్టిఫై చేసి భవిష్యత్‌లో ఎటువంటి సమస్యలు రాకుండా ప్రస్తుతం చర్యలు తీసుకోవడం జరిగింది. గతంలో ఎల్1 టెండర్ విధానం ఉండేది. ఈ విధానంలో

ఎటువంటి రూల్స్ పెట్టకుండా, తక్కువ రేటుకు కోట్ చేసిన వారికే టెండర్లు ఇచ్చే పద్ధతి ఉండేది. గత చాలా సంవత్సరాలుగా ఆ సిస్టమ్ పని చేస్తోంది. ఆ విధానం వల్ల ఇబ్బందులు రావడం జరిగింది. ఉదాహరణకు గాంధీ హాస్పటల్ లిఫ్ట్‌ల రిపేర్ కోసమై టెండర్లు దక్కించుకున్న కంపెనీ గురించి ఎంక్వైరీ చేస్తే ప్రస్తుతం ఆ కంపెనీనే లేదని తెలిసింది. గతంలో ఆ విధంగా స్టాండర్డ్స్, పేరు లేని కంపెనీల ద్వారా కొనడం వల్ల ఇబ్బందులు వచ్చాయనేది వాస్తవం. ఆ విషయాలను దృష్టిలో ఉంచుకొని పూర్తి స్థాయిలో రిఫార్మ్స్ చేశాము. ఎక్విప్‌మెంట్, మందులు ఏవి కొన్నా కూడా మేలు రకం, హై ఎండ్ గ్రేడ్‌ను కొనే విధంగా చర్యలు చేపడుతున్నాము. ఫ్లూయిడ్స్ కొనుగోలులో పూర్తి స్థాయిలో స్టాండర్డ్స్ ఉన్నవాటిని, ఇంటర్నేషనల్ లెవల్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వాడే కంపెనీల నుంచే కొనుగోలు చేస్తున్నాము. ఈ సంఘటన జరగడం దురదృష్టకరం, ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగుతోంది. రోగులకు సాక్షికంగా కంటి చూపు పోవడం జరిగింది. వారికి ఇంకా కొంత అవకాశం ఉన్నది, నిపుణులతో కూడా చూయించడం జరిగింది. ఆ రోగులకు అవసరమైన పూర్తి స్థాయి ట్రీట్‌మెంట్‌ను చేస్తున్నాము. అన్ని రకాలుగా వారికి ట్రీట్‌మెంట్‌ను అందించి భవిష్యత్‌లో ప్రభుత్వపరంగా వారిని ఆదుకొంటాము.

## నకిరేకల్‌లో నిమ్మకాయల మార్కెట్

ప్రశ్న నెం.87(2185)

శ్రీ వేముల వీరేశం (నక్రేకల్):– సాగునీరు, మార్కెటింగు శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) నల్గొండ జిల్లా, నకిరేకల్ వద్ద నిమ్మకాయల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, సదరు ప్రయోజనం కోసం మంజూరు చేసిన నిధుల పరిమాణం ఎంత ;

(ఇ) సదరు మార్కెటింగ్‌ను ఎప్పటిలోగా ప్రజలకు అందుబాటులో ఉంచడమవుతుంది?

సాగునీరు, మార్కెటింగ్ శాఖ మంత్రి ( శ్రీ టి. హరీశ్ రావు): (అ) అవునండీ.

(ఆ) రూ.3.07 కోట్లు

(ఇ) ఆగష్టు 2017 నాటికి నిమ్మకాయల మార్కెట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది.

శ్రీ వి. వీరేశం: అధ్యక్షా, మా నకిరేకల్‌కు నిమ్మకాయల మార్కెట్‌ను శ్యాంక్షన్ చేసినందుకు ప్రజల తరుపున మంత్రి గారికి ధన్యవాదములు తెలియజేస్తున్నాను. మా నియోజకవర్గంలో నిమ్మ రైతులు మెజారిటీగా ఉన్నారు. ఈ నిమ్మ రైతుల ద్వారా మా నియోజకవర్గంలో సంవత్సరానికి రెండు వందల కోట్ల పైచిలుకు వ్యాపారం జరుగుతుంది. రైతాంగం ఈ నిమ్మకాయలు అమ్ముకోవడానికి మార్కెట్ వసతి లేనందున దళారుల బారిన పడి తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి ఉన్నది. చాలా కాలంగా మార్కెట్ కావాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నప్పటికి గత పాలకులు ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. అడగ్గానే నిమ్మకాయల మార్కెట్‌ను శ్యాంక్షన్ చేసినందుకు మంత్రి గారికి ధన్యవాదములు. ఎప్పటి నుంచి మార్కెట్‌ను రైతులకు వినియోగంలోకి తీసుకువస్తారనే విషయాన్ని చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను. మార్కెట్ నిర్మాణంలో కొత్త టెక్నాలజీని ఏమైనా ఉపయోగిస్తున్నారా, బయటి రాష్ట్రాలకు ఎగుమతి చేసే సదుపాయం ఉంటుందా? ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందా? ప్రైవేట్‌వ్యాపారులకు అవకాశం ఇస్తున్నారా అనే విషయాలను తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీశ్ రావు: అధ్యక్షా, నల్లగొండ జిల్లాలో దాదాపు 15,000 హెక్టార్లల్లో నిమ్మ సాగు జరుగుతోంది. రైతాంగం హైదరాబాద్‌కు వచ్చి నిమ్మకాయలను మార్కెట్ చేసుకోవడంలో అనేక ఇబ్బందులకు, వ్యయ ప్రయాసలకు గురౌతున్నారు. నకిరేకల్ నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల్లో 3,400 హెక్టార్ల లో పంట ఉన్నది. నిమ్మకాయల మార్కెట్ నకిరేకల్‌లో పెట్టినట్లైతే జిల్లా రైతులందరికి ఉపయోగం ఉంటుందని, మా గౌరవ మంత్రి జగదీశ్ రెడ్డి గారు, గౌరవ సభ్యులు వీరేశం గారు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. శాసనసభ్యుల కోరిక మేరకు నకిరేకల్‌లో నిమ్మకాయల మార్కెట్‌ను ఏర్పాటు చేయడానికి మూడు కోట్ల ఏడు లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. దాదాపు ఒక హెక్టరుకి 15 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. కావున అక్కడే మార్కెట్ ఉన్నట్లైతే రైతులకు ట్రాన్స్‌పోర్టేషన్, సమయం వృధా కాకుండా మంచి గిట్టుబాటు ధర వచ్చి పారదర్శకంగా మార్కెటింగ్ సౌకర్యం కలుగుతుందని ఆ మార్కెట్ యార్డును ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చే సంవత్సరం ఆగస్టు నాటికి ఈ మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకువస్తాము.

ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి మార్కెట్‌లో అన్ని వసతులను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుంది. టెండర్లు పిలవడం జరిగింది. టెండర్లను ఫైనల్ చేసి త్వరలోనే పనులు

ప్రారంభిస్తాము. మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు అధికంగా ఎగుమతి జరుగుతున్నందున వ్యాపారస్థులకు లైసెన్స్‌లు ఇచ్చి వ్యాపారం పారదర్శకంగా జరిగే విధంగా ప్రభుత్వం నియంత్రణ చేయడం జరుగుతుంది. గౌరవసభ్యులడిగినట్లుగా ప్రభుత్వం కొనుగోలు చేయదు. ఇప్పటికే 26 మంది వ్యాపారస్థులకు లైసెన్స్‌లు ఇచ్చాము. ఇంకా కొంత మంది ముందుకు వస్తే వారికి కూడా లైసెన్స్‌లు ఇస్తాము. న్యామ్ ద్వారా మార్కెటింగ్ జరిగినట్లైతే దేశ వ్యాప్తంగా వ్యాపారస్థులందరూ ముందుకు రావడం వల్ల నిమ్మకాయలకు మంచి ధర వచ్చి నల్లగొండ జిల్లా రైతులకు మంచి లాభం జరిగే అవకాశం ఉంది. నిమ్మ రైతుల యొక్క భవిష్యత్తును, అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని నిమ్మ మార్కెట్‌ను శ్యాంక్షన్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

## సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానాల అనుమతి గురించి

మిస్టర్ స్పీకర్ : వాయిదా ప్రతిపాదనలు

(1) షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ గురించి శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్ గారు మరియు ఇతరులు, శ్రీ జి. కిషన్ రెడ్డి గారు, శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదులు తిరస్కరించడమైనది.

(2) వైద్య, ఆరోగ్య శాఖలోని కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల వేతనాలు గురించి శ్రీ సున్నం రాజయ్య గారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

11.30 ఉ.

## జీరో అవర్

శ్రీ సి. వంశీ చంద్ రెడ్డి (కల్వకుర్తి): అధ్యక్షా, భారీ నీటి పారుదల శాఖా మంత్రి గారికి సంబంధించిన ప్రశ్న. కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించి సాగు నీరు అందించే ప్రాజెక్టు మహాత్మాగాంధి కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టుకు కల్వకుర్తి అనే పేరు ఉంది గాని, కల్వకుర్తి నియోజక వర్గానికి చుక్క నీరు కూడా అందించని ప్రాజెక్టు ఈ ప్రాజెక్టు. 2014 సంవత్సరానికల్లా 90శాతం నిధులు కేటాయించడం జరిగింది. రెండవ సెషన్‌లో నేను సభలో అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ 2016 ఖరీఫ్ కల్లా కల్వకుర్తి నియోజక వర్గానికి సంబంధించిన ఆయకట్టుకి 60,282 ఎకరాలకు నీళ్లు అందిస్తామని ప్రభుత్వం సమాధానం చెప్పింది. అదే సమాధానంలో 2014 సంవత్సరం వరకు మొత్తం రూ.2990 కోట్లు వ్యయమయిన ఈ ప్రాజెక్టుకు సంబంధించి రూ.2700కోట్లు కూడా ఖర్చు పెట్టామని ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. 2016 సంవత్సరానికల్లా నీరందిస్తామని ప్రభుత్వం మాట తప్పింది. 4వ సెషన్‌లో అడిగిన పేరే ప్రశ్నకు 2017 సంవత్సరంకల్లా పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు మార్చి 31 నాడు అసెంబ్లీలో మాట్లాడుతూ, 2017 సంవత్సరానికల్లా 3,40,000 ఎకరాలకు నీళ్లు ఇచ్చి తీరతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈరోజు పోస్ట్ అయిన 85 ప్రశ్న డిస్కషన్‌కి రాలేదు గాని 4వ సెషన్‌లో అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2017 సంవత్సరంకల్లా నీళ్లు ఇచ్చి తీరతామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మంత్రి గారి సమాధానంలో 2018 డిసెంబర్ కల్లా ప్రాజెక్ట్ పూర్తి చేసామని చెప్తున్నారు. 3,40,000వేల ఎకరాల అసలు ఆయకట్టు అయితే ఈ మధ్య 25వేల ఎకరాలు ఘన్‌పూర్ బ్రాంచ్ కెనాల్‌కి సంబంధించి కూడా యాడ్ చేయడం జరిగింది. మా నియోజక వర్గానికి సంబంధించి పేరు బాగుంది. మా నియోజక వర్గంలో పని జరగడంలేదు. 62వేల ఎకరాలకు సంబంధించిన పని నత్త నడకన జరుగుతోంది. 40 కిలో మీటర్ల టెయిలెండ్ కెనాల్‌కి సంబంధించి కనీసం ల్యాండ్ అక్విజిషన్ కూడా మొదలు పెట్టలేదు. రీసెంట్‌గా యాడ్ అయిన 25వేల ఎకరాలకు నీళ్లు అందించే ప్రయత్నం చేస్తున్నారు. నీళ్లు కూడా వెళ్తున్నాయి. నా కల్వకుర్తి నియోజక వర్గానికి సంబంధించి 62,282 ఎకరాల పనులు వేగవంతం చేసి తక్షణమే నీళ్లు అందించే విధంగా చూడాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, వంశీ చంద్ రెడ్డి గారు చెప్పిన అంశంలో ఒక విషయాన్ని రెక్టిఫై చేయాలని అనుకుంటున్నాను. జూన్ 2014 నాటికి గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 90శాతం పనులు పూర్తి అయ్యాయని చెప్పారు అప్పటి వరకు ఫిజికల్‌గా పూర్తైన పనులు 55.47 శాతం మాత్రమే. మిగతా పనులు ప్రభుత్వం పూర్తి చేస్తూ వచ్చింది. ఈ సంవత్సరం లక్షా, అరవై వేల ఎకరాలకు కల్వకుర్తి కింద ఆయకట్టు ఇచ్చాము. గౌరవ ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చిన విధంగా వచ్చే సంవత్సరం 2017 నాటికి మిగతా 2 లక్షల ఎకరాలు పూర్తి చేసుకుని 2018 నాటికి ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

جناب اکبر الدین اویسی (Janab Akbaruddin Owaisi): مسٹر اسپیکر (سر)! ہم مسلسل کئی برس سے موقوفہ جائیدادوں کے تحفظ کے لئے آواز اٹھاتے رہے ہیں اور ہر حکومت سے ہم یہی مطالبہ کرتے رہے ہیں کہ اوقافی جائیدادوں کا تحفظ ہونا چاہئے اور وہ اراضیات جو موقوفہ ہیں، جو حکومت نے اپنی تحویل میں لے کر کسی دوسرے ادارہ کو الاٹ کی ہیں، اس allotment کو cancel کرنے کا مطالبہ ہم بار بار کرتے رہے ہیں۔ اور ان ہی موقوفہ جائیدادوں میں سے ایک اہم جائیداد درگاہ حسین شاہ ولی کی بھی موقوفہ جائیداد ہے۔ تقریباً 1,600 ایکر اراضی کا مسئلہ ہے جس کے لئے مجلس اتحاد المسلمین کی مسلسل نمائندگی کے بعد قانونی جدوجہد کی گئی اور قانونی جدوجہد کے بعد ہائی کورٹ میں درگاہ حسین شاہ ولی کی موقوفہ اراضی کو تسلیم کیا گیا اور پھر سابقہ حکومت اور ریاست

آندھرا پردیش کی کانگریس کی حکومت نے سپریم کورٹ میں اس فیصلہ کو challenge کیا۔ سپریم کورٹ میں یہ مقدمہ زیر دوران ہے۔ میں حکومت سے کہوں گا کہ درگاہ حسین شاہ ولی کی جو اراضی multi national companies کو دی گئی ہے، ٹھیک ہے، ان کو وہاں پر کام کرنے دیجئے۔ ہم اس کام کے روکنے کا مطالبہ نہیں کر رہے ہیں مگر ہم نے اسمبلی میں یہ مطالبہ کیا تھا کہ جتنی زمین unallotted ہے، کسی کو الاٹ نہیں کی گئی ہے، کم از کم وہ زمین وقف بورڈ کے حوالے کر دی جائے تو اس پر سی ایم صاحب نے اس ایوان میں کہا تھا کہ ایک ہاؤز کمیٹی بنا کر اس کی رپورٹ آنے کے بعد unallotted زمین کو وقف بورڈ کے حوالے کریں گے۔ جو 700 ایکڑ unallotted land ہے، یہ میڈم، میں پھر سے حکومت کو اور آپ کو یاد دلاؤں گا کہ اس ایوان میں یہ تیقن دیا گیا تھا کہ ہاؤز کمیٹی بنا کر اس کی رپورٹ کے اوپر کاروائی کریں گے۔ سی ایم صاحب نے جو کہا تھا، میں درخواست کروں گا کہ آپ اس پر کوئی اقدام کریں گے اور اگر اس پر فوری ہاؤز کمیٹی تشکیل دیں گے تو ہم بہت ہی ممنون و مشکور رہیں گے۔ اس کے ساتھ ہی ساتھ میں حکومت کا شکریہ ادا کروں گا کہ اوقافی جائیدادوں کے تحفظ کے لئے جب بھی ہم نے آواز اٹھائی ہے، حکومت نے اچھا response دیا۔ جو لوگ مر جاتے ہیں ان کی تدفین کے لئے حکومت کی جانب سے پچھلے آٹھ دن پہلے درگاہ فقیر ملا کی پچاس ایکڑ زمین پرانے شہر کے لوگوں کے لئے حوالے کی گئی ہے۔ لوگ تدفین کے سلسلہ میں پریشان تھے، اس کے لئے میں شکریہ ادا کرتا ہوں، اور انیس الغرباء کے سلسلہ میں بھی ہمارے مطالبہ پر حکومت نے چار ہزار گز زمین یتیم خانہ کے لئے دی ہے، میں اس کے لئے بھی حکومت کا شکریہ ادا کرتا ہوں کہ بہت بڑے کام کئے ہیں۔ اسی طریقہ سے درگاہ حسین شاہ ولی کی 700 ایکڑ اراضی جو unallotted ہے، اگر اس کو بھی وقف بورڈ کے حوالے کر دیں گے تو اس سے مسلمانوں کی تعلیمی سرگرمیاں وغیرہ انجام دی جا سکتی ہیں جس کے ذریعہ مسلمانوں میں اور خوشحالی آ سکتی ہے۔ شکریہ میڈم۔

11.40 ఉ. శ్రీ ఈటల రాజేందర్‌: అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన విషయాన్ని నోట్‌ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలిస్తాను.

శ్రీ ఎం. భూపాల్‌రెడ్డి (నారాయణ ఖేడ్‌): అధ్యక్షా, నారాయణ ఖేడ్‌ నియోజక వర్గంలో 210 గిరిజన తాండాలు, 40వేల జనాభా ఉంది. నారాయణ ఖేడ్‌ ప్రాంతంలో గిరిజనులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యారని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు నాలుగు గిరిజన పాఠశాలలను మంజూరు చేయడం జరిగింది. ఈ విషయమై ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. నారాయణఖేడ్‌ ప్రాంతంలో రహదారులు లేకపోవడం వల్ల అనారోగ్యంతో ఆసుపత్రికివైద్యం కోసం వెళ్లేలోపు ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితులున్నాయి. గిరిజన తాండాలకు సత్వరమే రోడ్లను వేయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన అంశాన్ని నోట్‌చేసుకున్నాను.

శ్రీ ఆరూరి రమేష్‌(వర్ధన్నపేట): అధ్యక్షా, ఈ ప్రశ్న ఆరోగ్యశాఖ మంత్రి గారికి సంబంధించినది. నా నియోజక వర్గం వర్ధన్నపేటలో మూడు ప్రభుత్వ హెల్త్‌ సెంటర్లు నూతనంగా ప్రారంభించడం జరిగింది. కాని ఆ సెంటర్లలో పరికరాలు, వసతులు ఉన్నా కూడా డాక్టర్లు, సిబ్బంది లేక నిరుపయోగంగా ఉన్నాయి. కొండపర్తి, పైడిపల్లి, సిద్దాపురం, ఆసుపత్రులు ఖాళీగా ఉండడం వల్ల కొన్ని విద్రోహ చర్యలు కూడా జరుగుతున్నాయి. సిబ్బందిని నియమించి, పరిసర ప్రాంతాల్ని శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు, ఆ ఆసుపత్రులను ఉపయోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన అంశాన్ని నోట్‌ చేసుకున్నాను. ఆరోగ్య శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకువెళతాను.

శ్రీ జి.కిషన్‌ రెడ్డి: అధ్యక్షా, ఈ ప్రశ్న ముఖ్యమంత్రి గారికి సంబంధించినది. రాష్ట్ర విభజన తరువాత కమల్‌నాథన్‌ నివేదికలో అనేక సిఫార్సుల్లో క్లాస్‌ ఫోర్‌ ఎంప్లాయిస్‌, డిస్ట్రిక్‌ క్యాడర్‌, నుంచి అటెండర్‌ క్యాడర్‌ వరకు ఉద్యోగులను "సర్క్‌ టు సర్వ్‌" అనే ఆర్డర్‌పై 650 మంది తెలంగాణ ప్రాంత నాల్గవ తరగతి ఉద్యోగస్థులను ఆంధ్ర ప్రదేశ్‌ రాష్ట్రానికి, అన్ని శాఖల ఉద్యోగస్థులను బదిలీ చేయడం జరిగింది. బీద, పేద కుటుంబాల నుంచి వచ్చిన వారు కూడా ఇందులో ఉన్నారు. ఈ ప్రాంతంలో ఒక ఇంటిని, ఆ ప్రాంతంలో కూడా ఒక ఇంటిని అద్దెకు తీసుకుని ఉంటున్నారు. ఆ రాష్ట్రంలో పని చేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగస్థులను చాలా రకాలుగా అవమానం చేస్తున్నారని బాధ పడుతున్నారు. ఆంధ్ర ప్రాంతం వారు వీరిని, మీ ద్వారానే మేము నెట్టివేయబడ్డారని, మీరు మా వద్ద ఏ విధంగా పని చేస్తారని రకరకాలైన మాటలతో అవమానపరుస్తున్నారు. తెలంగాణ ఉద్యోగులు ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించారు. కనుక ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, మంత్రి కేటిఆర్‌, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ అంశాన్ని డిసెంబర్‌లోపు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హరీష్‌ రావు గారి నేతృత్వంలో ఒక కమిటీని వేశారు. ఈ కమిటీ అన్ని విషయాలను చర్చించి 650మంది ఉద్యోగస్థులను తిరిగి తీసుకు వచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన అంశాన్ని నోట్‌చేసుకున్నాము.

శ్రీ బి. మదన్‌లాల్‌: అధ్యక్షా, ఈ ప్రశ్న నీటిపారుదల శాఖ మంత్రి గారికి సంబంధించినది. వైరా రిజర్వాయర్‌ ద్వారా సుమారు 30వేల ఎకరాల సాగుభూమి, 103గ్రామాలకు బోరెపూడి సుజల ద్వారా మంచినీళ్లు ఇస్తున్న ప్రాజెక్టు అయితే ఈ సంవత్సరం ప్రభుత్వం పంట వేసుకోమని చెప్పిన తరువాత, రైతులు వరిసాగును 30వేల ఎకరాల్లో వేశారు. వేసిన పంటకు ఆలేరు ప్రాజెక్టు వాటర్‌ లెవెల్‌ 12.7గా ఉంది. ఈ నీరు కేవలం 20రోజులు మాత్రమే వస్తాయి. ఆ తరువాత నీరు 8అడుగులకు వచ్చిన తరువాత మంచి

నీటి సరఫరా నిమిత్తం కలెక్టర్ నీటి సరఫరాను ఆపేస్తారు. ఈ విధంగా చేయడం వల్ల పొలాలు ఎండిపోతే, ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తుంది. అదే విధంగా ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా సుమారు 412గ్రామాలకు నీరు అందించే కార్యక్రమం ఏప్రిల్, మే నెలలో మొదలుపెట్టబోతున్నారు. కనుక ఇన్‌టేక్‌వెల్ నుంచి కనికిగిరి హిల్స్, ముక్రీహిల్స్‌కు కూడా ఒకటి, ఒకటిన్నర టి.ఎమ్.సి.ల నీటిని సప్లై చేయవలసిన అవసరం ఉంది. నీటితోపాటు ఆయకట్టు కింద ఉన్న పొలాలు రక్షింపబడాలి. ఎస్కేప్ బ్లాక్ కెపాసిటీ 600క్యూసెక్కులు మాత్రమే ఉంది.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన సమస్య తీవ్రతను ప్రభుత్వం గుర్తించింది. శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరిస్తాము.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య: అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో కల్తీ కారం సమస్య చాలా తీవ్రంగా ఉంది. నేటికి కొన్ని వేల బస్తాలను అధికారులు పట్టుకున్నారు. ఈ విషయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా కల్తీ కారం, మిర్చి విత్తనాలు కూడా కల్తీ అవుతున్నాయి. వేల ఎకరాల పంట కాపు దశకు వచ్చిన తరువాత, కాయలు కాయక ఇబ్బంది పడుతున్నారు. రెండు కంపెనీలు కల్తీ విత్తనాలను తయారు చేసి అమ్మడం వల్ల సుమారు 20వేల ఎకరాలకు పైగా పంట నష్టం జరిగింది. కనుక కల్తీ విత్తనాలు సరఫరా చేసిన కంపెనీలపై, కల్తీ కారంను సరఫరా చేస్తూ ప్రజల యొక్క ఆరోగ్యాన్ని అనారోగ్యాలకు గురి చేస్తున్న కంపెనీపై పిడీ యాక్ట్ పెట్టాలని, అదే విధంగా కల్తీ విత్తనాల భారిన పడిన రైతాంగాన్ని ఆదుకోవడం కోసం, ప్రభుత్వం ఆ కంపెనీలను ఒప్పించి తగు పరిహారం రైతులకు ఇప్పించవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఈ విషయాలపై స్పందించి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇటువంటి వారిపై ఉక్కు పాదం పెడతామని తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో అక్రమాలకు తావులేకుండా, నడపడమే మా ప్రభుత్వ కర్తవ్యమని తెలియజేస్తున్నాను. తప్పకుండా ఈ విషయమై య్యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి (మునుగోడు): అధ్యక్షా, నా నియోజక వర్గంలో చౌటుప్పల్ డివిజన్‌లో దాదాపు 70 ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేయడం జరిగింది. గత ప్రభుత్వాలు ఎటువంటి నిబంధనలు పాటించకుండా కంపెనీలను నిర్మాణం చేశారు. దీని వలన నీటి కాలుష్యం, గాలి కాలుష్యం జరుగుతోంది. ఇ.టి.పి., ఎస్.టి.పి. ప్లాంట్స్ లేకుండా వీటిని నిర్మించడం జరిగింది. గతంలో వీటికి అనుమతులు ఇచ్చినప్పుడు నీరు, కరెంటు ఆ కంపెనీలకు ఇచ్చారు. కనుక వీటిలో 80శాతం ఉద్యోగాలు లోకల్‌వారికి ఇవ్వాలనే నిబంధనను పెట్టారు. కాని ఆ నిబంధనలను అతిక్రమించి ఆ ప్రాంత ప్రజలకు కనీసం రెండు శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేకపోయారు. ఈ కాలుష్యంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చినందున 15 కంపెనీలను సీజ్ చేయడం జరిగింది. కాని కండీషనల్‌గా వారికి అనుమతి ఇవ్వడం జరిగింది.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. తప్పకుండా దీనిపై చర్యలు తీసుకుంటాము.

**11.50 ఉ.** శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, నేను అడిగే ప్రశ్న ఆరోగ్యశాఖా మాత్యులకు సంబంధించినది. తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఉన్నది. ఎందుకంటే వాళ్లందరూ కూడా ఎ.ఎన్.ఎమ్.లు గానో, సెకండ్ ఎ.ఎస్.ఎమ్.లు గానో, ల్యాబ్ టెక్నీషియన్స్‌గానో పనిచేస్తున్నారు. చాలా సంవత్సరాల నుంచి వాళ్లు అక్కడ పని చేస్తున్నా వాళ్లకు డి.ఎ., హెచ్.ఆర్.ఎ. ఇవ్వడం లేదు. కాబట్టి తక్షణమే వాళ్లను రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఉన్నది. హెచ్.ఆర్.ఏ. ఇవ్వవలసిన అవసరం ఉన్నది. అనేక గ్రామాల్లో కీలకమైనటువంటి వైద్యం అందిస్తున్నటువంటి పారామెడికల్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయవలసిన అవసరం ఉన్నది. ఎ.ఎన్.ఎమ్.లు, సెకండ్ ఎ.ఎస్.ఎమ్.లు 15 సంవత్సరాల నుంచి అక్కడనే పని చేస్తున్నారు. వాళ్లకు ఎన్నికల ముందుకు చెప్పిన హామీ ఇంతవరకు అమలు జరపలేదు. వాళ్ల సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీమ్‌కోర్టు ఇటీవలనే ప్రభుత్వానికి తెలియజేసింది కాబట్టి వాళ్లకు వెంటనే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.సి.లక్ష్మారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజయ్యగారు అడిగినట్లుగా కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రకారం ఎవరైతే అర్హులు ఉంటారో వాళ్లను తప్పకుండా రెగ్యులరైజ్ చేయడం జరుగుతుంది. వాళ్ల జీతభత్యాలకు సంబంధించిన అంశం పరిశీలనలో ఉన్నది.

శ్రీ గువ్వల బాలరాజు (అచ్చంపేట): అధ్యక్షా, నా నియోజకవర్గంలో ముఖ్యమంత్రిగారు, మంత్రిగారి చొరవ వలన ఈ

రోజు నియోజకవర్గానికి నీళ్లు వచ్చాయి. గతంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో అక్వాడెక్ట్ నిర్మించి నా నియోజకవర్గానికి అదనంగా ముప్పై, నలభై వేల ఎకరాలకు నీళ్లు అందించడానికి అవకాశం ఉన్నా డిజైన్‌ల లోపం వలన అన్ని ఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్టు ప్రక్కనే కృష్ణమ్మ పారుతోంది. మనకు నీళ్లు లేవని ఉద్యమ సమయంలో మాట్లాడుకోవడం జరిగింది. నా నియోజకవర్గం నుంచి నీళ్లు పారుతున్నాయి, ప్రక్క గ్రామాలకు నీళ్లు అందడం లేదు. బల్మూరు మండలం, లింగాల మండలానికి మంత్రిగారు డిజైన్‌ల మార్పు విషయంలో చొరవ తీసుకున్నట్లయితే అదనంగా సమారు 30,40,50వేల ఎకరాల వరకు అదనంగా నీరు రావడానికి అవకాశం ఉంది. ఈ కె.ఎల్.సి. ద్వారా ఎడారిగా మారిన అచ్చంపేటకు సాగునీరు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్‌రావు: గౌరవ సభ్యులు గువ్వల బాలరాజు గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

MR.SPEAKER: Now Tea break for 10 minutes.

(The House then adjourned at 11.55 am for 10 minutes)

12.10 మ. (తేనేటి విరామానంతరం సభ తిరిగి 12 గంటల 7 నిమిషాలకు ప్రారంభమైనది.)

## లఘు చర్చ

## "బలహీన వర్గాల గృహనిర్మాణంతో పాటు రాజీవ్ స్వగృహ, రాజీవ్ గృహకల్ప మరియు రెండు పడక గదుల ఇళ్ల" గురించి

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:- నిరాశ్రయులైన ప్రజలు తలదాచుకోవడానికి ఇండ్లు నిర్మించి ఇవ్వడం కోసం చాలా కాలంగా బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకం అమలవుతున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2003 వరకు 17 లక్షల 34 వేల 826 గృహాలు నిర్మించారు. వీటికోసం పెట్టిన ఖర్చు 1,805.26 కోట్ల రూపాయలు 2004 నుంచి 2014 వరకు 24 లక్షల 91 వేల 870 గృహాలు పేదలకు నిర్మించి ఇచ్చినట్లు ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయి. దీని కోసం పెట్టిన ఖర్చు 9,075 కోట్ల రూపాయలు రాజీవ్ స్వగృహ కింద 1621 కోట్ల వ్యయంతో 12,089 ఇండ్లు రాజీవ్ గృహకల్ప కింద 392 కోట్లతో 37,217 గృహాలు నిర్మాణ మయినట్లు ప్రభుత్వ నివేదికల్లో ఉంది. ఇంకా జి.హెచ్.ఎం.సి. పరిధిలో జె.ఎన్.యు.ఆర్.ఎం. కింద 46,519 ఇండ్లు, వాంబే పథకం ద్వారా 6,608 ఇండ్లు కట్టినట్లు రికార్డుల్లో ఉంది. అంటే తెలంగాణ రాష్ట్రం వచ్చే నాటికే ఈ రాష్ట్రంలో 43 లక్షల 29 వేల 124 ఇండ్లు బలహీనవర్గాల కోసం నిర్మించబడ్డాయి. ఈ లెక్కన చూస్తే ఈ రాష్ట్రంలో అసలు ఇండ్లు లేని కుటుంబాలు ఉండ కూడదు. కొత్తగా ఇండ్లు కట్టించాల్సిన అవసరమే ఏర్పడకూడదు. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఇప్పటికీ లక్షలాది మంది పేదలు తమకు ఇండ్లు కావాలని ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకుంటూనే ఉన్నారు. దీన్ని బట్టి తేలుతున్న దేమిటంటే ప్రభుత్వ లెక్కల్లో ఉన్నట్లు ఇండ్ల నిర్మాణం కాలేదన్నది అసలు వాస్తవం. అదే సమయంలో ఆ ఇండ్ల కోసం వెచ్చించబడినదిగా చెప్పబడుతున్న ప్రజాధనం అవినీతిపరుల జేబుల్లోకి చేరిందన్నది కూడా అంతే వాస్తవం.

ప్రజల ప్రాథమిక అవసరం నెరవేర్చాలని ప్రారంభమయిన గృహ నిర్మాణ పథకం లక్ష్యం మారి పార్టీల కార్యకర్తల ప్రజాధనాన్ని దోచిపెట్టే పథకంగా మారింది. ముఖ్యంగా 2004 నుంచి 2014 వరకు జరిగిన అవినీతిని విచారిస్తే అనేక నిజాలు బయటపడ్డాయి. ఎన్ని ఇండ్లు నిర్మించామని చెప్పి బిల్లులెత్తారో అన్ని ఇండ్లు ఈ రోజు ఈ రాష్ట్రంలో లేవు. గ్రామంలోని కుటుంబాల సంఖ్య కంటే ఇండ్లు ఎక్కువ మంజూరు చేయించుకుని బిల్లులు కాజేసిన సంఘటనలు కోకొల్లలు. మంథని నియోజకవర్గంలో కుటుంబాల సంఖ్య కన్నా 40 శాతం అధికంగా ఇండ్లు మంజూరు కావడం, వాటికి బిల్లులు కూడా చెల్లించబడడం అవినీతి ఏ స్థాయిలో జరిగిందో చెప్పడానికి ఓ ఉదాహరణ, పాలకులు, అధికారులు మిలాఖతై విశృంఖలంగా పాల్పడ్డ అవినీతిపై అప్పటి ప్రభుత్వమే విచారణకు ఆదేశించింది. ప్రజాధనం నిస్సిగ్గుగా దోచేయబడిందని ఎంక్వయిరీలో వెల్లడైంది. దీంతోపాటు థర్డ్ పార్టీ ఎంక్వైరీ కూడా జరిగింది.

2004-2014 మధ్య కాలంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో అవినీతికి సంబంధించి 225 మందిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వీరిలో 122 మంది అధికారులు, 113 మంది మధ్య దళారులు, రాజకీయ నాయకులూ ఉన్నారు. ఒక జడ్పీటీసీ, ముగ్గురు ఎం.పి.టి.సి.లు, 14 మంది సర్పంచులు, ముగ్గురు సింగిల్ విండో చైర్మన్లు ఈ అవినీతిలో భాగం పంచుకున్నట్లు గత ప్రభుత్వమే తేల్చింది. లక్షా 94 వేల 519 మంది అనర్హులు ఇండ్లు పొందినట్లు తేలింది. ఈ అనర్హుల్లో ఒక లక్ష 4 వేల మందికి 235.90 కోట్ల

రూపాయలు చెల్లించారు. 512 మంది గృహ నిర్మాణ శాఖ అధికారులను ఏకంగా ఉద్యోగాల నుంచి తొలగించారు. మరో 140 మందిని సస్పెండ్ చేశారు. వీరిలో 122 మందిపై ఆరోపణలు రుజువై శిక్షలు పడ్డాయి. 2.86 కోట్ల రూపాయలను రికవరీ చేశారు. సమైక్య రాష్ట్రంలో విస్తృత స్థాయిలో జరిగిన ఈ అవినీతి వివరాలు పూర్తిగా బయటకు రావాలనే ఉద్దేశ్యంతో మేము ప్రభుత్వంలోకి రాగానే 2014 జూలై 26న సి.బి.సి.ఐ.డి. విచారణకు ఆదేశించాము. విచారణ కొనసాగుతున్నది. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అవినీతిపై విచారణ జరుగుతున్న సందర్భంలో నిజంగానే ఇల్లు కట్టుకున్న పేదలకు అన్యాయం జరగవద్దని మేము భావించాము. అందుకే ఇందిరమ్మ ఇండ్లపై సర్వే చేసి, వాస్తవంగా ఇండ్లు కట్టుకున్న వారిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించాము. రెవెన్యూ బృందాలు గ్రామాల్లో పర్యటించి లక్షా 19 వేల మంది బోగస్ లబ్ధిదారులున్నారని, 2,46,170 మంది నిజంగానే ఇండ్లు కట్టుకుంటున్నట్లు తేలింది. ఇందులో 56,059 ఇండ్ల నిర్మాణం పూర్తియింది. 2 లక్షల 4 వేల ఇండ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. వీటికి ఎప్పటికప్పుడు డబ్బులు చెల్లిస్తున్నాం. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇండ్లకు 369.48 కోట్ల రూపాయలు చెల్లించాము. ఇందిరమ్మ ఇండ్లన్నీ పూర్తియిన తర్వాత 1,159.85 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. వీటిని చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. 2014కు ముందు మంజూరై ఇంకా నిర్మాణ దశలో ఉన్న ఇండ్లకు కూడా ప్రస్తుత ప్రభుత్వమే బిల్లులు చెల్లిస్తున్నదనే వాస్తవాన్ని సభ ముందు ఉంచుతున్నాను.

ప్రజాపోరాటం ద్వారా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంలో పేదల నిజమైన అవసరాలు తీర్చే విధంగా గృహ నిర్మాణ పథకాన్ని రూపొందించాలని, రాజకీయ అవినీతికి అవకాశం లేకుండా దానిని అమలు చేయాలని సంకల్పించాం. ఒక్క గదిలో కుటుంబ సభ్యులంతా కలిసి నివసించాల్సి రావడం చాలా ఇబ్బందికరం. ఇటువంటి ఇంట్లో మహిళలు ఎదుర్కొనే సమస్యలు వర్ణణాతీతం. ఈ పరిస్థితి ఉండకూడదనే ఎన్నికల మానిఫెస్టోలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చాం. ప్రభుత్వం కొంత ఇచ్చి లబ్ధిదారులు కొంత సమకూర్చుకుని ఇండ్లు నిర్మించుకునే పద్ధతికి మా ప్రభుత్వం పూర్తిగా స్వస్తి పలికింది. లబ్ధిదారుల మీద ఒక్కపైసా భారం పడకుండా ఉండే విధంగా ఈ పథకం రూపొందించాం. ఇంటిని నిర్మించి ఇచ్చే బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంది. దీనివల్ల బలహీన వర్గాల గృహ నిర్మాణానికి అయ్యే ఖర్చు గతంలో ప్రభుత్వాలు పెట్టిన ఖర్చుతో పోల్చి చూస్తే ఎన్నో రెట్లు పెరిగింది. 560 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గ్రామాల్లో 5 లక్షలు 4 వేల రూపాయలు, పట్టణాల్లో 5 లక్షలు 30 వేల రూపాయలు, జి.హెచ్.ఎం.సి. పరిధిలో ఏడు లక్షల రూపాయల చొప్పున కేటాయించాం.

గతంతో పోలిస్తే ఇండ్ల నిర్మాణం కోసం చేసే వ్యయం చాలా ఎక్కువవుతోంది. అందుకే బడ్జెట్లో నిధులు కేటాయించడంతోపాటు వివిధ ఆర్థిక సంస్థల సహకారాన్ని కూడా తీసుకుంటున్నాము. ఇండ్ల నిర్మాణం కోసం కావాల్సిన 17,660 కోట్ల రూపాయలను ప్రభుత్వం సమకూర్చుకున్నదని సభకు తెలియచేస్తున్నాను. రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో 1433 కోట్ల రూపాయలు కేటాయించాం. కేంద్రం నుంచి కూడా గృహ నిర్మాణ పథకాలకు 333 కోట్ల రూపాయలు వచ్చాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 1,766 కోట్ల రూపాయలు సమకూర్చగా, హడ్కో గత ఏడాది 3,344.76 కోట్ల రూపాయలు, ఈ ఏడాది 12,549 కోట్ల రూపాయలు.. మొత్తం 15,893.76 కోట్ల రూపాయలు అందించడానికి అంగీకరించింది. మొత్తం 17,660.40 కోట్లు ఇండ్ల నిర్మాణం కోసం సిద్ధంగా ఉన్నాయనే ఈ సభకు తెలియచేస్తున్నాను. తెలంగాణ వచ్చే నాటికి గత ప్రభుత్వాలు ఇండ్ల నిర్మాణం కోసం 11 వేల కోట్లు ఖర్చు చేస్తే, రెండున్నరేళ్లలోనే 17,660 కోట్లు కేటాయించాం.

బలహీన వర్గాల గృహ నిర్మాణం విషయంలో ఇప్పటి వరకు ప్రభుత్వాలు అనుసరించిన విధానాన్ని లోతుగా విశ్లేషిస్తే... పేదలకు జరిగిన మేలు పెద్దగా లేదని అర్థమవుతున్నది. ప్రభుత్వం ఇండ్లు కట్టించి ఇచ్చిందన్న పేరే కానీ, భారమంతా బలహీన వర్గాలపైనే పడింది. నిర్మాణ వ్యయంలో ప్రభుత్వం పెట్టిన ఖర్చుకన్నా లబ్ధిదారులు పెట్టుకున్న ఖర్చే ఎక్కువ, గృహ నిర్మాణ పథకాలను మొదటి నుంచీ గమనిస్తే ఇదే విషయం నిరూపణ అవుతుంది. 1974 ప్రాంతంలో హట్టింగ్ స్కీమ్ (గుడిసెల పథకం) అమలులో ఉండేది. అప్పుడు గుడిసె నిర్మాణం కోసం ప్రభుత్వం ఇచ్చిన మొత్తం 400 రూపాయలు. 1978 వచ్చే నాటికి సెమీ పర్మినెంట్ హౌజ్ కింద వెయ్యి రూపాయలిచ్చారు. 1983లో పక్కా ఇండ్ల నిర్మాణ పథకం ప్రారంభమయింది. ఇక్కడి నుంచి ప్రభుత్వం కొంత సబ్సిడీగా ఇస్తే, మిగతా ఖర్చంతా లబ్ధిదారుడే భరించే పద్ధతి అమల్లోకి వచ్చింది. 1983లో గ్రామీణ ప్రాంతంలో ఒక్కో ఇంటి నిర్మాణానికి నిర్ణయించిన ఖర్చు ఆరువేల రూపాయలు. ఇందులో 2,750 రూపాయలు ప్రభుత్వ సబ్సిడీ ఇస్తుంది. బ్యాంకురుణం రూపంలో 3 వేలు, వాటాధనం కింద 250 రూపాయలు.. మొత్తం 3,250 రూపాయల భారం లబ్ధిదారుడు భరించాలి. అంటే.. ఇంటి నిర్మాణ ఖర్చులో 54 శాతం లబ్ధిదారుడు భరిస్తే, ప్రభుత్వం భరించింది కేవలం 46 శాతం.

రానురాను లబ్ధిదారుడి మీద భారం పెరుగుతూ పోయింది. 2004 సంవత్సరంలో యూనిట్ కాస్ట్ 22,500 రూపాయలు. ఇందులో ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ 7 వేల రూపాయలు. లబ్ధిదారుడు భరించింది 15,500 రూపాయలు. అంటే.. లబ్ధిదారుడు భరించింది 68.8 శాతం కాగా, ప్రభుత్వం భరించింది కేవలం 31.2 శాతం. 2014లో నిర్ణయించిన యూనిట్ కాస్ట్ 70 వేల రూపాయలు. దీంట్లో ప్రభుత్వ సబ్సిడీ 20,500 రూపాయలు. లబ్ధిదారుడు భరించింది 49,500 రూపాయలు. అంటే... లబ్ధిదారుడి మీద పడిన భారం 70.7 శాతమయితే, ప్రభుత్వం భరించింది కేవలం 29.3 శాతం. ఇక ఎస్సీలకు లక్ష రూపాయలతో, ఎస్టీలకు లక్షా 5 వేల రూపాయలతో ఇండ్లు కట్టించామని గత ప్రభుత్వం గొప్పగా చెప్పుకున్నది. కానీ ఎస్సీ, ఎస్టీల విషయంలో కూడా ఇదే విధంగా ఎక్కువ భారం లబ్ధిదారులమీదే పడింది. ఎస్సీల విషయంలో ఇంటికి లక్ష రూపాయల యూనిట్ కాస్ట్ అయితే, అందులో ప్రభుత్వం భరించింది కేవలం 20,500 మాత్రమే. మిగతా 79,500 రూపాయల భారం లబ్ధిదారుడి మీదే పడింది. అంటే ఎస్సీ లబ్ధిదారులు 79.5 శాతం భరిస్తే, ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ కేవలం 20.5 శాతం మాత్రమే. ఎస్టీల విషయంలోనూ ఇదే విధానం అమలయింది. లక్షా ఐదు వేల యూనిట్ కాస్టులో లబ్ధిదారుడి మీద వేసిన భారం 84,500 రూపాయలయితే, ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ 20,500 రూపాయలు, అంటే 80.47 శాతం భారం ఎస్టీ లబ్ధిదారుడి మీద పడితే, ప్రభుత్వం పంచుకున్న భారం కేవలం 19.53 శాతం. 1983 నుంచి 2014 వరకు గ్రామీణ ప్రాంతంలో బలహీనవర్గాల ప్రజలు తమ ఇంటి కోసం అయిన ఖర్చులో 72 శాతం తామే భరిస్తే, సబ్సిడీ రూపంలో ప్రభుత్వం ఇచ్చింది కేవలం 28 శాతం. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఇట్లుంటే, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులపై పడిన భారం మరింత ఎక్కువ. 1983 నుంచి 2014 వరకు పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులపై పడిన భారం 90 శాతం కాగా, ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ 10 శాతం మాత్రమే. మొత్తం మీద చూస్తే ప్రజలే ఎక్కువ భారం మోసి ఇండ్లు కట్టుకుంటే ప్రభుత్వాలు కట్టిస్తున్నట్లు ప్రచారం జరిగింది.

12.20 ప. ఈ విషయం అర్థం చేసుకోలేకపోయిన పేదలు ప్రభుత్వం తమకు ఇల్లు కట్టిస్తుందనే ఆశతో ముందుకొచ్చారు. ఎక్కువ భారం వారే మోసి, అప్పుల ఊబిలో కూరుకుపోయారు. అసలుకు మిత్తి కూడా తోడై మోయలేని భారంతో పేదలు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. బ్యాంకు రుణాలు వసూలు చేయడం కోసం ప్రభుత్వాధికారులు వారి ఇంటి దర్వాజలను ఊడదీసుకుపోవడం, అధికారులు వస్తున్నారంటేనే ప్రజలు ఇండ్లకు తాళాలు వేసి వెళ్లిపోవడం లాంటి సంఘటనలెన్నో మనమంతా చూశామనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. గృహ నిర్మాణ పథకం పేదలకు నిలువనీడ కల్పించాల్సింది పోయి, వారిని రుణగ్రస్తులను చేసి, అవమానాల పాలు చేసే పథకంగా మారింది.

ఇటువంటి కష్టం ఇకమీద పేద ప్రజలకు కలుగకూడదనే మా ప్రభుత్వం నిర్ణయించుకుంది. రెండు బెడ్ రూముల ఇండ్ల నిర్మాణంలో ఒక్క పైసా భారం కూడా పేదలపై వేయకుండా వంద శాతం ప్రభుత్వ ఖర్చుతోనే ఇంటిని నిర్మించి ఇస్తున్నాం.

ఈ సందర్భంలో సభ గమనించాల్సిన మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ పథకం అవినీతిపరుల పాలైతే మునుపటికన్నా ఎక్కువ మొత్తం ప్రజాధనం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది.

అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ మొత్తం ప్రక్రియలో ఎన్నో సంస్కరణలు చేపట్టింది. అవినీతికి అవకాశం లేకుండా కట్టుదిట్టమైన నిబంధనలు రూపొందించింది. ఎంపిక పూర్తి పారదర్శకంగా జరిగేలా విధివిధానాలు రూపొందించాం. ఇదివరకటి మాదిరిగా ఇంఛార్జి మంత్రి కోటా, ఎమ్మెల్యే కోటా అనే కోటా పద్ధతిని రద్దు చేశాం. దీని ద్వారా రాజకీయ జోక్యాన్ని సమూలంగా నివారించాం. ఆయా నియోజకవర్గాల్లోని గ్రామాలను ఎమ్మెల్యే ఎంపిక చేస్తే, గ్రామాల్లోని లబ్ధిదారులను కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా అధికార యంత్రాంగం నిర్ణయిస్తున్నది. మొదట దరఖాస్తులు స్వీకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, ఆ తర్వాత గ్రామసభలో ప్రజల మధ్య చర్చించి, ప్రజల ఆమోదంతోనే లబ్ధిదారులను ఎంపిక చేసే పద్ధతిని పాటిస్తున్నాం. గ్రామానికి మంజూరు చేసిన ఇండ్ల సంఖ్యకన్నా ఎక్కువ దరఖాస్తులు వచ్చినప్పుడు లాటరీ పద్ధతిని అనుసరిస్తున్నాం.

ఇండ్ల నిర్మాణం తగిన నాణ్యతా ప్రమాణాలతో జరగాలి ప్రభుత్వం ఆశించిన ఆదర్శం నెరవేరాలి. ఇందుకోసం నిర్మాణ సామర్థ్యం, అనుభవం ఉన్న ఇంజనీరింగ్ విభాగాలకు ఇండ్ల నిర్మాణాన్ని అప్పగించాలని కలెక్టర్లను కోరాము. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలకోసం అవసరమైన స్థలాలను కలెక్టర్లు ఇప్పటికే ఎంపిక చేశారు. మొత్తం 2 లక్షల 60 వేల ఇండ్లు మంజూరు చేశాము. టెండర్ల ప్రక్రియ కొనసాగుతున్నది. 14,224 ఇండ్లకు టెండర్లు ఖరారయ్యాయి. 1,217 ఇండ్ల నిర్మాణం పూర్తయింది. ప్రజలు నివాసం ఉంటున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రస్తుతం 9,588 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి. ఇక్కడొక వాస్తవం సభ ముందు పెట్టదలుచుకున్నాను.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల టెండర్లు వేయడానికి కాంట్రాక్టర్లు వెనకడుగు వేస్తున్నారు. దీనికి రెండు కారణాలున్నాయి. ఒకటి. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, నీటిపారుదల ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం లాంటి పనులు ఉధృతంగా జరుగుతున్నాయి. రాష్ట్రంలోని ఎక్కువ వర్కింగ్ ఏజన్సీలు ఈ పనుల్లోనే ఉన్నాయి. రెండో కారణం. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో ఎక్కువ లాభం ఉండే అవకాశం లేదని కాంట్రాక్టర్లు వెనుకబడుగు వేస్తున్నారు.

అయినా, ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు ప్రారంభించింది. ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలిస్తున్నాం. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి కావాల్సిన ఇసుకను ఉచితంగా అందిస్తున్నాం. మార్కెట్ ధరతో సంబంధం లేకుండా సిమెంటును 230 రూపాయల ధరకే ఇచ్చేటట్లు 31 కంపెనీలతో ఎం ఓయు చేసుకున్నాం. అనుకున్న ప్రకారం ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ఈ ప్రభుత్వం ఉన్నది. ఆత్మ గౌరవం నిలబెట్టుకునేందుకు సాధించుకున్న స్వరాష్ట్రంలో, పేద ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా నివాసగృహాలను నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో ఉన్నదని సవినయంగా సభకు తెలియచేస్తున్నాను.

శ్రీమతి డి.కె.అరుణ (గద్వాల్): అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు డబల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి చేస్తున్నటువంటి ప్రయత్నంలో భాగంగా ఈరోజు డబల్ బెడ్‌రూం ఇండ్లకు ప్రభుత్వం హామీనిచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా ప్రారంభ దశలోనే ఉన్న విషయంపైన మాట్లాడటానికి నాకు అవకాశమిచ్చిన మీకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధికార పార్టీ సభ్యులకు మొదటగా నేనొక మనవి చేయదల్చుకున్నాను. నేను రాజకీయాల కోసమో, రాజకీయ నేరాల కోసమో మాట్లాడటం లేదు. కొన్ని వాస్తవాలను మనం మాట్లాడుకుంటేనే వాటికి పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నాను. ఎక్కడ లోపం ఉన్నది, ఎక్కడ తప్పు జరుగుతున్నదనే విషయాలను తెలుసుకోవడంలోనే మనకు పరిష్కారం దొరుకుతుంది. డబల్ బెడ్‌రూం ఇండ్ల విషయంలో అనుకున్నంత వేగంగా ముందుకు పోవడం లేదని, కాంట్రాక్టర్లు రావడం లేదనే విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రిగారే చెప్పారు, ఇది వాస్తవం కూడా. డబల్ బెడ్‌రూం ఇండ్ల విషయంలో ప్రభుత్వం చెప్పిన విషయాలే కాకుండా ఇంకా చాలా సమస్యలున్నాయి. నాతోబాటు మిగతా సభ్యులు కూడా ఈ అంశంపై మాట్లాడేటప్పుడు వారివారి అభిప్రాయాలను ప్రభుత్వం ముందుకు తీసుకొస్తారు. తప్పకుండా అధికారపక్ష సభ్యులు సహనంతో వినాలని నేను కోరుతున్నాను. ఎందుకంటే విమర్శ చేయగానే అధికార పక్షం నుంచి ప్రతివిమర్శ చేస్తూ మాట్లాడకుండా అడ్డుపడకుండా ఓపికగా వినాలని కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారు తరచూ నన్ను సోదరీ అని సంభోదిస్తారు. నిజంగానే ఇవ్వాళ నేను ఒక సోదరిగానే మాట్లాడదల్చుకున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లకంటే కేసీఆర్ గారు ఇచ్చే డబల్ బెడ్‌రూం ఇండ్లు ఎంతో బాగుంటాయని టీఆర్ఎస్ పార్టీకి అక్కలు, చెల్లెల్లు ఓట్లేసి గెలిపించిన వారి తరఫున నేను మాట్లాడుతున్నాను. జి.హెచ్.ఎం.సి ఎన్నికలలో టీ.ఆర్.ఎస్. పార్టీకి ఓట్లు కురిపించిన డబల్ బెడ్‌రూం ఇండ్ల పథకం ముందుకు సాగనందున జి.హెచ్.ఎం.సి పరిధిలోని పేద ప్రజలు, మహిళల ఆశలు ఆవిరయ్యే విధంగా ఉన్నందున వారి పక్షాన నేను మాట్లాడుతున్నాను. ఈ సభలో ముఖ్యమంత్రి గారు గానీ, మంత్రులు గానీ మాట్లాడినప్పుడు ఒకటే విషయం చెబుతుంటారు. మనది కొత్త రాష్ట్రం, మొదటిసారేమో పసిగుడ్డు ఇంకా కళ్లు తెరవలేదన్నారు. ఆ తరువాత ఇప్పుడే పాకుతున్నామన్నారు. ఇప్పుడేమో ఇప్పుడే నడక నేర్చుకుంటున్నామంటున్నారు. మనది కొత్త రాష్ట్రం కాబట్టి బలమైన పునాదులు వేసుకోవాలని నేను కూడా ఒప్పుకుంటున్నాను. దానికి నా మద్ధతు కూడా పూర్తిగా తెలుపుతున్నాను. ఆరు దశాబ్దాలపాటు తెలంగాణ రాష్ట్రం వివక్షకు గురైందనే విషయాన్ని మనందరం ఏకీభవించాల్సిందే. అందుకే మనం తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నాం. తెలంగాణ రాష్ట్రం కావాలని కోరుకొని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి (మైకు లేకుండా): తెచ్చుకున్నాం కాదు. తెచ్చాం అని చెప్పాలి.

శ్రీమతి డి.కె. అరుణ : మా సహకారం లేకపోతే మీరు ఎక్కడున్నారు? దయచేసి హోం మంత్రి గారు ఇలాంటి కామెంట్లు మధ్యలో చేయొద్దు. హోం మంత్రి గారు మా తండ్రి సమానులు. మా తండ్రి గారూ వారు చాలా దగ్గరి స్నేహితులు. మధ్యలో నన్ను ఇబ్బంది పెడితే ఎలా? ప్రత్యేక రాష్ట్రం విషయం గురించి హరీష్‌రావు గారికి, ఈటెల రాజేందర్ గారికి మేమందరం మద్ధతు తెలుపకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేదే కాదు. మేం తెలంగాణ రాష్ట్రం కోసం మా అధిష్టానాన్ని ఒప్పించాం. మా సోనియమ్మ గారు తెలంగాణ రాష్ట్రాన్ని

ఇచ్చారు. ఈ విషయంలో చర్చ అవసరం లేదు. ఎందుకంటే స్వయంగా ముఖ్యమంత్రిగారే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీగారేనని, తెలంగాణ ప్రజలు సోనియా గాంధీ గారికి ఎప్పటికీ రుణపడి ఉంటారని సభలో ప్రకటించారు. ఇందులో తేడా ఉండాల్సిన అవసరం లేదు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చినందుకు ముఖ్యమంత్రిగారు కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీ గారికి ధన్యవాదాలు తెలిపి ఫోటోలు కూడా దిగొచ్చారు. తెలంగాణ ప్రజలు వివక్షకు గురవుతున్నారు కాబట్టి రాష్ట్రం ఏర్పడితే పేదప్రజలకు మేలు జరుగుతుందని, పేద ప్రజలకు అన్ని రకాలుగా న్యాయం జరగాలంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైతేనే అభివృద్ధి చెందుతుందనే ఆలోచనతోనే సోనియాగాంధీ గారు కూడా తెలంగాణ ఇవ్వడం జరిగింది.

**12.30 ম.** తెలంగాణ వివక్షతకు గురౌతుందనే విషయాన్ని, ఆరు దశాబ్దాల వివక్షత గురించి, 1974వ సంవత్సరం నుంచి ఇళ్ల గురించి ముఖ్యమంత్రి గారు చెప్పారు.

(అంతరాయం)

ఆరు దశాబ్దాల వివక్షత గురించి అందరికి ఏకాభిప్రాయం ఉన్నట్లే. అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నా, తెలుగు దేశం పార్టీ ఉన్నా వివక్ష కొనసాగిందనేది వాస్తవం. తెలంగాణ నాయకులు ఆ రోజు మంత్రులుగా ఉండి కూడా తెలంగాణకు ఏమి చేయలేదనేది వాస్తవం. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న మేమే కాదు, చంద్ర బాబు నాయుడి గారి మంత్రి వర్గంలోని కెసిఆర్ గారు కానీ, అప్పుడు టి.డి.పి.లో ఉండి ఇప్పుడు టి.ఆర్.ఎస్.లో మంత్రులుగా ఉన్నవారు కాని, ఆరోజ అందరూ అదే పరిస్థితిని అనుభవించారు.

(అంతరాయం)

మేమందరం కాంగ్రెస్ పార్టీలో నమ్మకంగా ఉండి అధిష్టానాన్ని ఒప్పించి తెలంగాణను తీసుకు వచ్చాము. కేసిఆర్ గార్కి చంద్రబాబుపై నమ్మకం లేకపోవడం వల్ల బయటకు వచ్చి ఉద్యమం చేసి..

మిస్టర్ స్పీకర్: టైమ్ అయిపోతోంది. మరలా బెల్ కొడితే టైమ్ ఇవ్వడం లేదంటారు.

శ్రీమతి డి.కె. అరుణ: అధ్యక్షా, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మంచి జరగాలి, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి జరగాలి, పేదల జీవన ప్రమాణాలు మెరుగు పడాలి. ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా, ఏకాభిప్రాయంతో ముందుకు కదలాలి. ఆ అంశాల్లో డబుల్ బెడ్ రూమ్ ఒకటి. పెద్ద ఎత్తున ప్రజలు ఆశగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారు. ఎమ్మెల్యేగా ఉన్న మనమైనా, ప్రజాస్వామ్యంలోని రాజకీయ పార్టీలైనా ఎల్లప్పుడు ప్రజల మద్ధతు సంపాదించాలని విధానాలను రూపొందించుకుంటాము. ఏ పార్టీ కానీ, ఏ ఎమ్మెల్యే కానీ కావాలని ప్రజా వ్యతిరేక విధానాలను చేపట్టరు. తీసుకున్న కార్యక్రమాల అమలుపై ప్రజల నమ్మకం నిలబడేది లేనిది ఆధార పడి ఉంటుంది.

ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలు ఇప్పటివరకు అమలుకు నోచుకోనందునే, తెలంగాణ ఇచ్చినా కూడా ప్రజలందరూ వారిని గెలిపించారు. ఇప్పుడున్న వారికైనా మెరుగైన జీవన ప్రమాణం ఉంటుందని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వస్తాయని టి.ఆర్.ఎస్. పార్టీని గెలిపించారు. ఈ రోజు ఆ ఆశ నిరాశై డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకోసం బీద ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ రోజు టి.ఆర్.ఎస్. ప్రభుత్వం ఇండ్లను కట్టకూడదని, విఫలం కావాలని నేను కోరుకోవడం లేదు. పార్టీ ఏదైనప్పటికి ప్రభుత్వంలో ఉన్న మనము ఖచ్చితంగా ప్రజలకు మేలు చేయాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగానే మనము ఈ 5 సంవత్సరాలు పనిచేస్తాము. ఈ ప్రభుత్వ కాలంలో నేను ఎమ్మెల్యేగా ఉండి ఇప్పటి వరకు ఒక ఇంటిని కూడా కట్టించలేదు. మిగతా ఎమ్మెల్యేలు ఎవరైన ఆ విధంగా ఇళ్లను కట్టించి తృప్తి చెందారా అనే విషయాన్ని తెలియజేయాలని కోరుకుంటున్నాను.

ముఖ్యమంత్రి గారి నియోజకవర్గంలో మొన్న కొన్ని ఇండ్లకు గృహ ప్రవేశం చేశారు. ఆ విషయాన్ని కూడా మాట్లాడుతాను. ఈ ఇండ్లు కట్టించలేకపోతే ప్రజల్లో నిరాశ వస్తుంది. గత సంవత్సరం ప్రతి నియోజకవర్గానికి 400 ఇండ్లను మంజూరు చేసినప్పటికి ఇప్పటివరకు ఒక అడుగు కూడా ముందు పడలేదు. లబ్ధిదారులను ఎంపిక చేసి, ఆయా గ్రామాల్లోనే స్థలాలను ఎంపిక చేసినప్పటికి ఆ దిశగా ఒక అడుగు ముందుకు పడలేదు. టి.ఆర్.ఎస్. పార్టీ ఈ రోజు అక్కడ ఉండవచ్చు, మేము ఇక్కడ ఉండవచ్చు. రేపు మేము అక్కడ ఉంటాము, వాళ్లిక్కడ ఉండవచ్చు.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

మధ్యలో ఈ విధంగా కామెంట్ చేయకుండా ఇక్కడ కూడా షీటీమ్స్ అవసరము, హోం మంత్రి గారు ఇంతకు ముందు షీటీమ్స్ గురించి చాలా చక్కగా చెప్పారు. ఇక్కడ మహిళాసభ్యురాళ్లు కొంతమందే ఉన్నప్పటికి వారు మహిళ సభ్యురాలికి కాకుండా వారికే సపోర్ట్ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: అరుణ గారు టైమ్ అయిపోతోంది. ప్లీజ్ కంక్లూడ్.

శ్రీమతి డి.కె. అరుణ: ఇప్పటికే రెండున్నర సంవత్సరాల కాలం అయింది. పేద ప్రజల ఆశలు కూడా ఆవిరైపోతున్న పరిస్థితి కనబడుతోంది. మన అధికారం, పదవులు ముఖ్యం కాదు, పేద ప్రజల బ్రతుకులు ముఖ్యం. ప్రజాస్వామ్యం, ప్రభుత్వం పట్ల వారికి నమ్మకాన్ని నిలబెట్టడం ముఖ్యం. మీరిచ్చిన ఎన్నికల హామీల ప్రకారం తొందరగా ఇండ్లను నిర్మించాలని కోరుతున్నాము. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇందిరమ్మ ఇళ్లను చేపట్టాము. ఆ ఇళ్ల నిర్మాణంలో ఫస్ట్ ఫేజ్, సెకండ్ ఫేజ్‌గా గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి సాచ్యురేషన్ మోడ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు చాలా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. ప్రతి బీదవాడు నేను ఇల్లుని నిర్మించుకునే అవకాశం వచ్చిందని, సంతోషంగా ఇల్లు కట్టుకునే అవకాశాన్ని వారికి కాంగ్రెస్ పార్టీ ఆనాడు కల్పించింది. పెద్ద ఎత్తున పేదలు ఇళ్లను నిర్మించుకున్నారు. ఆ లక్షలాది మంది కట్టుకున్న ఇళ్ల విషయంలో అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. అవినీతి జరిగిన సమయంలో విచారణ చేసి బాధితులపై చర్యలు తీసుకున్న విషయాన్ని కూడా ముఖ్యమంత్రి గారు తెలియజేశారు.

మా ప్రభుత్వం అవినీతిపరులను క్షమించలేదు, శిక్షించింది. అక్రమాలు చేసిన రాజకీయ నాయకులపై, అధికారులపై చర్యలు తీసుకున్నామని స్వయంగా సి.ఎమ్. గారే మాకు సర్టిఫికేట్ కూడా ఇచ్చారు. ముఖ్యమంత్రి గారు ఆ విషయంలో సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ జరుగుతోందని చెబుతున్నారు. సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ వేయిస్తామని, అవినీతిపరులను జైళ్లకు పంపిస్తే జైళ్లు చాలవని ముఖ్యమంత్రి గారు మొదటి శాసన సభలో చెప్పారు. రెండున్నర సంవత్సరాల కాలంలో ఎంక్వైరీ ఏమి చేశారని, చర్యలెందుకు చేపట్టడం లేదని అడుగుతున్నాను. ఈ ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లించకుండా ఆపేయడానికే సి.బి.సి.ఐ.డి. ఎంక్వైరీ అనే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నాను.

(బెల్)

నాకు నలభై నిమిషాల సమయం కావాలి. అవినీతి జరిగిందనే సాకు చూపించి, ఆ ఇందిరమ్మ ఇండ్లన్ని వృధా, అసలు ఆ ఇండ్లే కట్టలేదు. కుటుంబాల కంటే, జనాభ కంటే ఇండ్లే ఎక్కువ కట్టారనే మాట సమంజసం కాదని తెలియజేస్తున్నాను. మంత్రి గారు రిపోర్ట్ బయటపెడితే బాగుంటుంది. ఆయా నియోజవర్గాల ఎమ్మెల్యేలు గతంలో ఇక్కడ ఉన్నవారు ఈ సారి అటు ఉన్నారు.

12.40 ప.

అప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా, టి.డి.పి. పార్టీలో ఉన్నారా లేక టి.ఆర్.ఎస్. పార్టీలో ఉన్నారా అన్నది కాదు. ఇప్పుడు ఎవరెవరు ఉన్నారనే విషయం ప్రభుత్వమే ముందు పెట్టాలి. ఇందిరమ్మ ఇళ్లన్నీ అవినీతే అని మాట్లాడుతున్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ రావు గారు కూడా ఎమ్.ఎల్.ఏ.గా ప్రాతినిధ్యం వహించినప్పుడు వారి నియోజక వర్గంలో కూడా ఇందిరమ్మ ఇళ్లు కట్టించారు. హుజూరాబాదులో గాని, రాజేందర్‌గారి నియోజక వర్గంలో గాని, కే.టి.అర్. నియోజక వర్గం సిరిసిల్లలో గాని, కొండా సురేఖ గారు ఈ విధంగా ఇంకా చాలా మంది ఎమ్.ఎల్.ఏ.ల నియోజక వర్గాల్లో చాలా పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరిగాయి. అవన్నీ అవినీతి మయమేనా అని అడుగుతున్నాను. అక్కడ ప్రజలకు ఇళ్ల నిర్మాణాలు జరగనేలేదా అని ప్రశ్నిస్తున్నాను. ఆనాడు ఎమ్.ఎల్.ఏ.లుగా ఉన్న ప్రతి ఒక్కరి నియోజక వర్గంలోనూ ఇళ్లు కట్టలేదా, ఆనాడు ఇందిరమ్మ ఇళ్ల ప్రోగ్రామ్ చాలా సక్సస్‌ఫుల్‌గా జరిగింది. అవినీతి జరిగి ఉండవచ్చు. అప్పుడు ఉన్న ప్రభుత్వం అవినీతి మీద ఎంక్వైరీ చేసి యాక్షన్ కూడా తీసుకోవడం జరిగింది. ప్రభుత్వం ఎవరిదైనా పథకాలు ప్రజలకు చేరవేసి మంచి పేరు తెచ్చుకోవాలని ప్రతి ఎమ్.ఎల్.ఏ.కి ఉంటుంది. మా ప్రభుత్వంలో మంచి పదవులు చేపట్టి ఈరోజు మీ పార్టీలో మరోసారి ఎమ్.ఎల్.ఏ.గా గెలిచిన వారు ఉన్నారు. బాగా పని చేస్తేనే ప్రజలకు సేవలందించే మంచి నాయకులని గుర్తింపు పొందుతాము. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 2006 నుండి 2014 వరకు జరిగిన ఇళ్ల నిర్మాణంలో మొత్తం 32,94,867 ఇళ్లు శాంక్షన్ అయితే 19,23,517 ఇళ్లు పూర్తి అయ్యాయి. అందులో 9,28,659 ఇళ్లు నాన్ స్టార్టెడ్‌గా ఉన్నాయి. వివిధ దశల్లో ఉన్న ఇళ్లు 4,50,691 ఉంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 2014 ఏప్రిల్ తరువాత నిర్మాణంలో ఉన్న ఇళ్ల సంఖ్య 4,94,322. జిల్లాల వారీగా కలెక్టర్లు వెరిఫికేషన్ చేసిన తరువాత అర్హులైన గృహాలు మొత్తం 4,60,000 ఉన్నాయని తేలింది. 30 నెలల కాలంలో బిల్లులు చెల్లించనటువంటి మొత్తం గృహాల సంఖ్య 14,309 మాత్రమే. మిగతా ఇళ్లన్నింటికీ రచ్చబండలో వెరిఫికేషన్ పూర్తై, మంజూరయ్యాయి. ఆనాడు మార్చి 31 నాటికి ఇళ్లు కట్టుకున్నప్పటికీ బిల్లులు రాకుండా ఉన్న వారందరికీ ఒక్క రూపాయి బిల్లు కూడా రాలేదు. బిలో బేస్‌మెంట్ లెవెల్ కానివ్వండి, బేస్‌మెంట్ లెవెల్ కానివ్వండి, రూఫ్ లెవెల్ కానివ్వండి వివిధ దశల్లో ఉన్న వారికి కొంత మందికి మాత్రమే బిల్లులు వచ్చాయి. 31 మార్చిలోపు ఇళ్లు కట్టుకున్నప్పటికీ ఏప్రెల్ ఒకటి తరువాత ఒక్క రూపాయి కూడా డ్రా

చేయని పరిస్థితి ఉంది. ఈనాడు హౌసింగ్ డిపార్ట్‌మెంట్ మొత్తం మూతవేసిన పరిస్థితి ఏర్పడింది. లబ్ధిదారులు ఎక్కడికిపోయి ఎవరిని అడగాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఇందిరమ్మ ఇళ్ల బిల్లులన్నీ చెల్లించాలని కోరుతున్నాము. ప్రభుత్వం కొంత డబ్బు చెల్లిస్తే ప్రజలు కొంత డబ్బు వేసుకుని కట్టుకుని అప్పుల పాలైయ్యారని ముఖ్యమంత్రిగారే స్వయంగా చెబుతున్నారు. అప్పులపాలైన వారిని అలానే వదిలేస్తామా? వారు కట్టుకున్న ఇళ్ల తాలూకు బిల్లులు చెల్లించాల్సిన బాధ్యత మనపైనా ఉందా లేదా, ప్రభుత్వాలు మారితే బాధ్యత నుండి తప్పించుకుంటారా? ఇందిరమ్మ ఇళ్లు కట్టుకుని బిల్లులు రాకుండా ఉన్న వారికి ఇళ్ల బిల్లులు చెల్లించాలని నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అగ్గిపెట్టెల లాంటి ఇళ్లు కట్టారని, ఇంటికి బిడ్డ గాని అల్లుడు గాని వచ్చినా ఉండడానికి ఇంకొక రూము లేదని, ఒకమేకను గాని, గొర్రెను గాని కట్టుకుందామంటే స్థలం లేదని, కాలు చాపుకుంటే గోడలు తగులుతాయని ఈ విధంగా అనేక విధాలుగా అన్నారు. ఆ ఇందిరమ్మ ఇళ్లకు ఇంకొక రూము కట్టిస్తామని, డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తామని ఇప్పటి ప్రభుత్వం చెప్పింది. ఆ ఇందిరమ్మ ఇళ్లకు ఇంకొక రూము కట్టిస్తారని, ఆర్థిక స్థోమత లేక ఇళ్లు కట్టుకోని వాళ్లు డబుల్ బెడ్‌రూం ఇల్లు వస్తుందనే ఆశతో ఎదురు చూస్తున్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ముఖ్యమంత్రి గారి నియోజక వర్గంలో మాత్రమే కట్టుకుంటే ఎలా? ఆంధ్ర పాలకులు ముఖ్యమంత్రులు అయిన వారు వారి నియోజక వర్గాలకు, వారి జిల్లాలకే కోట్ల రూపాయలు తరలించుకుని పోతున్నారని గతంలో అన్నాము. మరి ఈరోజు ఏమి జరుగుతోంది. ఒక ప్రక్క ముఖ్యమంత్రి గారు, ఒక ప్రక్క ఇరిగేషన్ శాఖా మంత్రి గారు, ఒక ప్రక్క కేటీఆర్ గారు వారి వారి నియోజకవర్గాలకే అభివృద్ధి అంతా తీసుకుపోయే పరిస్థితి ఉంటే మా ఎమ్.ఎల్.ఏ.ల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నాను. మా నియోజక వర్గాల్లో అభివృద్ధి జరగవద్దా, రెండు బెడ్‌రూం ఇళ్లు కట్టొద్దా, మా గ్రామాల్లో ఉన్న పేద వారు రెండు బెడ్‌రూం ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారు.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, గౌరవనీయులు అరుణ గారు ఏ ప్రభుత్వ హయాంలో ఉన్నారో ఒక్కసారి చూసుకుని మాట్లాడాలి. ఈరోజు టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వచ్చిన తరువాతనే పార్టీలకు అతీతంగా అన్ని నియోజక వర్గాలకు చేసిన ఘనత టి.ఆర్.ఎస్. ప్రభుత్వానిది, మా ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది. ఈ రాష్ట్రంలో ఏ పార్టీ అయినా, ఏ ఎమ్.ఎల్.ఏ. అయినా ప్రతి మండలానికి మిషన్ కాకతీయ ద్వారా 20శాతం చెరువులు ఇచ్చాము. రాష్ట్రంలోని ఏ పార్టీ ఎమ్.ఎల్.ఏ. ఉన్నారని చూడకుండా ప్రతి మండలానికి డబుల్ రోడ్లు వేసిన ఘనత టి.ఆర్.ఎస్. ప్రభుత్వానిది. ప్రతి గ్రామానికి కొత్త రోడ్ల విషయంలో రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో, అన్ని గ్రామాలకు రోడ్లు వేసిన ఘనత టి.ఆర్.ఎస్. ప్రభుత్వానిది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉన్నప్పుడు ఒక్క బిటి రెన్యువల్ కోసం పది సార్లు తిరగాల్సి వచ్చేది. మా ముఖ్యమంత్రి గారు ఈ తెలంగాణను బంగారు తెలంగాణగా రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాలు, అన్ని మండలాలు, అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలనే కృత నిశ్చయంతో ముందుకు పోతున్న ప్రభుత్వం టి.ఆర్.ఎస్. ప్రభుత్వం.

శ్రీమతి డి.కె.అరుణ : అధ్యక్షా, గతంలో హరీష్ రావు గారు అధికార పార్టీలో లేరు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు సిద్ధిపేటలో అభివృద్ధి ఎవరు చేశారు? అక్కడ జరిగిన ప్రతి ఒక్క అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ చేసింది కాదా? హరీష్‌రావు గారి నియోజక వర్గాన్ని మేమేమీ పక్కన పెట్టలేదే. మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, ఇండస్ట్రీలు, రోడ్లు, ఇళ్లు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, మల్లన్న సాగర్ అన్నీ అక్కడే అంటే ఎలా? ముఖ్యమంత్రి గారు ఎర్రవెల్లి గురించి ఘంటాపథంగా చెప్పుకుంటున్నారు. హరీష్‌రావు గారేమో గుట్టు చప్పుడు కాకుండా 2000 ఇళ్లు కట్టుకుంటున్నారు.

**12.50 మ.** అధ్యక్షా, మేము ఎమ్.ఎల్.ఏ.లు కాదా, మేము ఇళ్లు కట్టించాలి కదా, మా వద్ద ఉన్న ప్రజలు ఆంధ్రా ప్రజలా? తెలంగాణా వాళ్లు కాదా? సి.ఎమ్ గారు, సి.ఎమ్ గారి అల్లుడికేనా ఇళ్లు నిర్మించే పథకం. నేను కూడా సి.ఎమ్.గారికి కూతురు, సోదరి లాంటి ఆమెను, మా నియోజక వర్గంలో ఎందుకు ఇళ్లు నిర్మించడం లేదు.

మిస్టర్ స్పీకర్: రెండు నిమిషాల్లో కంక్లూడ్ చేయండి.

(అంతరాయం)

(టి.ఆర్.ఎస్. సభ్యులు రన్నింగ్ కామెంట్రీని చేస్తున్నారు)

శ్రీమతి డి.కె.అరుణ: అధ్యక్షా, నేను మీ ప్రభుత్వాన్ని విమర్శించడం లేదు. సబ్జెక్టు నుంచి డీవియేట్ కావడం లేదు. మా వద్ద సబ్జెక్టు ఏముంది, మీ వద్దే సబ్జెక్టు ఉంది. కనుకనే మరొకరికి మైకు ఇవ్వకుండా ,గంటలు, గంటలు మైకుల ముందు వాయిస్తున్నారు. కనుకనే సబ్జెక్టులను పూర్తి చేయమని చెబుతున్నాము. సైడ్ కామెంట్స్‌ను దయచేసి బంద్ చేయించండి అధ్యక్షా. కనుకనే హోం మంత్రి గారికి షీటీమ్స్‌ని సభలో ఏర్పాటు చేయమని చెప్పాను.

(సభలో నవ్వులు)

ముఖ్యమంత్రిగారు గతంలో నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లలో చాలా పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. ఎర్రవెల్లిలో, నర్సన్నపేటలో 200 కుటుంబాలుంటే, పాత ఇళ్లను కూలగొట్టి 200 నూతన ఇళ్లను ఇచ్చారు. ఎర్రవెల్లిలో 489 కుటుంబాలుంటే, 580 ఇళ్లు నిర్మిస్తారని ప్రభుత్వం వాగ్దానం చేసి, నేటికి 320 ఇళ్లను ప్రారంభించారని తెలియజేస్తున్నాను. నర్సన్నపేటలో 129, ఎర్రవెల్లిలో 339 ప్రారంభం చేశారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. ఎందుకంటే, ఇళ్ల నిర్మాణాల గురించి శాసనసభలో చర్చ వస్తే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశామని చెప్పేందుకు ఆదరా, బాదరాగా వీటిని ప్రారంభోత్సవం చేసి గృహ ప్రవేశం చేశారని తెలియజేస్తున్నాను. అక్కడ నివసిస్తున్న ప్రతి ఒక్కరికి ముఖ్య మంత్రి గారు ఇళ్లు నిర్మించారు. ఇదే విధంగా మా నియోజకవర్గంలో గ్రామ, గ్రామనా, పడిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇళ్లు, చిన్నగా ఉన్న ఇళ్లను, కూలగొట్టి కొత్త ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాను. గతంలోని ఇందిరమ్మ ఇళ్లకు ఒక బెడ్ రూమ్ ఉంది, కనుక వాటికి మరొక బెడ్ రూమ్‌ని నిర్మించి, ముఖ్య మంత్రి గారు ఇచ్చిన మాటకు కట్టుబడాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: 2 నిమిషాల్లో కంక్లూడ్ చేయండి.

శ్రీమతి డి.కె.అరుణ: అధ్యక్షా, గజ్వేల్ దినపత్రికలో ఎర్రవెల్లి, నర్సన్నపేటలో కుటుంబానికి రెండు మూడు ఇళ్లను నిర్మిస్తున్నారని, అంటే, కుటుంబంలో అన్నాదమ్ముడు, వేరు కాపురాలు పెట్టినవారికి, పన్నెండు ఏళ్ల వయసు ఉన్న వారికి, ఊరిలో నివసించని వారికి ఇళ్ల నిర్మాణాలు అని దినపత్రిలో ప్రచురించారని తెలియజేస్తున్నాను. ఇటువంటి విషయాలపై ముఖ్యమంత్రిగారు దృష్టి సారించాలని కోరుతున్నాను. గతంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను తక్కువ ఖర్చుతో నిర్మించామని, పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం అయ్యాయని, అవినీతి జరిగిందని ప్రభుత్వం చెబుతున్నది. కనుక ప్రస్తుతం 5లక్షల,4వేల రూపాయలతో ఒక ఇంటి నిర్మాణం చేపడుతున్న ఇళ్లలో అవినీతిని అరికట్టవలసిన అవసరం ఉంది. ఎర్రవెల్లి, నర్సంపేటలో నిర్మించిన ఇంటి ఖరీదు ఎంత? ఒక ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు ఎంత? ఆ గ్రామానికి ఖర్చు పెట్టిన విధంగా అన్ని గ్రామాలకు ఖర్చు పెడతారా? కేవలం ఈ ఖర్చులు ఎర్రవెల్లి, నర్సన్నపేటకే పరిమితమా? అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతులు, చెరువులను సరిచేస్తారా? కేవలం ముఖ్యమంత్రి గారి నియోజక వర్గానికి మాత్రమే ఇటువంటి విధానాలను పాటిస్తున్నారా? అనే విషయాలను తెలియజేయవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఈ గ్రామాలను దత్తత తీసుకోక మునుపే పాముల పర్తిలో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు, కాని అక్కడ ఇళ్ల నిర్మాణాలు జరుగలేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలియజేస్తున్నాను. అక్కడ 150 ఇళ్లను నిర్మిస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారని, వంద ఇళ్లను నిర్మించేందుకు భూమి ఉందని, మిగిలిన 50 ఇళ్లకు సరిపడా భూమి కోసం ఒక పట్టాదారు భూమిని తీసుకుని, ప్రభుత్వ భూమిని ఇచ్చి, వారితో భూమిని తీసుకోవడం జరిగిందని, దీని నిమిత్తం ప్రభుత్వం జీ.ఓ.ను కూడా విడుదల చేసింది. ఎందుకు ఇప్పటి దాకా ఇళ్లను నిర్మించలేదు. రెండున్నర సంవత్సరాల లోపు పూర్తి ఇళ్లను నిర్మిస్తారా, లేదా ఈ రెండు గ్రామాల్లో నిర్మించిన ఇళ్లను ప్రజలకు చూపి, మరో సారి లబ్ధిపొందాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

(అంతరాయం)

హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇళ్ల నిర్మాణాలు జరగలేదు. రెండున్నర సంవత్సరాల్లో ఒకటి, రెండు గ్రామాల్లో ఇళ్లు నిర్మించి, వాటిని పూర్తి చేసామని చెప్పడం సమంజసం కాదని మనవి చేస్తున్నాను. ఎన్నికల హామీలో ఐదు సంవత్సరాల్లో పదిలక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మిస్తారని చెప్పారు. ప్రతి గ్రామంలో కనీసం వంద ఇళ్లనైనా నిర్మిస్తారా? మా గ్రామాల్లోని ప్రజలు నిర్మించుకున్న ఇళ్లకు బిల్లులు రాలేదని, ఇళ్లు లేని వారు ఇళ్లు కావాలని అడుగుతున్నారు, వారికి మేము ఏమి సమాధానం చెప్పాలని అడుగుతున్నాను. ఈ సంవత్సరం రెండు లక్షల ఇళ్ల నిర్మాణాలకు శ్యాంక్షన్ ఇచ్చారు. గత సంవత్సరం 60వేల ఇళ్ల నిర్మాణాలకు శ్యాంక్షన్ ఇచ్చారు. ప్రభుత్వం అందచేసిన సమాచారం ప్రకారం, నేటికి నిర్మించిన ఇళ్లు రెండు వేల వరకు మాత్రమే ఉన్నాయని తెలియజేస్తున్నాను. మిగిలిన వాటిని పూర్తి చేయడానికి సాధ్యమవుతుందా, కాదా? ఇప్పటికి 2,60వేల ఇళ్లు శ్యాంక్షన్ అయ్యాయి. మూడు సంవత్సరాల నుంచి ఐ.ఏ.వై. కింద మంజూరైన ఇళ్లను ఎక్కడెక్కడ నిర్మించారు? వీటిని ఈ పథకానికి మాత్రమే జత చేశారా, లేక వాటిని మరో పథకంలో కలుపుతారా? అనే విషయాలను తెలపవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం అర్బన్ ఏరియాల్లో దాదాపు 60వేలకు పైగా ఇళ్లను శాంక్షన్ చేసింది. వీటి ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయా అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను. రెండు బెడ్ రూమ్‌ల ఇళ్ల గురించి ప్రజలు కలల్లోనే జీవించవలసి వస్తోంది. ఆ కలలు నిజమవుతాయో, లేదో చెప్పాల్సిన అవసరం ఉందని అడుగుతున్నాను.

(మైక్ కట్ చేయబడింది.)

మిస్టర్ స్పీకర్: కంక్లూడ్ చేయకుండా, మరల సబ్జెక్టులోకి వెళుతున్నారు.

శ్రీమతి డి.కె.అరుణ: అధ్యక్షా, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే, కేవలం ఈ రెండు గ్రామాల్లో అక్కడక్కడ నిర్మించిన ఇళ్ల నిర్మాణాలను ప్రజలకు చూపి ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు చేస్తున్న ప్రయోగమా, లేక ప్రభుత్వం ప్రజలను మరోసారి మోసం చేయదలచుకున్నారా, లేక ఇళ్లను కట్టదలచుకోలేదా అనే విషయాలను తెలపాలని కోరుతున్నాను.

1.00 మ. డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్): అధ్యక్షా, పేదవాళ్ల స్వంత ఇంటి కల సాకారం కావాలని అందరం కోరుకుంటున్నాము. గత ఎన్నికల్లో ప్రధానంగా ప్రజలను ప్రభావితం చేసినటువంటి అంశాల్లో ముఖ్యమైనది రెండుపడకల గదుల నిర్మాణం. సహజంగా పేద ప్రజలు సొంత ఇళ్లు ఉచితంగా రెండు పడకల గదుల విశాలమైనటువంటి 560 చదరపు అడుగులతో నిర్మిస్తామని చెబితే ఏ పేదవాడు కాదనుకుంటాడు. సహజంగా ఇళ్లు కావాలని కోరుకునేటువంటి ప్రతి పేదవాడు ఆ రోజు ఆ పార్టీని సమర్థించాడు. ఓట్లు వేశారు, గెలిపించారు. దాదాపు రెండులక్షల ఇరవైవేల మందికి ఇళ్లు కట్టిస్తామని చెప్పి స్వయంగా ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. పేదల ఇళ్లకు సంబంధించినటువంటి అంశం ఈ రోజు లఘు చర్చలో భాగంగా ముఖ్యమంత్రిగారు ఇచ్చిన నివేదికను ఒకసారి పరిశీలిస్తే ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగానే 2003 వరకు దాదాపు 17లక్షల పైచిలుకు పేదవాళ్లకు రకరకాల పేర్లతో ఆనాటి ప్రభుత్వాలు ఇళ్లు నిర్మాణం చేస్తే 2004 నుంచి 2014వరకు దాదాపు పది సంవత్సరాల లోపు ఇరవై ఐదు లక్షల ఇళ్లు నిర్మాణం చేపట్టినట్లుగా ప్రభుత్వ రికార్డులల్లో ఇది నిరూపితం అవుతుందని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ఆ రకంగా రమారమి 43 లక్షల ఇళ్లులు ఈ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి సంబంధించి నిర్మితం అయ్యాయి. ప్రస్తుతమున్నటువంటి జనాభాకు అనుగుణంగా, కుటుంబాలకు అనుగుణంగా ఏ పేదవాడికి కూడా ఇల్లు లేనట్లు కనిపిస్తున్నది.

గత ప్రభుత్వాలు చేపట్టిన రాజీవ్ గృహకల్ప, రాజీవ్ స్వగృహ, ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం, జె.ఎన్.ఎమ్.యు.ఆర్.ఎమ్. పథకాల ద్వారా ఇళ్లనిర్మాణం పేరు మీద అవకతవకలు జరిగినట్లుగా, అవినీతికి పాల్పడినట్లుగా కొంత మంది అధికారుల మీద, కొంత మంది రాజకీయనాయకుల మీద ఆరోపణలు వస్తే, గత ప్రభుత్వమే చర్యలు తీసుకున్నట్లుగా ముఖ్యమంత్రిగారు ఈ నోట్‌లో సూచించడం జరిగింది. గత ప్రభుత్వాలు తప్పు చేశాయి, గత ప్రభుత్వాలు పేదల యొక్క స్వంత ఇంటి కలను రాజకీయంగా సొమ్ము చేసుకొని పేదలకు పూర్తిగా మోసం చేశాయనే భావంతో ఆ పార్టీని కాదని, మిమ్మల్నీ ఈ రోజు గెలిపించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పారదర్శకతతో రెండుపడకల ఇళ్ల నిర్మాణం జరుగుతుందని, గతంలో ఉన్నటువంటి అక్రమాలకు కూడా తావు లేకుండా కొత్త ఇళ్ల కార్యక్రమాన్ని చేపడుతారని ప్రజలు భావించారు. ప్రభుత్వం వచ్చిన మొదట్లోనే సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించినప్పుడు పూర్తి వివరాలు సేకరించినప్పుడు మాకున్నటువంటి సమాచారం మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఇళ్లు లేనటువంటి పేదలు దాదాపు 22లక్షల మందిగా తేలింది. అదే రకంగా ఇటీవల కాలంలో హైదరాబాద్ మిగతా తెలంగాణ రాష్ట్రంలో పేదలు ఇళ్ల కోసం దరఖాస్తు పెట్టుకోమంటే ప్రభుత్వం యొక్క సమాచారం మేరకు దాదాపు పదిలక్షల ఎనభైవేల మంది రెండు పడకల గదుల ఇళ్లకోసం ధరఖాస్తులు పెట్టుకున్నట్లుగా స్పష్టంగా సమాచారం ఉన్నది. ఈ దిశలో రాష్ట్రప్రభుత్వం రెండులక్షల అరవైవేలమందికి, హైదరాబాద్‌లో ఏకంగా లక్ష మందికి మిగతా గ్రామాలల్లో లక్షా అరవై వేల పైచిలుకు ఇళ్లు నిర్మాణం చేస్తామని వారు స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగింది. గత సాధారణ ఎన్నికలలోనే కాదు, ఇటీవల జరిగినటువంటి మధ్యస్థగా ఉపఎన్నికలు సంభవించినప్పుడు అది పార్లమెంట్ అయినా అసెంబ్లీ అయినా మరీ ముఖ్యంగా ఇటీవల జరిగిన గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు జరిగినప్పుడు రెండుపడకల గదుల నిర్మాణం హామీ అనేది ఈ ఓట్ల వర్షాన్ని కురిపించి పేద ప్రజల యొక్క ఓట్ల ద్వారా ఈ ప్రభుత్వం గెలిచింది. ఆ రకంగా ఈ రోజు రెండున్నర సంవత్సరాల్లో ముఖ్యమంత్రిగారు ఇచ్చినటువంటి లెక్కల ప్రకారమే మొత్తం రెండులక్షల అరవైవేలల్లో 1217 ఇళ్లనిర్మాణం పూర్తయింది. దాదాపు 9వేల పైచిలుకు ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని, 14వేల పై చిలుకు టెండర్లు ప్రాసెస్‌లో ఉన్నాయని వారు చెప్పడం జరిగింది. రెండున్నర సంవత్సరాల్లో కేవలం 1200మందికి ఇళ్లు కట్టించగలిగితే మిగతా రెండున్నర సంవత్సరాల్లో ఏ రకంగా రెండు లక్షల పైచిలుకు ఎవరైతే ఈ ప్రభుత్వం మీద ఆశలు పెట్టుకున్నారో ఆశలను వమ్ముకాకుండా, సన్నగిల్లకుండా తీసుకునే చర్యలు ఏమిటో స్పష్టంగా ముఖ్యమంత్రిగారు ప్రకటనలో పూర్తి భరోసా ఈ రోజు పేదలకు కల్పించలేకపోతున్నది. రెండున్నర సంవత్సరాల్లో 1200మందికి ఇళ్లు కట్టిస్తే ముఖ్యమంత్రిగారు ప్రకటించినట్లుగానే 10 సంవత్సరాల్లో 25లక్షల ఇళ్లు నిర్మించడం ఎంత సత్యదూరమో, ఎంత అవాస్తవికమో మిగిలినటువంటి రెండులక్షల అరవైవేలలో ఈ 1200 ఇళ్లను మినహాయిస్తే అంతే సంఖ్యలో ఈ రెండున్నర సంవత్సరాల్లో నిర్మాణం

జరుగుతుందంటే ఈ రోజు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ఈ రోజు కేంద్రంలో ఉన్నటువంటి నరేంద్రమోడీ ప్రభుత్వం చాలా స్పష్టంగా పేదల కష్టాలు తెలిసిన వ్యక్తిగా వారు అధికారంలోకి వచ్చిన వెంటనే దేశ వ్యాప్తంగా 2022 సంవత్సరం వరకు దేశంలో ఇళ్లు లేనటువంటి పేదవాళ్లు ఎవరైతే ఉన్నారో వాళ్లందరికి స్వంత ఇల్లు కల సాకారం చేయాలన్న సంకల్పంతో 2022 సంవత్సరం వరకు 5కోట్ల మందికి ఇళ్లు కట్టించి తీరుతాము. మనము ఈ రోజు అన్ని రాష్ట్రాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలి. అన్నీ రాష్ట్రాల్లో దేశ వ్యాప్తంగా ఉన్న పేదలకు స్వంత ఇళ్లు కల సాకారం చేయాలనే ఆలోచనతో ప్రధానమంత్రి ఆవాసయోజన, జె.ఎన్.ఆర్.ఈ.ఎమ్. క్రింద అనేక రకాలుగా కేంద్రప్రభుత్వం ముందుకు వస్తుంది. ఆ దిశలోనే తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి మొదటగా గత డిసెంబర్‌లో ఒక సంవత్సరం క్రితమే తెలంగాణలోని 13నగరాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలందరికి కూడా దాదాపు 45217 ఇళ్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి వెంకయ్యనాయుడు గారు ప్రధానమంత్రి ఆవాస్‌యోజన క్రింద మంజూరు చేశారు. హైదరాబాద్‌కు దాదాపు 30వేల ఇళ్లు మంజూరు చేస్తే కరీంనగర్‌కు 1038, భువనగిరి 324, గజ్వేల్‌కు 1842,జనగాంకు 800, భోదన్‌కు 231, ఈ రకంగా అన్ని జిల్లాలల్లో ప్రభుత్వం ప్రతిపాదించిన మేరకు వారు మంజూరు చేయడం జరిగింది. వీటిని పూర్తి చేసినట్లయితే మలిదశలో కూడా ఎంత అవసరమనుకుంటే అన్ని సంఖ్యల ఇళ్లను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా పట్టణాలలో ఉండే వారికి లక్షా యాభైవేల యూనిట్ కాస్ట్‌తో గ్రామాలల్లో ఉండే వాళ్లకు లక్షా ముప్పై వేలతో కేంద్రం మంజూరు చేయడం జరిగింది.

తెలంగాణలో రెండవ విడుత గత ఫిబ్రవరిలో 45పట్టణాలల్లో మళ్లీ ప్రభుత్వం అదనంగా కోరితే 22817 ఇళ్లకు కేంద్రం అనుమతులు మంజూరు చేసింది. ఇంతకుముందు చెప్పినట్లు దాదాపు లబ్ధిదారులకు లక్షాయాభైవేల చొప్పున ఈ రోజు ఆ దిశలో మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మన రాష్ట్రం కూడా సమగ్రంగా అభివృద్ధి చెందాలని ఇంతకు ముందు సభలో చర్చ జరిగినట్లుగా జాతీయ రహదార్ల అభివృద్ధి కోసం ఏ రకంగా కేంద్రప్రభుత్వం ఉదారంగా జాతీయ రహదారులు యావరేజ్ కంటే అధిగమించడానికి ఏ రకంగా దోహదపడ్డదో ఈ తెలంగాణలో ఉన్నటువంటి పేదవాళ్లందరికి స్వంత ఇళ్లు సహకారం చేయాలని ఒక మంచి మనస్సుతో ఉదారంగా కేంద్రం సహాయం అందిస్తుందనే విషయాన్ని మనము చూస్తున్నాము. ముఖ్యమంత్రిగారు చెప్పారు. కేంద్రం ద్వారా 33కోట్లు మనకు అందాయన్నారు. వాస్తవంగా హుడ్కో ద్వారా 2015-2016 సంవత్సరంలో 3344 కోట్లు హుడ్కో ద్వారా లోన్ రూపకంలో కేంద్రం మంజూరు చేస్తే 1600కోట్లను ఈ ప్రభుత్వం ఆ డబ్బును డ్రా చేసుకోవడం జరుగుతుంది. 2016-2017 సంవత్సరానికి వచ్చేసరికి హుడ్కో ద్వారా 4500కోట్లు మంజూరు చేయడం జరిగింది. బడ్జెట్‌లో 2015-2016లో 548కోట్లు, 2016-2017లో 875 కోట్లు ఈ రకంగా కేంద్రం ఇవ్వడం జరిగింది. ఈ రకంగా కేంద్రం ఉదారంగా సహాయం చేయడానికి ముందుకు వచ్చినప్పుడు ఎందుకు మన రాష్ట్రంలో అమలుకు నోచుకోవడం లేదు. మీరు ప్రకటించినటువంటి ఉచిత రెండుపడకల గదుల నిర్మాణం సంగతి ఎందుకు సాకారం కావటం లేదో ఒక్కసారి మళ్లీ ముఖ్యమంత్రిగారు దీన్ని పరిశీలించవలసి ఉన్నది. పథకం అమలును యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి.

1.10 ని.

మిస్టర్ స్పీకర్: టైమ్ గుర్తు చేయడం నా బాధ్యత. ఇంకొక 5 నిమిషాలు మాట్లాడండి.

డా. కె. లక్ష్మణ్: నేను సబ్జెక్టు మాట్లాడుతున్నాను. 5 నిమిషాలకే మీరు బెల్ కొడితే ఎలా? షార్ట్ డిస్కషన్ మీద మొదటిసారిగా మాట్లాడుతున్నాను. లంగ్ పవర్ యూజ్ చేస్తేనే మాట్లాడే అవకాశం ఇస్తామంటే కాదు. రెండవ పార్టీగా మేము మాట్లాడుతున్నాము. అధ్యక్షా, ఇది పేదవారి ఇళ్లకు సంబంధించిన విషయం. గత ప్రభుత్వాలు రాజీవ్ గృహకల్ప, రాజీవ్ స్వగృహాలు, ఇందిరమ్మ ఇళ్లు మొదలైన పథకాలు చేపట్టాయి. వాంబే పథకం క్రింద వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన పథకాన్ని భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. వాంబే పథకం క్రింద కీసరలో దాదాపు 1,600 ఇళ్లు, కూకట్‌పల్లి జగద్గిరి గుట్టలో 500 ఇళ్లు నిర్మాణం అయ్యాయి. ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా ఇప్పటివరకూ ఆ ఇళ్లను ఎవరికీ కేటాయించలేదు. గత ప్రభుత్వం తప్పు చేసి ఉండవచ్చు, వారి హయాంలో అవినీతి, అక్రమాలు జరిగి ఉండవచ్చు, కానీ వారు కట్టిన ఇళ్లను ప్రజలకు కేటాయించకపోతే ప్రజలకు ప్రభుత్వం మీద విశ్వాసం సడలిపోయే ప్రమాదం ఉంది. కీసరలో కట్టిన ఇళ్లు దాదాపు శిథిలావస్థకు చేరుకున్నాయి. కూకట్‌పల్లిలో కట్టింది పేద వారి కోసమైతే వాటిని ఆక్రమణదారులు ఆక్రమించుకున్నారు. ఆ ఆక్రమణదారులను తొలగించకపోతే గత ప్రభుత్వం చేసిన తప్పిదాలనే మనం కూడా కొనసాగిస్తున్న భావన ప్రజల్లో కలుగుతుంది.

అర్హులైన పేదవారి కోసం కట్టిన ఇళ్లను ఎట్టి పరిస్థితుల్లోను వారికి మాత్రమే చెందే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటేనే ప్రజల్లో ప్రభుత్వం మీద విశ్వాసం పెరుగుతుంది. జవహర్‌నగర్‌లో డంపింగ్

యార్డ్ ప్రక్కన కట్టిన ఇళ్లల్లో గాని, అలాగే బండ్లగూడలో కట్టిన 800 ఇళ్లల్లో గాని నివాసానికి అనుకూలమైన పరిస్థితులు లేక ఎవరు కూడా ఆ ఇళ్లల్లోకి వెళ్లడానికి సిద్ధంగా లేరు. ఆ ఇళ్లను ఆవాస యోగ్యంగా మార్చడానికి ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకుంటుందో ఆలోచించాలి.

J.N.N.U.R.M క్రింద, ఇందిరమ్మ, రాజీవ్ గృహ కల్ప, రాజీవ్ స్వగృహాల క్రింద కట్టిన ఇళ్లను ఆ గ్రామ పంచాయితీలకు అప్పగిస్తే, పంచాయితీలు రోడ్లు, త్రాగునీరు మిగతా సదుపాయాలు కల్పించినట్లైతే పేదలు ఆ ఇళ్లలో ఉండడానికి ఆస్కారం ఉంటుంది. రాజీవ్ స్వగృహ క్రింద 25 వేల ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఆగిపోయింది. ఆ పథకం క్రింద ఆనాటి ప్రభుత్వం మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగపడే విధంగా నో ప్రాఫిట్ నో లాస్ క్రింద ఇళ్లు కట్టిస్తామన్నారు. ఆ పథకంలో భాగమైన ఇళ్లను ఈరోజు మంత్రి గారు స్క్వేర్ ఫీట్‌కు రూ.1,900 అమ్మకానికి వేలం పెట్టినట్టుగా తెలిసింది, దాని మీద మంత్రి గారు తగు సమాధానం చెప్పాలి. గత ప్రభుత్వం చేసిందని మనం వదిలేయకూడదు. ప్రజాధనాన్ని వృధా చేయొద్దు. పేదల్లో అర్హులైన వారికి రాజీవ్ గృహ కల్ప, ఇందిరమ్మ పథకం క్రింద ఇళ్లను అలకేట్ చేసి అందులో వారు ఉండడానికి అనుకూలంగా కనీస వసతులు కల్పించాలి. నేను క్షేత్ర స్థాయిలో తిరుగుతున్నప్పుడు చాలా జిల్లాల్లోని గ్రామాల్లో చూశాను. దివ్యాంగులకు సంబంధించి వారికి కట్టించిన ఇళ్లకు వెళ్లి చూస్తే అందులో చెట్లు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు లబ్ధిదారులకు అలకేట్ చేయలేదు. వికలాంగులు ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో వారందరి దరఖాస్తులు కలెక్టరేట్ ఆఫీస్‌లో పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికైనా అర్హులైనవారిని గుర్తించి ఉచితంగా ఇళ్లు ఇవ్వడానికి ముందుకు వచ్చినట్లే మిగతా కనీస వసతులను కూడా కల్పిస్తే బాగుంటుంది.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఖమ్మం జిల్లాలోని పోలేపల్లిలో 2005వ సంవత్సరంలో రాజీవ్ గృహకల్ప క్రింద 740 ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టగా, ఆ నిర్మాణము 2007 లో పూర్తయ్యే సరికి అప్పుడు యూనిట్ కాస్ట్ రూ.82 వేలు. ప్రభుత్వం ఆ పేదల ఇళ్ల పట్టాలను తాకట్టు పెట్టి బ్యాంకు ద్వారా రుణాలు తీసుకొని ఆ ఇళ్లు కట్టింది. రాష్ట్రప్రభుత్వం తన వంతు వాటాను చెల్లించకపోవడం వల్ల బ్యాంకు వారు ఖమ్మంలో ఆ ఇళ్లను వేలం వేయడంతో పేద వారు రోడ్డున పడే పరిస్థితి వస్తోంది, దయచేసి ముఖ్యమంత్రి గారు ఇది గమనించి ఖమ్మంలో రాష్ట్రవాటాను చెల్లించి ఆ ఇళ్లను కాపాడాలని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. బండ్లగూడాలో చాలా ఇళ్లు ఖాళీగా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం పోచారంలో నిర్మించిన సద్భావన టౌన్‌షిప్‌లో నాసిరకం పనుల వల్ల ఎవరు కూడా అక్కడ ఉండడానికి సిద్ధంగా లేరు. దాన్ని కూడా వినియోగంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం ఆలోచన చేయాలి. మైలార్ దేవులపల్లి, లక్ష్మీ గూడెంలో కూడా సమస్యలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ప్రభుత్వం దాని మీద కూడా ఆలోచన చేయాలి.

ముఖ్యమంత్రి గారు చెప్పినట్టుగా మొత్తం 1,200 రెండు పడకల ఇళ్లకు గాను హైదరాబాద్‌లో ఐ.డి.హెచ్. కాలనీకి సంబంధించి 396 ఇళ్లు, మిగతా ఇళ్లు ముఖ్యమంత్రిగారు దత్తత తీసుకున్న ఎర్రవల్లి, నర్సన్నపేట గ్రామాల్లో పూర్తి చేశారు. 2015లో ముఖ్యమంత్రి గారు వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా దీన్‌దయాళ్ నగర్‌కు వచ్చినప్పుడు ప్రతి పేదవాడికి రెండు పడకల ఇళ్లను ఆరు నెలల్లో కట్టిస్తాను, మనమంతా కలిసి దావత్ చేసుకుందామని అన్నారు. డిసెంబర్ 2016 వచ్చింది కానీ వరంగల్ జిల్లాలో ఆ ఇళ్ల నిర్మాణం ఇప్పటివరకు కూడా పూర్తి కాలేదు. అక్కడే ఉన్న ఎస్.ఆర్. నగర్, అంబేద్కర్ నగర్, దీన్ దయాళ్ నగర్లలో కూడా ఎందుకు ఇళ్ల నిర్మాణం జాప్యం అవుతోందో ప్రభుత్వం ఆలోచించాలి. పేదల ఇళ్ల నిర్మాణానికి అయ్యే వ్యయం గ్రామాల్లో రూ.5 లక్షల 30 వేలు అవుతుంది, పట్టణాల్లో రూ. 7 లక్షలు, హైదరాబాద్ వచ్చేసరికి రూ.7 లక్షల పైన అవుతుందని చెప్పారు. ఎర్రవల్లి, నర్సన్నపేటలో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం చేశారు. హైదరాబాద్‌లో గ్రౌండ్ ప్లస్ 3, 4 7,9 చివరకు గ్రౌండ్ ప్లస్ 14 వరకు వెళ్లే అవకాశం ఉంది. రోజురోజుకు ప్రజల్లో ఆశలు సన్నగిల్లుతున్నాయి. 9,10 అంతస్తులు కట్టి లిఫ్టులు ఏర్పాటు చేసుకొని కార్పొరేషన్ ద్వారా మెయిన్‌టెన్ చేస్తామంటే పేదవారు స్లమ్స్‌లో ఉండే వారు నమ్మే పరిస్థితి లేదు.

శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్: నేను రెండు దశాబ్దాల నుంచి అసెంబ్లీలో ఉన్నాను. చాలా సందర్భాల్లో పేదవారి దగ్గరకు వెళ్లినప్పుడు వాళ్ల దీనస్థితిని చూస్తాను. నేను తెలుగుదేశం పార్టీ ఎమ్.ఎల్.ఎ. గా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి గారి వద్దకు వెళ్లి ఈ వీకర్ సెక్షన్ హౌజింగ్ విషయంలో, డెవలప్‌మెంట్‌కు సంబంధించి డెలాపిడేటడ్ కండీషన్‌లో ఉన్న ఇళ్లకు సంబంధించిన ఫోటోలను వారికి చూపించాను. ఆ ఫోటోలు చూస్తూనే ముఖ్యమంత్రి గారు అదే రోజు అక్కడకు వెళ్దామన్నారు. మేము వెళ్లింది ఐ.డి.హెచ్. బస్తీకే కానీ మేము కారు దిగి నడుచుకుంటూ వెళుతుంటే ప్రక్కనున్న కాలనీలను చూసి ముఖ్యమంత్రి గారు ఇవన్నీ ఏమిటని అడిగారు, వీరు కూడా పేద

ప్రజలని నేను వారి దృష్టికి తీసుకువెళ్లాను. ఐ.డి.హెచ్. కాలనీతో పాటు, అమ్ముగూడ, పార్థీవ్ బస్తీ, సుభాష్ నగర్, చంద్రబోస్ నగర్ ఒక 5 బస్తీలు కలిసి ఉన్నాయి. వీళ్లందరినీ కలిపి ఒకటే కాలనీ కట్టిద్దామని ముఖ్యమంత్రి గారు అన్నారు. వాళ్లందరినీ సార్ దగ్గరకు తీసుకు వచ్చి ఒప్పించాము. సెంట్రల్ గవర్నమెంట్ గాని, స్టేట్ గవర్నమెంట్ గాని ఇంతకు ముందు, వీకర్ సెక్షన్ హౌజింగ్ పాలసీ ఇప్పటిది కాదు ఎప్పటి నుంచో ఉంది. ఆ పాలసీ ప్రకారం లబ్ధిదారు ఆ ఇంటి కాస్ట్‌లో 30 శాతం వెంటనే కట్టాలి, 40 శాతం బ్యాంకు లోన్ వస్తుంది, 30 శాతం సబ్సిడీ ఉంటుంది. లబ్ధిదారు 30 శాతం కట్టిన తరువాత, 40 శాతం బ్యాంకు లోన్ వడ్డీతో సహా వంద శాతం అవుతుంది. ముఖ్యమంత్రి గారు ఏ కమ్యూనిటీ తమ్ముడూ అని నన్ను అడిగారు. సార్ అంతా ఎస్.సి., ఎస్.టి., బి.సి. మైనారిటీలు పార్థీవ్‌లని నేను చెప్పగానే మన ప్రభుత్వం వచ్చిన తరువాత, మన తెలంగాణ వచ్చిన తరువాత వారు డబ్బు పెట్టి కట్టించుకోవడం ఏమిటి మనమే కట్టిద్దామన్నారు.

టి.ఆర్.ఎస్. మ్యానిఫెస్టోలో డబుల్ బెడ్ రూమ్ కట్టాలని ఉన్నప్పటికీ బీజం అక్కడ పడింది. ముఖ్యమంత్రి గారు పేద వాడి ఆకలి చూసిన వ్యక్తి కాబట్టి వారు ఎలా బ్రతుకుతారనే ఆలోచనతో ఆ రోజు ఆ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి గారికి ఎక్కడకు వెళ్లినా ఏదో చేయాలనే తపన. ఇందిరమ్మ ఇళ్ల విషయం గాని, ఇంకా అనేక విషయాలు మన దగ్గర కూడా జరిగాయి. అందరికీ తెలిసిన విషయం ఏమిటంటే నియోజక వర్గ అభివృద్ధి ఫండ్ గురించి రూ.50 లక్షలు ఇచ్చేవారు. ఆ రూ.50 లక్షల్లో ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌కు సగము, ఎమ్.ఎల్.ఎ.కు సగమని పార్టీ పరంగా ఇచ్చేవారు. దాని కోసం బ్రతిమిలాడి, బ్రతిమిలాడి మంత్రుల దగ్గరకు, ఎమ్.ఎల్.ఎ.ల దగ్గరకు, ఆఫీసర్ల దగ్గరకు తిరిగేవాళ్లము. అప్పుడున్నటువంటి ప్రభుత్వాలు, పార్టీలు దీన్ని పొలిటికల్ సిస్టంలో ఆ విధంగా ఎస్టాబ్లిష్ చేశారు.

(అంతరాయం)

**1.20 ம.** వినండి. వినే ఓపిక ఉండాలి. ఏదో మాట్లాడాలి, పబ్లిసిటీ కావాలంటే బయటకి వెళ్లి మాట్లాడండి. ఎం.ఎల్.ఏ. నియోజకవర్గ నిధులను కోటి రూపాయల నుండి మూడు కోట్ల రూపాయలకు పెంచారు. నియోజకవర్గాలను అభివృద్ధి చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఆవిధంగా చేశారు. ఎల్.ఓ.పి. గారు అప్పుడు లేవి ఇంఛార్జ్ మినిస్టర్లకు ఇవ్వొదు అంటే .............

(అంతరాయం)

మీకు వినే ఓపిక లేదు. అప్పుడు జానారెడ్డి గారు మూడు కోట్ల రూపాయలు మాకే ఇవ్వండి అని అంటే, ఒక్క మాట కూడా మాట్లాడకుండా ఆ మూడు కోట్ల రూపాయలు ఎం.ఎల్.ఏ.లకే ఇచ్చారంటే ఈ విధంగా చరిత్రలో ఎక్కడా జరగలేదు. ముఖ్యమంత్రి గారు ఆ విధంగా అనౌన్స్ చేసిన తరువాత మన పైన కూడా బాధ్యత ఉంటుంది. మా నియోజకవర్గంలో ఇళ్లు కట్టలేదు, ముఖ్యమంత్రి గారి నియోజకవర్గంలో కట్టించారు, సిటీలో కొన్ని చోట్ల కట్టించారని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 400 ఇళ్లు సాంక్షన్ చేశారు. మొన్న మున్సిపల్ మినిస్టర్ గారు ఎం.సీ.ఆర్.హెచ్.ఆర్.డి.లో జరిగిన మీటింగ్ చెప్పారు. అప్పుడు లక్ష్మణ్ గారు కూడా ఉన్నారు. టెండర్ ప్రాసెస్‌లో అదే విధంగా కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి గారు హైదరాబాద్ సిటీలో ఈ ఇళ్ల కోసం అయిదు వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టమన్నారు కాబట్టి అవసరమైతే మీరే కాంట్రాక్టర్సను తీసుకొచ్చి కట్టించమని చెప్పారు. ఇంత ఓపెన్‌గా మాట్లాడారు అధ్యక్షా. దయచేసి బట్ట కాల్చి మీద వేయకండి. మనం కూడా బాధ్యత తీసుకుందాం. ఏదైనా కాని చెయ్యకపోతే అడగాలి. అంతేకాని గాలి మాటలు మాట్లాడతామంటే కుదరదు అని తెలియజేస్తున్నాను.

డా.కె.లక్ష్మణ్ : అధ్యక్షా, ఐ.డీ.పీ.ఎల్. కాలనీలో ఉచితంగా 390 ఇళ్లు కట్టించారని అన్నాను. కట్టలేదని నేను అనలేదు. ఆ విధంగా అన్ని ప్రాంతాలలో కట్టాలని నేను కోరుకుంటున్నాను. నేను విమర్శించలేదు. నేను కూడా మున్సిపల్ ఎలక్షన్స్ సమయంలో బస్తీలు తిరిగాను. ఐడీపీఎల్ కాలనీలో రెండు పడకగదుల ఇళ్లు బ్రహ్మాండంగా కట్టించారని నేను నా నియోజకవర్గంలో 18 బస్తీలకు సంబంధించి ప్రతిపాదనలు ఇచ్చాను. ఈ విషయమై 15 సిటీలలో టెండర్లు పిలుస్తూ 14 మంది కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారు. లోపం ఎక్కడ జరిగిందో అక్కడ ఆ లోపాన్ని సరిదిద్దమని నేను సూచన చేస్తున్నాను. నర్సన్నపేట, ఎర్రపల్లి, ఐడీపీఎల్ కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన తరువాత మాకు కూడా అటువంటి ఇళ్లు కావాలని పేద ప్రజలు బ్రహ్మాండంగా ఆశలు పెంచుకున్నారు. ఇది ఏ విధంగా ఉంది అనడానికి నేను ఒక ఉదాహరణ చెబుతున్నాను. జంధ్యాల గారి సినిమాలో కోట శ్రీనివాస రావు గారు దూలానికి కోడి కట్టి కింద కూర్చొని వట్టి అన్నం తింటూ దానిని తింటున్నట్లుగా భావించారు. నర్సన్నపేటలో మిగతా ప్రాంతాలలో కట్టించారు ఆ విధంగా మాకు కూడా కావాలి. దానికి మా వంతు సహకారం అందిస్తాము. సాంకేతికంగా హైదరాబాదులో జీ + 9 అంతస్తుల భవనాలు సాధ్యం. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ దాన్ని మెయింటెయిన్ చేస్తారని

చెబుతున్నాను. హైదరాబాద్‌లో ఒక యూనిట్ కాస్ట్ చూస్తే రూ.7.90 లక్షలు అధ్యక్షా. ఎలక్షన్స్ ముందు హైదరాబాద్‌లో 32 స్థానాలలో ఫౌండేషన్ వేశారు. ఏ ఒక్కటి కూడా పూర్తి కాలేదు. 1-2 టెండర్స్‌కి సంబంధించి కాంట్రాక్టర్స్ బిడ్డింగ్ వేశారు. You go through it. మీరు శంఖుస్థాపన చేసినప్పుడు నెంబర్ ఆఫ్ బెనిఫిషరీస్ ఎంత మంది ఉన్నారు? ఇవ్వాళ ఎంత మంది ఉన్నారు. Who is going to be responsible for it? స్థానికంగా మా మీద ఒత్తిడి పెరుగుతుంది. కాంగ్రెస్ హయాంలో జరిగిన తప్పిదాలు మళ్లీ జరిగితే ప్రజలు క్షమించరు. అర్హులైన పేదలకు ఇవి అందాలి. దళారులు పెరుగుతున్నారు. మా దగ్గర ధర్నాలు చేస్తున్నారు. లబ్ధిదారుల సంఖ్య పెరుగుతుంది. ఆ సంఖ్యను పెంచుతున్నారు. ఆ విధంగా పెంచకుండా ఉండాలి. కలెక్టర్, ఎం.ఎల్.ఏ.లతో ఆ ప్రాసెస్‌ను ట్రాన్స్‌పరెంట్‌గా జరిపించాలి. ఎలిజిబుల్ పూర్ పర్సన్స్‌కి ఆ ఇళ్లు అందాలి. దీన్ని సందుగా చేసుకొని ఎవరికి వాళ్లు పెంచుకుపోతే ఈ పథకం నీరుగారే ప్రమాదం ఉంది.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, లక్ష్మణ్ గారు చాలా చక్కగా మాట్లాడుతున్నారు సంతోషం. My humble request to all the Hon'ble Members ఏమిటంటే, మనం ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాము. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఈ పథకం లేదు అని మనవిచేస్తున్నాను. రెండవది, నా స్టేట్‌మెంట్‌లో నేను స్పష్టంగా చెప్పాను. గత ఆరు దశాబ్దాలలో ఈ కట్టినవి అని చెప్పబడుతున్న సో కాల్డ్ లక్షలాది ఇళ్లకు పెట్టిన పెట్టుబడి మొత్తం పదకొండు వేల కోట్ల రూపాయలు. మా ప్రభుత్వం సమకూర్చినది, అంటే ఇప్పుడు క్యాష్ రెడీగా ఉన్నది రూ. 17,660 కోట్లు. డబ్బుకు కొదవ లేదు, ఇబ్బంది లేదు. లక్ష్మణ్ గారు చెప్పారు. కేటీఆర్ గారు ఫౌండేషన్ స్టోన్ వేసినప్పుడు పరిస్థితి ఏ విధంగా ఉంది, ఇప్పుడు ఏ విధంగా ఉందని అన్నారు. ఫ్యాక్ట్ చెబుతున్నాను. సో దట్ మెంబర్స్ ఎక్కడిక్కడ చర్యలు తీసుకునే అవకాశం ఉంది. హైదరాబాద్ సిటీలో క్రిటికాలిటీ ఏమిటంటే, పేదలు గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారు. అక్కడ నుండి పొమ్మంటే వాళ్లు వెళ్లరు. నాకంటే ఈ విషయం సిటీ ఎం.ఎల్.ఏ.లైన లక్ష్మణ్ గారికి, కిషన్ రెడ్డి గారికి తెలుసు. ఈ విషయమై ఏం చెయ్యాలని హైదరాబాద్ సిటీకి సంబంధించి శాసనసభ్యుల సమావేశంలో మాట్లాడినప్పుడు వారిచ్చిన సలహా ఏమిటంటే, ఉన్న చోటనే ఇళ్లు కట్టడానికి అవకాశం ఉన్న కాలనీలు ఎన్నో క్లాసిఫై చెయ్యమని చెప్పడం జరిగింది. ఎక్కువ మంది లబ్ధిదారులు ఉన్నారు, జాగ తక్కువగా ఉంది అనుకున్నప్పుడు కొంచెం ఎక్కువ ఇళ్లు పెరుగుతాయి. అందుకే యూనిట్‌కి ఏడు లక్షల రూపాయలు దానికి కేటాయించాము. లిఫ్ట్ పేదలు ఏర్పాటు చేసుకోలేరు. ప్రభుత్వమే ఏర్పాటు చెయ్యాలి. హమాలి బస్తీకి వెళ్లినప్పుడు కింద షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చెయ్యండి. దాని మెయింటనెన్స్ కాస్ట్ వాళ్లకే వెళ్తుందని చెప్పాము. ఎట్టి పరిస్థితులలో లబ్ధిదారుల విషయంలో రాజకీయ జోక్యం ఉండదు. నేను ఆ విధంగా చెప్తే ఎం.ఎల్.ఏస్., ఎం.పీస్., మినిస్టర్స్ అందరూ ఒప్పుకున్నారు. ఇది వంద శాతం మంచి పరిణామం. కలెక్టర్స్ ఆధ్వర్యంలో ఉన్నటువంటి అధికారుల బృందాలే లబ్ధిదారులను సెలక్ట్ చేస్తారు. ఒక్క లబ్ధిదారుడిని తప్పుగా సెలక్ట్ చేసినా ఆ ఉద్యోగి బలవుతాడు, అతన్ని సస్పెండ్ చేస్తాము. కఠిన చర్యలు తీసుకుంటాము. అందులో ఎగ్జెంప్షన్ లేదు. అధికారులు వాళ్ల ఉద్యోగాలని రక్షించుకుంటారో లేక పోగొట్టుకుంటారో అది వాళ్ల కర్మ. గతంలో తప్పు జరిగింది కాబట్టి ఇప్పుడు తీసివేశాము. హైదరాబాద్‌లో కట్టే ఇళ్ల గురించి నేను స్టేట్‌మెంట్ చెప్పలేదు. కొన్ని చర్చలు చేశాము. కొన్ని ఫ్యాక్ట్స్ మీ ముందు పెట్టే ప్రయత్నం చేశాం. నేను ఏమి దాచిపెట్టలేదు. నేను కాంట్రాక్టర్లను పిలిచి మాట్లాడాము. సార్ దీంట్లో మార్జిన్ తక్కువగా ఉంటుంది, మాకు బయట పనులు ఎక్కువ ఉంటాయి, వాటిలో మార్జిన్ ఎక్కువ ఉంటుంది కాబట్టి బయటకు వెళ్తున్నామని చెప్పారు. మీరు బయట పెద్ద పనులు చేసుకుంటున్నప్పుడు సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద కూడా కొంత చెయ్యాలి కదా అని చెప్పినప్పుడు, కొన్ని ప్రాంతాలలో, atleast హైదరాబాద్ సిటీలో మీ కార్పొరేట్ ఆఫీసులున్నాయి, ఒకొక్క నియోజకవర్గంలో ఒకొక్క కంపెనీ చొరవ తీసుకొని ఎందుకు కట్టరు అని చెప్పాను. ఈ విషయం గురించి నా స్టేట్‌మెంట్‌లో చెప్పలేదు. వాళ్లను పిలుస్తాము, మాట్లాడతాము. వంద శాతం ఈ రాష్ట్రంలో రెండు పడకల ఇళ్లు కడతాము తప్ప డబ్బాలు కట్టము. ఈ విషయమై ప్రధానమంత్రి గారిని అడిగినప్పుడు మీరు చెయ్యండి, మా పరిమితిని బట్టి లిబరల్‌గా ఫండ్స్ మీకు ఇస్తాము అని చెప్పారు. ఒకొక్క దానికి లక్షా యాభై వేల రూపాయలు కేంద్రం నుండి వచ్చే ఆస్కారం ఉంది. పీ.ఎం.జీ.పై. పథకానికి సంబంధించి నిన్ననే నేను సంతకం పెట్టాము. కేంద్ర నిధులు, మన నిధులు ఉపయోగించుకోవాలి. I am promising to all the Hon'ble Members, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా వంద శాతం పేదలకు చెందే విధంగా మొత్తం ఇళ్లు కడతాము. త్వరలోనే ఆ ఇళ్ల నిర్మాణాల వేగం చేపడతాము. గ్రామీణ ప్రాంతాలలో, హైదరాబాద్ సిటీలో వాటికి రూపకల్పన చేశాము. డబ్బులకు కొదవ లేదు. కేంద్రం అన్‌లిమిటెడ్‌గా డబ్బు ఇవ్వడానికి రెడీగా ఉంది. హౌసింగ్ ఫర్ ఆల్ అనే ప్రోగ్రామ్ గ్రామీణ,

పట్టణ ప్రాంతాలలో నడుస్తుంది. కేంద్రప్రభుత్వం లిబరల్‌గా డబ్బు ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వం, వివిధ సంస్థల ద్వారా తీసుకొచ్చే నిధులు, రాష్ట్రప్రభుత్వ నిధులు ఈ కార్యక్రమానికి ఉపయోగించుకుంటాము. ఇంకొక మాట చెబుతున్నాను. ఈ కార్యక్రమానికి సంబంధించి చాలా తర్జనభర్జన పడ్డాము. మళ్లీ లబ్ధిదారునికి అప్పచెబితే ఏమి జరుగుతుంది, అదే డిపార్ట్‌మెంట్‌కి అప్పజెబితే ఏమవుతుందో మనకు తెలుసు. నేను కూడా 1985 నుండి ఎం.ఎల్.ఏ.గా ఉన్నాను. నేను కూడా కట్టించాను.

1.30 మ. ఆ ఒక్క రూం ఇండ్లను ఆరువేల పథకంలో నేను కూడా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కట్టించాను. ఆ రోజుల్లో కూడా అధికారులు పర్సంటేజీ తీసుకుంటే నేను మందలించేది. అధికారులై ఉండి మీరు పేదల కూడు తినొద్దని వాళ్లను బెదిరించే పరిస్థితి ఉండేది. జిల్లా పరిషత్ మీటింగులలో, హౌసింగ్ బోర్డు మీటింగులలో, ప్లానింగ్ బోర్డు మీటింగులలో గొడవలు జరిగేవి. అది ఆగలేదు. చివరికి ఆ విశృంఖలన పెరిగిపోయి ఇండ్లు లేకుండానే పోవడం, చాలా భయంకరమైన అవినీతి దాంట్లో చోటుచేసుకోవడం, వేల కోట్ల రూపాయలు గోల్‌మాల్ అయ్యాయని గత ప్రభుత్వంలోనే ఎంక్వైరీ జరిగింది కాబట్టి అదే డిపార్ట్‌మెంటుకు అప్పచెబుదామంటే పెద్ద ధర్మసంకటం. ఇవ్వాళ వారు నెత్తురు మరిగిన పులుల మాదిరిగా తయారయ్యారు. అందుకే లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను జిల్లా కలెక్టర్లకు అప్పగించాం. కలెక్టర్ల ఆధ్వర్యంలో ఆయన పంచాయతీరాజ్ ద్వారా కట్టుకుంటాడా, GHMC ద్వారా కట్టుకుంటాడా, ఆర్ అండ్ బి ద్వారా కట్టుకుంటాడా అనేది ఆ కలెక్టర్‌కే డిస్క్రెషన్‌నిచ్చి టెండర్లు పిలిచి డబుల్ బెడ్‌రూం ఇండ్లను కట్టించమని చెప్పాం.

మొదటి దశలో ఇండిపెండెంట్ హౌసెస్ తీసుకోకుండా కాలనీలను తీసుకోమని చెప్పాం. మేం కూడా గత ప్రభుత్వాల మాదిరిగా చంకలు గుద్దుకోవాలంటే ఈపాటికి మేం కూడా రూ.108వేల కోట్లు బుక్ చేసేవాళ్లం. ఆ విధంగా మేం బుక్ చేయదల్చుకోలేదు. నాలుగు రోజులు ఆలస్యమైనా పరవాలేదు, మేం రాజకీయాల కోసం కట్టడం లేదు. పేద ప్రజలకు ఒక ఇల్లు అందిందంటే రెండు జనరేషన్‌ల వారు దాంట్లో హాయిగా నిద్రపోవాలనేది మా ఉద్దేశం. రెండు తరాల వరకు మాకు ఇంటి గురించి బాధ లేదు, మాకు దానిమీద అప్పు కూడా లేదనే విధంగా ప్రశాంతంగా ఉండేందుకు మేం ప్రయత్నం చేస్తాము. మాకు ఆదరా, బాదరా ఏం లేదు. అంత ఆగమాగం ఏం లేము. మేం కట్టేస్తున్న 2 లక్షలా 60వేల ఇండ్లను త్వరలోనే పూర్తి చేస్తాం. మీ మీ నియోజకవర్గాలలోనే వాటి నిర్మాణం అవుతాయి. మిగతావి కూడా రాబోయే రోజులలో టేకప్ చేస్తామని లక్ష్మణ్ గారికి తెలియజేసున్నాను.

డా. కె. లక్ష్మణ్ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. పేదలకు సంబంధించిన ఇండ్ల విషయంలో ఏ ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకూడదు. ఇందులో మేం చాలా స్పష్టంగా ఉన్నాము. గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా ఉండాలన్నదే మా లక్ష్యం. పేదల పేరుమీద ఎవరైనా ఇతరులు లబ్ధిపొందే ప్రయత్నంచేస్తే, దళారులు ప్రోత్సహించినా, రాజకీయ పార్టీల కార్యకర్తలు ప్రోత్సహించినా you should make Collector or concerned Revenue official responsible. ఈ విధంగా చేయకపోతే గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పిదాలు పునరావృతమయ్యే ప్రమాదమున్నదని ముఖ్యమంత్రి గారికి సూచించాను. ఈ విషయంలో వారు కూడా చాలా స్పష్టంగా చెప్పారు. వారు ఫౌండేషన్ వేసినప్పుడు ఏ నంబర్ ఉండిందో ఆ నంబరుకే పరిమితమై చేసినట్లైతే పారదర్శకత ఉంటుంది. ప్రజలకు కూడా విశ్వాసం కలుగుతుంది. లేదంటే రోజురోజుకి ఆ సంఖ్య పెరిగినట్లైతే దళారుల పాత్ర పెరిగే ప్రమాదమున్నది.

మనకు హౌసింగ్ కార్పోరేషన్ అనేది వీకర్ సెక్షన్ హౌసింగ్ కోసం ఉండేది. ఇటీవలి కాలంలో దానిని అబాలిష్ చేసినట్లుగా దాదాపు 1600 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను తీసేసినట్లుగా మనకు సమాచారం ఉన్నది. ఇంకా 800 మంది ఉద్యోగులున్నారు. దయచేసి ఆ 800 మంది ఉద్యోగులను ఇప్పుడు మనం టేకప్ చేయబోయే హౌసింగ్ స్కీముకు వాళ్ల సర్వీసును ఉపయోగించుకోవాలని కోరుతున్నాను. ఆ 800 మందిలో ఎవరిమీదైనా క్రిమినల్ రికార్డు ఉంటే వారిని పక్కన పెట్టి మిగతా వారి సర్వీసెస్‌ను ఉపయోగించుకుంటే తప్పనిసరిగా మనకు దోహదపడుతుంది. వాళ్లు కూడా ఆవేదనకు గురవుతున్నారు.

ఫైనల్‌గా మీద్వారా ప్రభుత్వానికి నాలుగు సూచనలు చేయదల్చుకున్నాను. రాజీవ్ స్వగృహ ఇండ్లను ప్రభుత్వం అనుకున్న రేటుకు కాకపోయినా నో ప్రాఫిట్ నో లాస్‌తో ప్రభుత్వోద్యోగులకు అప్పజెప్పితే బాగుంటుందని నా సూచన. అదే విధంగా రాజీవ్ గృహకల్ప కింద నిర్మించిన ఇండ్లు లబ్ధిదారులు ఎవరైతే బ్యాంకు ద్వారా రుణాలు పొంది ఉన్నారో ఆ రుణాలకు వడ్డీలు చెల్లించలేక చివరికి ఆ ఇండ్లు వేలం వేసే పరిస్థితి వస్తున్నది. ముఖ్యమంత్రి గారు ఉదారంగా ఆ రుణాలను మాఫీ చేసినట్లైతే రెండు పడకల గది ఉచితంగా వచ్చినట్లుగా ఉండటంతోబాటు అది పేదలకే ఉపయోగపడుతుంది.

అదే విధంగా వికలాంగులకు సంబంధించిన ఇండ్లు, బండ్లగూడ, జవహర్‌నగర్‌లో ఉన్న ఇండ్లను వార్‌పుటింగ్ మీద పేదలకు హ్యాండ్‌ఓవర్ చేయాలి. ఎందుకంటే అవి ఖాళీగా ఉంటే ఎవరో ఒకరు ఆక్రమించుకుంటున్నారు. కాబట్టి వాటిని వెంటనే అర్హులైన పేదలకు కేటాయించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణంలో టెండర్ ప్రాసెస్‌లో ఉండే ఇబ్బందులను గురించి ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఎస్కలేషన్ ఛార్జీలు లేవనే నిబంధన పెట్టడం వలన భవిష్యత్తులో సిమెంట్ ధర, స్టీల్ ధర పెరిగినా ఆ ఇండ్ల నిర్మాణం అర్థాంతరంగా ఆపేసే ప్రమాదమున్నది. ప్రస్తుతం సిమెంట్ ధర ఒక బ్యాగుకు రూ.230 ఉన్నది. కానీ అనుకోని పరిస్థితులలో రేటు పెరిగితే ఇబ్బందులు వస్తాయి. ఇసుక కూడా ఉచితంగా ఇస్తామని ఈ ప్రభుత్వం చెబుతున్నది. అది కూడా వెల్‌కం స్టెప్పే. కాబట్టి ఎస్కలేషన్ ఛార్జీల విషయంలో తగు నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. ముఖ్యంగా హైదరాబాదులో ఇండ్ల నిర్మాణం చాలా వ్యయంతో కూడుకున్న పని. ఏం చేసినా యూనిట్ కాస్టు రూ.8 లక్షలకు పైకే పోతున్నది కానీ కిందికి రావడం లేదు. ఇప్పటివరకు దాదాపు 47 బస్తీలలో మన మంత్రులు శంకుస్థాపన చేశారు. వాటిని రెండు సంవత్సరాలలో పూర్తి చేయడానికి తగు చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఇప్పుడున్న టెండర్ ప్రాసెస్‌లో మార్పులు తీసుకొచ్చి పేదల రెండు పడకల ఇళ్ల నిర్మాణాన్ని సాకారం చేయడానికి ప్రభుత్వమిచ్చిన మాటకు అనుగుణంగా 2 లక్షలా 60 వేల ఇండ్లను కట్టడానికి అన్ని రకాలుగా మా సహకారం కూడా ఉంటుంది కానీ అత్యంత పారదర్శకతతో, జవాబుదారీతనంతో జరగాల్సిన అవసరమున్నదని నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గంపా గోవర్ధన్ (కామారెడ్డి): అధ్యక్షా, ఈ శీతాకాల సమావేశాలు ప్రారంభమై 10 రోజులు అవుతున్నది. పేద ప్రజలకు ఉపయోగపడే అంశాలపై ఈ సభ ఏం మాట్లాడుతుందోనని బయట ప్రజలు ఎదురు చూస్తున్నారు. మన ముఖ్యమంత్రి గారు పేద ప్రజలకు ఉపయోగపడే ఒక మంచి అంశాన్ని చర్చకు పెట్టడం సంతోషంగా ఉన్నది. ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల గురించి కాంగ్రెస్ నాయకులు అమూల్యమైన అభిప్రాయాలు చెప్పారు. అదే విధంగా ఇవ్వాళ డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం మాట్లాడుకోవడమనేది మాకు ఒక పక్క బాధ అనిపిస్తున్నది, మరొక పక్క సంతోషం అనిపిస్తున్నది. ఒకసారి మనం ప్రపంచం చూస్తుంటే ప్రపంచం ఇవ్వాళ అంగారక గ్రహం మీద అడుగు పెట్టడం గురించి, చంద్ర మండలం మీద ఇండ్లు కట్టడం గురించి ఆలోచిస్తున్నది. మన దురదృష్టమేమిటో గానీ భూమి మీద ఉన్న పేదలకు ఇండ్లు కట్టడం గురించి ఈరోజు ఈ సభలో చర్చిస్తున్నాము. మనకు స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనప్పటికీ ఇప్పటికి కూడా పేదలకు పూర్తిస్థాయిలో ఇండ్లు కట్టించలేక ఈ చర్చను జరుపుకుంటున్నాము. భారతదేశ బడ్జెట్ రూ.18 లక్షల కోట్లు అని చెప్పుకుంటున్నాం. అదే మన రాష్ట్ర బడ్జెట్ రూ.1 లక్షా 30వేల కోట్లుగా చెప్పుకుంటున్నాం. ఇన్ని లక్షల కోట్ల బడ్జెట్ అని చెప్పుకుంటున్న పరిస్థితులలో పేదప్రజలకు ఈరోజు నిలువ నీడ లేకుండా ఇరుకిండ్లలో కాలు కూడా ముడుచుకోలేని ఇండ్లలో కాలం గడుపుకుంటున్న వారికి, ఇరుకు గదులలో చలికి వణుకుతూ, ఎండకు ఎండుతూ ఎన్నో ఇబ్బందులు పడుతూ ఉన్నటువంటి సమాజంలో వారున్నారంటే మనమంతా తలదించుకునే విషయంగా భావించాలి.

అదే విధంగా ఇవ్వాళ కాంగ్రెస్ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలైంది, ఇప్పటివరకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం ప్రారంభం కాలేదు, ఒకటి, రెండు నియోజకవర్గాలలోనే ప్రారంభమయ్యాయని, మిగతా అన్ని నియోజకవర్గాలలో ఎప్పుడు ప్రారంభం చేస్తారు, ఇది కలగానే మిగులుతుందని చెప్పారు. ఈ ఇండ్లను గురించి మన ముఖ్యమంత్రిగారు స్పష్టంగా వారి ప్రకటనలో చెప్పారు. ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుంది. రూ.17 వేల కోట్ల రూపాయలు రెడీగా ఉన్నాయి. టెండర్లలో పాల్గొనడానికి కాంట్రాక్టర్లు ఇతర ప్రభుత్వ నిర్మాణ బాధ్యతలలో తలమునకలవుతున్నందున ముందుకు రావడం లేదు. ఇవ్వాళ ఈ సభలో బలహీన వర్గాల ఇండ్ల నిర్మాణం కోసం చర్చించుకోవడం సిగ్గుచేటుగా భావిస్తూ ఇందిరాగాంధీగారు అప్పుడెప్పుడో నాలుగు దశాబ్దాల క్రితం 1975వ సంవత్సరం నుంచి ఇరవై సూత్రాల పథకమని రూ.400లతో ఆరోజు గుడిసెలు వేయించారు. ఆ తరువాత 1978లో చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారు సెమీ పక్కా ఇండ్లు అన్నారు. మూడు దశాబ్దాల క్రితం ఎన్టీరామారావు గారొచ్చి కూడు, గూడు, గుడ్డ అన్నారు. 1992లో చంద్రబాబునాయుడు గారు అందరికీ ఇండ్లు అన్నారు. 2004లో వచ్చిన రాజశేఖర్ రెడ్డి శాచురేషన్ మోడ్‌లో అందరికీ ఇండ్ల నిర్మాణం చేస్తామని చెప్పారు.

1975 నుంచి ఈరోజు వరకు పేదలందరికీ పక్కా గృహాలు కట్టిస్తామని హామీని ఏ పార్టీ మేనిఫెస్టోలో లేకుండా లేదు. ప్రతి పార్టీ

ఎన్నికల మేనిఫెస్టోలో పేదల కోసం ఇండ్లు కట్టిస్తామని లేకుండా ఏ మేనిఫెస్టోలో అయినా లేకుండా ఉన్నదా అని నేను అడుగుతున్నాను. అదే విధంగా ఎన్నికల ముందు హామీలివ్వడానికే తప్ప పేదలకు ఇండ్లు అనే పథకాన్ని నిజంగా ఎవరైనా మనవతా కోణంతో ఆలోచించారా అని అడుగుతున్నాను. ఇప్పటికైనా ఈ సభలోని సభ్యులు సీరియస్‌గా ఆలోచించాలి. కాంగ్రెస్ మిత్రులు మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఎందుకు కట్టడం లేదని అడిగారు. అసలు వారికి ఆ ప్రశ్న అడిగే హక్కు ఉన్నదా? కాంగ్రెస్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇందాక ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా CBCID ఎంక్వైరీ ఆదేశించడం జరిగింది. అది ఇంకా పూర్తి కాలేదు.

**1.40 మ.** వారిపై యాక్షన్ ఉంటుంది. మా ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు 2.60 లక్షల ఇళ్లను కట్టితీరుతాము. పక్కా గృహాలు, మంచి నీరు, వ్యక్తిగత మరుగుదొడ్లు, పవర్ సప్లై, డ్రైనేజీ, రహదారులు, పైన్షన్, విద్య, వైద్య మహిళలకు పోషకాహారం సదుపాయాలు కల్పిస్తామని 2006వ సంవత్సరం నుంచి మార్చి వరకు 31, 2009వరకు గల కాలాన్ని ఇంధిరమ్మ కార్యక్రమాల అమలు కాలంగా గొప్పలు చెప్పుకోవడం జరిగింది. తెలంగాణలో ఎంత మందికి ఆ సౌకర్యాలు అందాయని నేను అడుగుతున్నాను. ఈ రోజుకూ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే పరిస్థితులు కనబడుతున్నాయి. ఈ బలహీన వర్గాల గృహ నిర్మాణం అంటే రాజకీయ పార్టీలకు అపహాస్యంగా మారిపోయింది. భాదగా అనిపిస్తోంది, ఆ పరిస్థితి పోవాలి. ఆ బలహీన వర్గాలకు న్యాయం జరగాలి, పక్కా గృహ నిర్మాణ పథకం సాఫీగా జరగాలి. గతంలో ఈ బలహీన వర్గాల పథకము కాంగ్రెస్ నాయకులకు, పార్టీ కార్యకర్తలకు దోచిపెట్టే విధంగా మారిందే తప్ప పేద ప్రజలకు న్యాయం జరగలేదనే పరిస్థితిని మనం చూశాము. ముఖ్యమంత్రి గారు అన్ని రకాల పరిస్థితులను ఆలోచించి ఈ డబుల్ బెడ్ రూమ్ పథకాన్ని తీసుకువచ్చారని మనవి.

4 దశాబ్ధాల క్రితం 400 రూపాయలతో ప్రారంభమైన బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకం తెలంగాణ వచ్చేనాటికి పెద్ద తేడా లేకుండానే సాగుతోంది. ఉద్యమ సమయంలో మా నాయకులు కెసిఆర్ గారు గ్రామ గ్రామం తిరిగినప్పుడు ఒక్కటంటే ఒక్క గది కట్టించిన అప్పటి ప్రభుత్వాలు అదే భూతల స్వర్గం అని పేద ప్రజలను నమ్మించారని స్పష్టంగా చెప్పారు. గతంలో బలహీన వర్గాల గృహాలంటేనే ప్రభుత్వాలకు చిన్న చూపు ఉండేది. ఆ ఇల్లు కట్టించడమే గొప్ప అనే భావన అప్పటి ప్రభుత్వాల్లో ఉండేది. ఒక కుటుంబం సగౌరవంగా బ్రతకాలి, ఆ కుటుంబలో మహిళలు, ఆడపిల్లలు ఉంటారనే ఇంగిత జ్ఞానం లేకుండా ఇళ్లు కట్టించడాన్ని మనం చూశాము. బలహీన వర్గాల గృహ పథకం పేరులో బలహీనత ఉన్నట్లే గృహ నిర్మాణ పథకంలో కూడా బలం లేదు. వరద బాధితులకు కట్టిచ్చినట్లు కట్టిచ్చి వదిలేయడమే జరిగింది కానీ పక్క ఇళ్ల నిర్మాణం జరగలేదనే సంగతి మీకు గుర్తు చేస్తున్నాను. 2004–14 వరకు గల 10 సంవత్సరాల కాలంలో ఇంధిరమ్మ పథకంలో రూ.235 కోట్ల అవినీతి జరిగిందని ఎంక్వైరిలో తేలింది. ఇంకా సిబిసిఐడి ఎంక్వైరి జరుగుతోంది. అందులో ఇంకా ఎంత అవినీతి జరుగుతుందో ఏమో. కార్యకర్తల కోసం నాయకుల కోసమే ఈ స్కీమును వాడుకున్నారే కానీ పేదలకు న్యాయం చేయాలనే ఆలోచనను గత ప్రభుత్వాలు చేయలేదు.

ఈ రోజు పేదల అత్మగౌరవం, యోగ్యమైన నివాసం గురించి ఆలోచించిన దేశంలోని ఏకైకనాయకుడు కెసిఆర్. పేదలు సగౌరవంగా, మంచి పౌరులుగా బ్రతకాలని డబుల్ బెడ్ రూమ్ స్కీమును తీసుకువచ్చారనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు వెంకయ్య నాయుడు హైదరాబాద్‌కు వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క ఇంటికి 1.5 లక్షల రూపాయలివ్వడమే గొప్ప అనుకుంటున్నావు. కానీ, మీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు 5 లక్షల రూపాయలతో ఇళ్లు కట్టించడం గొప్ప పథకమని పొగడటం జరిగిందనే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. నాకు తెలిసి ఇంత మంచిగా 540 చదరపు అడుగల వైశాల్యంతో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను కట్టించే పథకం భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా లేదనుకుంటాను. సాహోసపేతమైన నిర్ణయం తీసుకొని ముఖ్యమంత్రి గారు పని చేస్తున్నారని మనవి. కేవలం ప్రచారం కోసమైతే పిట్టగూళ్ల లాంటి లక్షలాది ఇళ్లను కట్టేవాళ్లము. కాంగ్రెస్ పార్టి ఇంధిరమ్మ ఇళ్లకు రూ.50,000 ఇచ్చారు. చివరి సంవత్సరం రూ.70,000 ఇచ్చారు. ఇప్పటి వరకు మేము ఖర్చు పెట్టిన ఒక్కో ఇంటి విలువతో 10 ఇళ్లను కట్టేవాళ్లము. లక్ష ఇళ్లను కట్టామని, అందరిలాగా తూతూమంత్రం స్కీములాగా, చేసేవాళ్లము. అలా కాకుండా పకడ్బందీగా కట్టాలనే ఉద్దేశంతో ఈ స్కీమును ముందుకు తీసుకుపోతున్నాము. ఒకసారి ఒక ఇల్లును కట్టిస్తే రెండు తరాల వారికి ఇంటి గురించి ఆలోచన రాకూడదనే ఆలోచనతోనే ఈ స్కీమును తీసుకున్నాము.

రాష్ట్రంలో అధికారంలో ఎవరున్నా, ఏ పార్టి ఉన్నప్పటికి ఇండ్ల పథకాన్ని గతంలో ఓట్ల కార్యక్రమాంగానే చూశారు. కానీ, టిఆర్ఎస్

ప్రభుత్వం అన్నిరకాలుగా ఆలోచించి, ఎటువంటి అవినీతి లేకుండా పక్కాగా ఆలోచించి ఈ పథకాన్ని ముందుకు తీసుకుపోయే ప్రయత్నం చేస్తోందని మనవి చేస్తున్నాను. టెండర్లల్లో పాల్గొనడానికి కొంత మంది కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు మిషన్ కాకతీయ, మిషన్ భగరీథ, రోడ్ల పథకాల్లో ఎక్కడైతే ఎక్కువ లాభం ఉంటుందో అక్కడికే వెళ్తున్నారు. ఈ పక్క గృహ నిర్మాణ పథకంలో తక్కువ మార్జిన్ ఉంటుందనే ఆలోచనతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. కాంట్రాక్టర్లు టెండర్లల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నాము. నిన్నటి వరకు మా కామారెడ్డి నియోజకవర్గంలో కాంట్రాక్టార్లు ముందుకు రాకపోతే ఈ రోజు లాస్ట్ టెండర్ తేది ఉండగా ఈ రోజు కొంత మందిని తీసుకువచ్చి టెండర్‌లో పాల్గొనేలా చేశాము. అందరు కూడా ఈ రకంగానే చేసినట్లైతే బాగుంటుందని సోదర ఎమ్మెల్యేలకు రిక్వెస్ట్ చేస్తున్నాను.

1.50 మ. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటి క్రింద డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపట్టాలి. పెద్ద కంపెనీలకు గ్రామాలను దత్తత ఇవ్వాలి. ఆ విధంగా ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. అదే విధంగా ఇంతకు ముందు పెద్దలు లక్ష్మణ్ గారు చెప్పినట్లు మా కామారెడ్డి జిల్లాలో రాజీవ్ గృహకల్ప కార్యక్రమం క్రింద 700 ఇళ్లను ప్రారంభించి 250 ఇళ్లను మాత్రమే పూర్తి చేయడం జరిగింది. మిగిలిన కొన్ని ఇళ్లు స్లాబ్ లెవెల్లో, కొన్ని ఇళ్లు డోర్‌లు లేకుండా ఉన్నాయి. ఇప్పుడు ఎలాగూ మనం డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తున్నాము కాబట్టి, ఇచ్చిన లోన్లు మాఫీ చేస్తూ, ఒక్కొక్క లబ్దిదారునికి రెండు ఇళ్లు ఇచ్చినట్లైతే డబుల్ బెడ్‌రూం స్కీం కూడా సక్సెస్‌ఫుల్ అవుతుంది. తద్వారా ఉపయోగం ఉంటుందనే ఉద్దేశంతో రాజీవ్ గృహకల్ప ఇళ్లను వాడకంలోకి తీసుకువచ్చి లబ్దిదారులకు అందజేయాలని కోరుతున్నాను. కామారెడ్డిలో 60 ఎకరాల్లో నేషనల్ హైవేకు ప్రక్కగా స్వగృహ గృహాలను నిర్మించారు. కానీ, ఆ ఇళ్లు ఇప్పటి వరకు లబ్దిదారులకు అందజేయలేదు. ఆ ఇళ్ల విషయంలో కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): محترم اسپیکر صاحب! سب سے پہلے تو میں ہماری پارٹی کی طرف سے یہ کہنا چاہتا ہوں کہ Two Bedroom کی یہ جو اسکیم ہے غریبوں کو ایک چھت مہیا کرنے کا حکومت کا جو وعدہ ہے، اس کا ہم خیر مقدم کرتے ہیں، اور اس امید کے ساتھ خیر مقدم کرتے ہیں کہ وہ غریب جو حکومت سے ایک توقع وابستہ کر رہا ہے کہ اس کے سر پہ چھت آجائے گی تو اس توقع، اس امید کو حکومت پورا کرے گی۔ اس کے ساتھ ہی ساتھ میں آپ سے یہ بھی ضرور کہنا چاہوں گا کہ آج جو Statement سی ایم صاحب کی جانب سے اس ایوان میں دیا گیا، اس Statement کو پڑھنے کے بعد صرف اس بات پر بحث نہیں ہونی چاہئے کہ Two Bedroom کے گھر کیسے بنائیں اور کتنے بنائیں، بلکہ یہ Statement دیکھنے کے بعد میری نظر میں اس Statement میں چار اہم چیزیں آئی ہیں۔ اس Statement کو پڑھنے کے بعد سب سے پہلی چیز جو سامنے آئی ہے، وہ یہ ہے کہ غریبوں کو گھر دینے کے نام پر کتنی بے قاعدگیاں، کتنا corruption اور کتنے دھندے بازیاں کی گئی ہیں، کس طریقہ سے نہ صرف سرکاری خزانہ کو لوٹا گیا، بلکہ میں یہ کہوں گا کہ غریبوں کو بھی لوٹا گیا، کہ آج اس Statement کو دیکھنے کے بعد صرف لوٹم لائی کی باتوں کا انکشاف نہیں ہوا، بلکہ حیرت تو اس بات پر ہوتی ہے کہ اس Statement میں سی ایم صاحب نے Page No.1 پر کہا کہ

Object No.1. That means – at the time of formation of Telangana Government in the State, 43,29,124 houses were constructed for Weaker Sections.

43,29,124 گھر بن چکے ہیں۔ تو سوال یہ پیدا ہوتا ہے کہ اس کے پیچھے وہ کون لوگ تھے جو ذمہ دار ہیں؟ چاہے وہ کانگریس حکومت ہو یا تلگودیشم کی حکومت ہو، انہوں نے نہ صرف سرکاری خزانے کو لوٹا، بلکہ عوام کو بھی لوٹا، کیونکہ اس میں جتنی بھی اسکیمات ہیں ان کے ذریعہ گھر دینے کی باتیں کی گئی ہیں، اس میں بہت سارا contribution عوام کی جانب سے بھی ہوتا تھا اور اس میں ہو چکا ہے۔ تو اس پر ہم کو اور حکومت کو بہت ہی serious note لینا چاہئے اس بات پر، اور صرف سی بی سی آئی ڈی انکوائری نہیں، بلکہ میں یہ کہوں گا کہ سی بی سی آئی ڈی انکوائری کو مقررہ وقت پر time bound انکوائری کرنی چاہئے اور سارے حقائق کو سامنے لاتے ہوئے وہ جو قصوروار لوگ ہیں ان کے ہاتھوں میں ہتھکڑیاں پہنا کر ان کو جیلوں میں بھیجا جانا چاہئے۔ یہ ضروری ہے۔ میں یہ کہوں گا کہ ایک بہت بڑا scam جو ہو چکا ہے ہماری ریاست میں، کہ کس طریقے سے لوٹا گیا۔ اور پھر دوسری جانب جب ہم کہتے ہیں کہ 43,29,124 گھر بنے ہیں تو محترم اسپیکر صاحب، میں ضرور اس بات کو بھی آپ کے علم میں لانا چاہوں گا کہ 1980 سے لے کر 2016 تک سارے اعداد و شمار، سارے figures کو پیش کیا گیا کہ کتنے گھر بنائے گئے ہیں، لیکن آج میں آپ کے سامنے ایک اور اعداد و شمار پیش کرنا چاہتا ہوں کہ ہمارے جو سابقہ 10 اضلاع تھے محبوب نگر، رنگاریڈی، حیدرآباد، میدک، نظام آباد، عادل آباد، کریم نگر، ورنگل، کھمم اور نلگنڈہ، وہاں سارے اضلاع میں محبوب نگر میں 6,06,276 گھر بنائے گئے، رنگاریڈی میں 3,42,752 گھر بنائے گئے تو اس طریقہ سے جو سی ایم صاحب نے جملہ 43,29,124 گھروں کی تفصیلات پیش کیں، صاحب اس میں سب سے بڑی shocking اور surprising بات یہ ہے کہ جب ہم حیدرآباد کو لیتے ہیں، حیدرآباد میں 1983 سے لے کر 2014 تک، جو تفصیلات میرے پاس ہیں، حیدرآباد میں صاحب صرف 35,166....

The percentage for these houses is 0.18. The question that arises is - why was Hyderabad neglected all these years right from 1980 till now? Hyderabad was neglected. Only 35,166 houses were constructed. Moreover, if I have to go ….

اس Statement میں corruption کے بعد دوسری بات یہ ہے کہ جو گھر بنائے گئے ہیں، ان گھروں کے بنانے میں حیدرآباد کے ساتھ جو ناانصافی کی گئی، یہ ایک بات تھی، اور اس ناانصافی میں میں ایک اور بات آپ کے سامنے لانا چاہوں گا، سی ایم صاحب نے اپنے Statement میں SCs کے لئے کتنے گھر بنائے، 19.4% شائد، یہ کہا اس میں۔ اسپیکر صاحب، میں آپ کے ذریعہ سی ایم صاحب سے یہ پوچھنا چاہتا ہوں کہ آپ نے SCs کے کتنے گھر بنائے، اس کا percentage پیش کریں۔ میں یہ جاننا چاہتا ہوں کہ 1980 سے لے کر آج تک اقلیتوں کو، minorities کو اور ان میں مسلمانوں کو کتنے گھر دیئے گئے؟

Speaker Sir, I sought information under RTI and I have also got the information from the Website of the Housing Department. It is shocking to say that from 2007 to 2016 the total share of Minorities in all the constructed, sanctioned and allocated houses, the total share of Minorities is only 1.57 per cent. Minority means – they are Muslims, Christians, Jains, Parsies etc., In this Minority, the share of Muslims out of 1.57 percentage, is only 1.36 per cent.

**2.00 మ.**

تو آپ بتائیے، پہلے تو پورے اقلیتوں کے ساتھ ناانصافی ہوئی۔ صرف 1.5% گھر دئے گئے اور اس میں بھی مسلمانوں کو 1.36%، اگر اقلیتوں کو 1.5% گھر دئے ہیں، تو اقلیتوں میں بھی سب سے زیادہ مسلمانوں کو دینا تھا، لیکن اس میں بھی مسلمانوں کو کم دیا گیا۔ یہ اتنی بڑی ناانصافی ہے جو میں آپ کے سامنے پورے figures کے ساتھ جو RTI میں مجھے جو information ملا ہے، اس کے ذریعہ میں آپ کے سامنے رکھ رہا ہوں۔ اور پھر میں یہ بھی کہوں گا کہ ہر وقت ہم بار بار یہ مطالبہ کرتے رہے کہ مسلمانوں کے ساتھ انصاف کیجئے۔ مسلمانوں کو گھر دیجئے، لیکن نہیں دیا گیا۔ میں آپ کے ذریعہ حکومت سے مطالبہ کروں گا کہ آپ جتنے بھی گھر بنائیں گے ان میں آپ مسلمانوں کو کم از کم بارہ فیصد دیجئے کیونکہ بارہ فیصد تحفظات دینے کا آپ کا وعدہ ہے۔ میں تو یہ کہوں گا کہ 1980 سے لے کر اب تک جو ناانصافی ہوئی ہے، اس ناانصافی کو بھی انصاف میں بدلنا ہوگا۔ تو بارہ فیصد نہیں بلکہ ہر ضلع میں پچیس فیصد گھر آپ کو مسلمانوں کو دینا ہوگا۔ تب ہی جا کر وہ ناانصافی انصاف میں تبدیل ہوگی، کیونکہ آپ تلنگانہ ریاست کو حاصل کرنے کے بعد آج تلنگانہ کی عوام انصاف کی توقع کر رہی ہے اور آپ ضرور اس عوام کو انصاف دیں گے۔ برسہا برس کی ناانصافی پر انصاف دینے کا آپ کا وعدہ ہے۔ تو جب تلنگانہ میں مسلمان بھی ہیں، تو ان کو بھی برسہا برس کی ناانصافی پر آپ کو انصاف دینا ہوگا۔ ہر مرتبہ صرف زبانی جمع خرچ کے ذریعہ وعدے کئے گئے اور تیقنات دئے گئے، لیکن مسلمانوں کے ساتھ انصاف نہیں کیا گیا۔ یہ figures بتاتے ہیں کہ کتنی ناانصافی ہوئی ہے مسلمانوں کے ساتھ۔ تو میں امید کرتا ہوں کہ حکومت ضرور اس پر غور کرے گی اور مسلمانوں کو ان کی آبادی کے حساب سے انصاف دے گی۔

When I talk about 1.5% of houses, I would like to bring to the notice of this august House that way back in 1999 I was successful to get sanction for few houses under Rajiv Gruhakalpa, JNNURM and other schemes in my Chandrayangutta Assembly Constituency.

چندرائن گٹہ میں وہ سارے کے سارے گھر تیار کر دیا ہیں۔ PWD Department کا ساڑھے تین ایکڑ زمین پر چھوٹے چھوٹے گھر تھے، ان کو ہٹا دیا گیا، Pollution Certificates لئے گئے، گھر بنائے گئے، 900 houses have been constructed لیکن آج وہ 900 گھر بننے کے بعد بھی ان کا الاٹمنٹ رکا ہوا ہے۔ میں پوچھنا چاہتا ہوں کہ Ex-Servicemen Colony میں کیوں ان کا الاٹمنٹ روکا گیا ہے؟

Nobody could have vacated the people who are in possession of the houses. I got vacated them and I was successful in getting the houses constructed. Sir, these houses were sanctioned by the then Chief Minister Sri Chandrababu Naidu.

جو گھر اس وقت sanction ہوئے تھے، وہ آج مکمل ہوئے۔ مکمل ہونے کے بعد بھی ان کو نہیں دیا گیا۔ کیوں نہیں دیا جا رہا ہے؟ بنڈلہ گوڑہ میں صاحب، میں ساڑھے تین ہزار گھر بنا چکا کانگریس حکومت کی جانب سے۔ وہاں پر ایک rehabilitation کا مقام ہو گیا۔ جہاں پر لالہ ٹیکری widening ہے، لوگوں کو لا کر وہاں پر ڈال دیتے ہیں۔ اور جہاں پر بھی road widening ہوئی ہے، جو متاثر ہوئے ان کو لا کر وہاں ڈال دیتے ہیں۔ کوئی homeless ہے، shelter نہیں ہے، اس کو لا کر وہاں ڈال دیتے ہیں۔ Dumping yard بنا دئے۔ ارے ہم بنائے ہیں گھر وہاں پر، ہم جا کر بلا کر زمین کو بچائے، حکومت سے sanction کروائے، اس کے بعد بھی وہاں کے مقامی غریبوں کو الاٹ نہیں کیا جاتا۔ کیا یہ ناانصافی نہیں ہے صاحب؟ صاحب، نہ صرف یہ بلکہ پھول باغ کے پاس بھی ہم نے گھر بنائے۔ وہاں پر بھی یہی کام کیا گیا کہ وہاں پر بھی گھر بنے ہوئے ہیں، اس کے دروازے گر رہے ہیں، بلڈنگ خراب ہو رہی ہے، حوالے نہیں کیا جاتا۔ ایم سی ایچ کوارٹرس ہیں جنگم میٹ میں، وہ لوگ پیسے بھی دے چکے، کرایہ بھی دے رہے ہیں، ان کو ownership دیا جاتا ہے، آج تک وہ ان کو نہیں دیا گیا۔ ان کو ownership نہ دینے کی وجہ سے maintenance نہیں ہو رہا ہے۔ وہ بلڈنگس گرنے کی نوبت پڑ چکے ہیں۔ تو یہ سارے مسائل ہیں، لیکن ان مسائل پر کوئی توجہ نہیں دی جاتی۔ محترم اسپیکر صاحب! میں آپ سے یہ بھی ضرور کہوں گا اور جب محترم منسٹر صاحب جب جواب دینے کے لئے کھڑے ہوں گے تو میں ان سے ایک موثر جواب چاہتا ہوں اس بات پر۔

Hon'ble Speaker sir, on 16th December, 2016 my question was admitted in this august House and the Hon'ble Minister has given reply. I had asked as to how many applications have been received by GHMC and how many applications for two bed room houses have been received in the remaining 30 districts of the State? The Hon'ble Minister has given reply stating that in GHMC area 5,57,836 applications have been received, out of which they found 9,137 eligible beneficiaries. The percentage is 1.64%. The ineligible applications are 5,48,699 and the percentage comes to 98.36%. I would like to know what was the mode of selection and what was the criteria adopted and what are the norms implemented, with which these beneficiaries were found eligible. This needs to be clarified. How did we reach to this figure?

In respect of applications received in districts, it was stated that a total of 10,70,982 applications were received, out of which eligible beneficiaries are 51,954 that comes to 4.85%. And as many as 10,19,028 applications were

found ineligible, which means that 95.15% applicants are not eligible. I would like to know, how do the officials reached to this conclusion? Sir, I am quoting from the reply given by the Minister to this House, which is the property of this House. My question to the Government is that how is the Government going to fulfill the requirement and what would be the selection criterion?

As per ULB details of the Telangana State, the total number of ULBs., including GHMC and WMC are 69 nos., and the total house are 13,16,096. The total population is 1,25,78,290, the number of slums notified is 2714 and the total slum population is 4858482. The number of households in slum based average is 9,71,696 that comes to 24%.

If I am wrong, I may be corrected. Sir, as per my study and the research work, which I have done, we require nearly twenty lakh houses. Sir, it is very shocking to note that as per the 2011 Census in Rangareddy and Hyderabad as many as 18000 people are shelter-less and they are not even living in rented houses. This is very important. We need to understand as to what is our programme. In regard to the weaker section housing, the Government of India has sanctioned nearly 22000 houses. However, there is a dispute, where the norms of Government of India did not fit in with the norms of State Government norms, due to which the Government of India is not releasing the funds. What is the plan of action of the Government to resolve the issue?

2.10 మ. I would like to point out the important thing which needs to be thought about. The Hon'ble Minister in his statement stated that with Rs. 7 lakh—

سات لاکھ روپے میں شہر میں گھر بنائیں گے۔ بن سکتا ہے تو ضرور بنائیے۔ لیکن حقیقت یہ ہے کہ نہیں بن سکتا۔ کتنے وقت ٹینڈرس دے گئے۔۔ Sir, I have the details وقت نہیں ہے، میں نہیں بولنا چاہ رہا ہوں، ساری تفصیلات ہیں۔ کتنے وقت ٹینڈرس بلائے گئے لیکن کوئی آگے نہیں ٹینڈر لینے کے لئے گھر بنانے کے لئے۔ کیوں نہیں آ رہا ہے؟ اس واسطے نہیں آ رہا ہے کہ سات لاکھ میں گھر نہیں بن سکتا۔ صاحب، آج میں یہ بھی ضرور کہوں گا کہ ڈپٹی سی ایم صاحب کو مبارکباد دوں گا کہ انہوں نے IDH Housing Colony بنائی اور وہاں پر گھر دئے۔ میں مبارکباد دیتا ہوں کہ سی ایم صاحب نے دو دن پہلے بھی گاؤں میں جا کر دو بیڈ روم کے گھر دئے اس کے لئے بھی مبارکباد دیتا ہوں۔

The cost of each dwelling unit in IDH Housing Colony is Rs.7.90 lakh.

جب وہاں پر آپ 7.90 lakhs سے بنائے ہیں تو یہاں سات لاکھ سے کیسے بنائیں گے؟ میں حکومت سے مطالبہ کروں گا کہ آپ سات لاکھ نہیں بلکہ اس کو دس لاکھ کر دیں گے اور دس لاکھ کر دیں گے تو کئی Contractors آگے بڑھ کر آئیں گے اور یہ گھر تعمیر کرنے کا آپ کا جو ارادہ ہے یہ حقیقت میں تبدیل ہوگا۔ صاحب، میں ختم کرتے ہوئے یہ بات کہنا چاہ رہا ہوں کہ آج لاکھوں درخواستیں ہیں۔ کم از کم ایک لاکھ درخواستیں تو ہم MIM Head Office سے دے رہے ہیں۔ پرانے شہر میں مسلمان بہت غریب ہیں۔ چاہے سچر کمیٹی کی رپورٹ ہو، گوپال سنگھ کمیشن کی رپورٹ ہو، کنڈو کمیٹی کی رپورٹ ہو یا پھر اب سدھیر کمیٹی کی رپورٹ ہو ان ساری رپورٹس نے کہا ہے کہ غربت کی سطح میں سب سے کمزور سب سے پچھڑا ہوا سب سے پیچھے اگر کوئی ہے تو وہ مسلمان ہے۔ تو آج مسلمانوں کو گھر دینا ہوگا۔ پرانے شہر میں لوگ پھرتے رہے صاحب۔ میں یہ کہوں گا کہ کئی وعدے تھے آپ کا بہت اچھا کام تھا جس کی وجہ سے لوگوں نے امیدیں وابستہ کیں۔ آپ کے وعدوں پر بھروسہ کیا۔ کئی چیزوں میں سے آپ کا ایک سب سے بڑا وعدہ تھا جس کی وجہ سے آپ نے GHMC elections میں غیر معمولی کامیابی حاصل کی ہے۔ وہ وعدہ تھا Two Bedroom Houses کا۔ تو آپ اس وعدے کو مت بھولیے۔ اگر یہ وعدہ حقیقت میں تبدیل نہیں ہوگا تو عوام کے دل ٹوٹ جائیں گے۔ غریب جو گھروں میں برتن مانجھتا ہے کام کوئی نہیں کیا، انتظار میں گزار رہا، applications دے رہا۔ ہر کوئی یہ کہہ رہا ہے۔۔۔

And at the same time, before concluding Sir, I would like to bring to the kind notice of the Government that

صاحب! سی ایم صاحب نے اپنے Statement میں کہا کہ 42 لاکھ گھر بنائے ہیں، اور اب پھر ہمارے حساب سے 20 لاکھ گھر بنانا ہے تو سوال یہ ہے صاحب، کہ اب technology آئی ہے، جتنے بھی ہم گھر دیں گے ان خاندانوں کو۔۔۔ We should link the allotment of the houses to Aadhaar Card, اس سے link کرنا چاہئے تاکہ یہ overlapping نہ ہو ورنہ آج تین لاکھ گھر بنائیں گے، پانچ دس برس میں پھر پچاس لاکھ گھروں کا requirement آ جائے گا۔ اسی طریقے سے MLAs ہوتے ہیں، اگر MLA کو ایک وقت زمین دے دیتے ہیں تو پھر اگر وہ دوبارہ منتخب ہوتے ہیں تو ان کو نہیں دیتے، کیونکہ ان کو دے دیا گیا ہے کہتے ہیں۔ تو اسی چیز کو adopt کرنا چاہئے۔ اگر ایک خاندان کو مل گیا ہے تو پھر نہیں ملنا چاہئے۔ ان irregularities کو روکنا چاہئے۔ اس طریقے سے ہم کو دیکھتے ہوئے کرنا ہوگا۔ پرانے شہر میں بہت سے لوگ پریشان ہیں اور جو گھر بنے ہوئے ہیں، ان گھروں کو الاٹ کر دیجئے، یہ میں آپ سے مطالبہ کروں گا۔ ہمارے 1999 سے لے کر تین برس تک میں نے محنت کر کے وہاں پر زمین کو بچایا۔ وہاں پر گھر بنانے اور زمین کو بچانے کی چکر میں مجھے land grabbers نے گولیاں ماریں، چاقو مارا گیا مجھے صرف سرکاری زمین کو بچانے کے لئے۔ ہم اتنی تکلیف اٹھا کر زمین کو بچاتے ہیں، گھر بناتے ہیں اور فہرست دیتے ہیں لیکن اس میں بھی گھر الاٹ نہیں ہوتے ہیں۔ آج ان گھروں کے دروازے گر رہے ہیں۔ تو میں آپ سے مطالبہ کروں گا اور حکومت سے کہوں گا کہ ان گھروں کو فوراً الاٹ کیجئے اور اس Two Bedroom houses کو آپ نے اپنا سب سے بڑا پراجیکٹ بنایا ہے، اس میں ہماری پارٹی کی جانب سے آپ جو بھی تعاون چاہتے ہیں، ہم ضرور کریں گے، کیونکہ ہم چاہتے ہیں کہ بے گھر کو گھر ملے غریب کو گھر ملے۔ لیکن میں یہ بھی کہوں گا کہ آپ مسلمانوں کے ساتھ انصاف کیجئے۔ 1980 سے آج تک مسلمانوں کے ساتھ انصاف نہیں ہوا۔ میں یہ بات کہتے ہوئے اور conclude کرتے ہوئے کہوں گا کہ ان دھندے بازیوں اور corruption کے لئے سرکاری خزانہ سے پیسہ کھا کر غریبوں کو لوٹنے کے لئے جو لوگ ذمہ دار ہیں، ان کو جلد از جلد سزا دیں اور ان کو جیل میں پہنچائیں اور ان کے خلاف جو بھی کاروائی ہو کریں صاحب۔ شکریہ۔

శ్రీ సండ్ర వెంకటవీరయ్య: అధ్యక్షా, నిరుపేదలకు సంబంధించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మీద వాళ్లు కంటున్న కలలు సాకారం అయ్యే విధంగా ప్రతి గ్రామం కూడా ఒక ఎర్రవల్లిలా మార్చాలని ప్రజలు కోరుకుంటున్నారు. ముఖ్యమంత్రిగారి నియోజక వర్గంలో పాత ఇళ్లలను కూలగొట్టి కొత్తగా కట్టించి చూపించడం కాకుండా ప్రతి గ్రామంలో కూడా అదే విధంగా కట్టే విధంగా చేయాలని చెప్పి మీ

ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కలలు కనండి, కలలు సాకారం చేసుకోండని అబ్దుల్ కలాం గారు చెప్పారు. నిరుపేదలు కలలు కనడమే కాదు. ఈ చర్చ ద్వారా వాళ్ల కలలు సాకారం అయ్యే విధంగా ఎవరైతే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు అర్హత కలిగి ఉన్నారో, వాళ్లకు ఇళ్లు నిర్మించే విధంగా గతంలో ఇళ్లు కట్టుకొని బిల్లులు రాక స్లాబ్ లెవల్‌లో బేస్‌మెట్ లెవల్‌లో ఉండి వర్షానికి తడుస్తూ, చలికి వణుకుతూ ఎండకు బాధపడుతున్న ఆ నిర్భాగ్యులకు ఇళ్లు ఇచ్చే విధంగా చూడాలని మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇప్పుడే ఒవైసి గారు కూడా చెప్పారు. మీకు కూడా ఈ ప్రశ్న పంపుతున్నాను. ముఖ్యమంత్రిగారు రెండు లక్షల యాభై వేల ఇళ్లు అర్హత కలిగిన వాళ్లకు మంజూరు చేశాము. వివిధ దశల్లో ఇన్ని కడుతున్నాము. ఇన్ని ఉన్నాయని చెప్పారు. కానీ, గృహనిర్మాణ శాఖ ప్రశ్న దానికి సమాధానం హౌసింగ్ డిపార్ట్‌మెంట్ ఇచ్చింది. ఈ పత్రాన్ని మీకు పంపుతున్నాము. వాళ్లు 107982 జిహెచ్ఎంసి జిల్లాల్లో అర్హత కలిగిన దరఖాస్తులు వస్తే 51వేలు అర్హత కలిగినవని చెప్పారు. ముఖ్యమంత్రిగారు రెండున్నర లక్షలు మేము మంజూరు ఇచ్చామని చెప్పిన తర్వాత గృహ నిర్మాణ శాఖ మన అసెంబ్లీలోనే ఈ సమావేశంలోనే ఈ రకమైన సమాధానం ఏరకంగా ఇచ్చారో మీరు సమాధానం చెప్పాలి. ఇదే సభలో మేము, అన్ని పార్టీ సభ్యులు పేరు మీద ఈ ప్రశ్న ఉత్పన్నమైయింది. ఈ రకమైన సమాధానం ఇదే సభకు గృహనిర్మాణ శాఖ పంపించడం జరిగింది. నేను ఈ సమాధాన్ని పంపిస్తున్నాను. దయచేసి మీరు పరిశీలించండి. ఇది సభను మిస్‌లీడ్ చేసినట్లు అవుతుంది. అందుకని దీని మీద చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ రోజు ప్రధానంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి కేవలం కాంట్రాక్టర్ల పాత్ర మీదనే ప్రభుత్వం చెప్పడం జరిగింది. రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేలో 22లక్షల మంది నిరుపేదలకు ఇళ్లు కావలసిన అవసరం ఉందని ఒక ప్రక్కన తేల్చిన తర్వాత ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో రెండు లక్షల అరవై వేల ఇళ్లు మంజూరు చేసి 14224 ఇళ్లకు టెండర్లు ఖరారై ఇప్పటికి కేవలం పూర్తయింది 1217 ఇళ్లు మాత్రమే. అంటే ఈ ప్రభుత్వం 22లక్షల మంది నిరుపేదలను గుర్తించి పది లక్షల ఇళ్లు కడుదామని లక్ష్యంగా పెట్టుకొని రెండులక్షల యాభై వేల ఇళ్ల కోసం మంజూరు ఇచ్చి ఇప్పటికి కేవలం పూర్తి చేసింది 1217 అయినప్పుడు ప్రభుత్వం యొక్క టార్గెట్‌ను ఏ రకంగా రీచ్ అవుతారు. నిరుపేదలు కలలు కంటున్న ఆ కల ఎప్పుడు మీరు సహకారం చేస్తారో సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లు నాలుగులక్షల తొంబై ఏడు వేల మంది అర్హత కలిగినవని తేల్చారు. వాళ్లు గత రెండున్నర సంవత్సరాలుగా నిరుపేదలు ఇటు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు లేక ఇందిరమ్మ ఇళ్లలో బిల్లులు చెల్లించలేక వాళ్లు ఇబ్బంది పడుతున్నారు. ఇదే సభలో చాలా సార్లు చర్చ జరిగింది. వాళ్లు తక్షణమే మీకు బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఇప్పుడు ఆన్‌లైన్‌లో వచ్చిన ఇళ్లులు కొన్ని ఉన్నాయి. ఇంకా ఈ ఇందిరమ్మ ఇళ్లులు కూడా నిరుపేదలు ఎన్నికల కోడ్ వచ్చినప్పుడు కట్టుకున్న ఇళ్లులు కొన్ని ఉన్నాయి. అందుకని వాటిని కూడా ఏ రకంగా మీరు ఆ నిరుపేదలను అధికారులు ఆర్‌డిఓ కానీ ఎమ్ఆర్ఓకానీ ఇతర అధికారులతో ఒక కమిటీని వేసి మీ గ్రామీణ ప్రాంతంలో సర్వే చేయించి అర్హత కలిగినటువంటి వాళ్లను చేర్చడం జరిగింది. తేల్చిన తర్వాత ఇప్పటి వరకు రెండున్నర సంవత్సరాలుగా ఆ నిరుపేదలు చాలా ఇబ్బంది పడుతున్నారు. వాళ్లకు సంబంధించి కూడా మీరు ఏమి చేయబోతున్నారు. ఎప్పటిలోగా బిల్లులు చెల్లించాలని మీరు అనుకుంటున్నారో ఈ సభ ద్వారా వారికి కూడా ఒక భరోస ఇవ్వాలని ఈ ప్రభుత్వానికి నేను సూచిస్తున్నాను.

**2.20 మ.** అగ్నిప్రమాదాలలో చాలా ఇళ్లు కాలిపోయాయి. అలా కాలిపోయిన ఇందిరమ్మ ఇళ్లు ఈ డబుల్ బెడ్‌రూం స్కీమ్‌లో కవర్ కాలేదు, అలాగే వాటికి ఐ.ఓ.ఎమ్. మంజూరు కాలేదు. ఇళ్లు కాలిపోయిన వారు ఈ రెండున్నర సంవత్సరాలలో నా నియోజక వర్గంలో కూడా చాలా మంది ఉన్నారు. మేము జిల్లా కలెక్టర్ గారికి కూడా తెలియజేశాము. అగ్ని ప్రమాదానికి గురైన బాధితుల పట్ల మానవతా దృక్పదముతో ఉండాల్సిన అవసరం ఉన్నందున దీని మీద కూడా ఒక నిర్ణయం తీసుకోవాలి. మా ఖమ్మం ఉమ్మడి జిల్లాలోనే వైరా, అశ్వరావు పేట, భద్రాచలం, ఇల్లందు, పినపాక నియోజక వర్గాలలో గిరిజన ప్రాంతలున్నాయి. అక్కడ 1/70 యాక్టు ఉన్నప్పటికీ స్థలాలు దొరక్క చాలా మంది నిరు పేదలు ఇబ్బంది పడుతున్నారు. అక్కడ ఉన్న నిరుపేదల కోసం త్వరగా స్థలాలను సేకరించాల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఖమ్మంలో గాని, మా సత్తుపల్లిలో గాని గతంలో కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి గారు ఇళ్ల స్థలాలు చూడకుండానే బహిరంగ సభలో పట్టాలు ఇవ్వడం వల్ల, ఇప్పుడు మేము ఏ వార్డుకు వెళ్లినా కూడా వారు ఆ పట్టాలని చూపిస్తున్నారు. ఈ మున్సిపాలిటీ ప్రాంతాలలో కూడా ఇళ్ల స్థలాల సమస్య ఉన్నది.

గ్రామీణ ప్రాంతాల్లో కూడా 1/70 ఏరియాల్లో ఇళ్ల స్థలాలు దొరక్క, డబుల్ బెడ్‌రూం పథకం మూలన పడింది. సొంత ఇళ్లస్థలం ఉండి కూడా ఇళ్లు కట్టుకోలేనటువంటి వారికి, ప్రభుత్వం ఏదైనా సహాయం చేసే అవకాశం ఉంటే చూడాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఖమ్మం మరియు వరంగల్ జిల్లాల్లో పర్యటించినప్పుడు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కంటే అదనంగా డబ్బు వెచ్చించి పత్రికా విలేకరుల కోసం ఇళ్లు కట్టిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వాటికి సంబంధించి కూడా ముఖ్యమంత్రి గారు తగు ప్రకటన చేయాలని కోరుతున్నాను. ఇళ్ల నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు కాకుండా జిల్లా కలెక్టరు గారికి ఇచ్చినందున అందులో ఎలాంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షించాలని కోరుతున్నాను. గృహ నిర్మాణ శాఖలో ఉన్న 1,179 మంది ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలి. గత ప్రభుత్వం మా ఖమ్మం జిల్లాలో రాజీవ్ స్వగృహ క్రింద కట్టిన ఇళ్లు నిరుపయోగంగా ఉన్నాయి. రాష్ట్రంలో మిగతా ప్రాంతాల్లో కూడా రాజీవ్ స్వగృహ క్రింద పూర్తి అయిన ఇళ్లను ఏ రకంగా వినియోగంలోకి తెస్తారు. చాలా దళిత వాడల్లో 20 ఏళ్ల క్రితం ఇచ్చిన ఇళ్ల స్థలాలే ఉన్నాయి. ఈ రోజు చాలా కుటుంబాలు పెరిగి పోయి ఇళ్ల స్థలాల సమస్య ఏర్పడింది కాబట్టి, వారికి సంబంధించి స్థలాలు కొనుగోలు చేయడానికి ముఖ్యమంత్రి గారు ఒక నిర్ణయం తీసుకొని సమస్య పరిష్కరించాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి(నల్గొండ): అధ్యక్షా, మీరు అధికారంలోకి రావడానికి తెలంగాణ కోసం 14 సంవత్సరాలు మీరు చేసిన పోరాటం కన్నా ముఖ్యమైన కారణాలున్నాయి. రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల రుణ మాఫీ ఒకటి, డబుల్ బెడ్ రూం పథకం ద్వారా పేద ప్రజలకు సొంత ఇళ్ల నిర్మాణం రెండు. ఎన్నికల ప్రచారంలో గౌరవ ముఖ్యమంత్రి గారు 107 బహిరంగ సభల్లో, సమావేశాల్లో చెప్పిన విధానం చూసి ప్రజలు మిమ్మల్ని గెలిపిస్తే మీరు అధికారంలోకి వచ్చారు. మీరు చెప్పినట్లుగా రైతులకు రుణ మాఫీ చేయలేక పోయారు. సొంత ఇల్లు పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక. అలాంటిది ఇంటి సమస్యను కూడా మీరు నీరు కార్చారు. ఈ రోజు ప్రజలు మీరు ఇళ్లు కడతారా లేదా అని మమ్మల్ని కూడా ప్రశ్నించడం జరుగుతోంది. ఎందుకంటే రెండున్నర సంవత్సరాలలో మనం కట్టింది 1,200 ఇళ్లు మాత్రమే. మిగిలింది ఇంకా రెండు సంవత్సరాలు. ఈ రెండు సంవత్సరాలలో, మీరు చెప్పినట్టుగా రెండు లక్షల అరవై ఇళ్లలో లక్ష ఇళ్లు కూడా కట్టలేరని మీ ద్వారా ఈ ప్రభుత్వానికి చెబుతున్నాను. ఎందుకంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయంలో గాని, మీరు ఇచ్చే రేటు విషయంలో, స్థలాల విషయంలో, లబ్ధిదారులను సెలక్టు చేసే అంశాలను దృష్టిలో పెట్టుకుంటే మీరు లక్ష ఇళ్లు కూడా కట్టలేరు. మీరు వాస్తవాలను ఒప్పుకోవాలి.

ఒకవేళ మీరు ఈ రెండున్నర సంవత్సరాలలో చెప్పిన విధంగా రెండు లక్షల అరవై వేల రెండు పడకల ఇళ్లు కట్టించినట్లైతే కాంగ్రెసు పార్టీ పక్షాన మేము ఎన్నికలలో పోటీ చేయము. యునానిమస్‌గా టి.ఆర్.ఎస్. పార్టీనే గెలిపించి మళ్లీ కె.సి.ఆర్. గారే ముఖ్యమంత్రి అయ్యే విధంగా మేము పోటీ నుంచి తప్పుకుంటాము. ఛాలెంజ్ కాదు, ఉన్న వాస్తవాలు చెబుతున్నాను. ఈ విషయం మా పి.సి.సి. అధ్యక్షుల వారికి కూడా ముందే చెప్పాను. మీరు కట్టలేరు కాబట్టి చెబుతున్నా ను. మీరు 50 వేల ఇళ్ల కంటే ఎక్కువ కట్టలేరు. ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు. ఇల్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు అన్నట్లుగా ఈరోజు ఉన్న పరిస్థితుల్లో ఇల్లు కట్టడమంటే చాలా కష్టం. మీరు రెండున్నర సంవత్సరాలలో కట్టిన 1200 ఇళ్లకు ఇప్పుడున్న రేట్ల ప్రకారం, సిమెంటు కంపెనీతో అగ్రిమెంటు తీసుకున్నామని చెప్పారు. ఆ రేటుకు ఎవరూ కూడా సప్లై చేయరు. ఒకవేళ సప్లై చేసినా లబ్ధిదారులను సెలక్ట్ చేయడంలో సమస్య వస్తుంది. ఈ 1,200 ఇళ్లు కట్టింది కూడా ఎర్రవల్లి, నర్సంపేట, హరీష్ రావు గారి నియోజక వర్గంలో 6 లేక 7 వందలు కడుతున్నారేమో. ఐ.డి.హెచ్. కాలనీలో ఇళ్ల నిర్మాణమప్పుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ గారు టి.డి.పి.లో ఉండేవారు ఇళ్లనిర్మాణం అవగానే టి.ఆర్.ఎస్.లోకి వచ్చారు.

ఎర్రవల్లిలో మీరు కట్టిన ఇళ్లకు ఒక ఇంటికి దాదాపు రూ.7 నుంచి 8 లక్షలు ఖర్చైంది. మీరు టెండర్లు పిలిచింది రూ.5 లక్షలకు, మీరు పిలిచిన టెండర్లకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఈ పరిస్థితుల్లో ప్రజలను ఎక్కువ కాలం భ్రమలో పెట్టకుండా వాస్తవాలు చెబితే మంచిది. ఆ ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే సంతోషమే, ఎందుకంటే పేదవారు బాగుపడాలి. తెలంగాణ వచ్చింది. ఈ సంవత్సరం ఎన్ని ఇళ్లు కడతారు, ఎక్కడెక్కడ కడతారో తెలియజేయాల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. లబ్ధిదారులతో ఎమ్.ఎల్.ఎ.లను కల్పించుకోవద్దన్నారు, సంతోషం, మాకు అవసరం లేదు. మీరు అధికారుల ద్వారా, బ్రోకర్లు మీడియేటర్లు లేకుండా ఇళ్లనిర్మాణం పూర్తి చేయండి. గతంలో కూడా అక్రమాలు జరిగాయని ముఖ్యమంత్రి గారి ప్రసంగాలు మా ప్రభుత్వాన్ని ఎక్కువ విమర్శించడానికే సరిపోయింది. అప్పుడున్న రేట్లు మొత్తం రూ.11 వేల కోట్లు అన్నారు. అప్పటి ధరకు ఇప్పటి ధరకు చూస్తే రూపాయి

విలువ పెరుగుతోంది. అప్పటి రూ.20 వేలు ఇప్పటి రూ.2 లక్షలతో సమానం. మీరు అధికారంలోకి రావడానికి చెప్పిన కె.జి. టు పి.జి.ని ఎవరు కూడా నమ్మలేదు. రెండు పడకల ఇళ్ల గురించే మీకు ఓటు వేశారు. ఈ ఇళ్లు కట్టిస్తామని ఎవరు కూడా చెప్పరు. లక్ష కోట్ల బడ్జెట్ అది.

ఈ సంవత్సరం ప్రభుత్వ ప్లానింగ్ ప్రకారం ఎన్ని కడతారు, వచ్చే సంవత్సరం ఎన్ని కడతారు ఈ రెండు సంవత్సరాలు పోగా, మిగిలిన 6 నెలలు ఎలక్షన్స్ కోసం పోతాయి. 2018 నుంచి ఎలక్షన్ ఇయర్. డీమానిటైజేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉందో అందరికీ తెలుసు. రాష్ట్ర రెవెన్యూ, పెంచిన జీతాలు, జీతాలతో పాటు మనకున్న వృద్ధాప్య పెన్షన్లు చిన్న చిన్న స్కీమ్‌లు తప్ప మీరు ఎక్కువ చేయలేరు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం కోసమే మనము బయటకు వెళుతూ ప్రైవేట్ బ్యాంకులను కూడా అప్రోచ్ అవుతున్నాము. మిషన్ భగీరథ ముఖ్యమైన స్కీమ్. మిషన్ భగీరథ ద్వారా నీళ్లు ఇవ్వకపోతే ఓట్లు అడగమని మీరు ఎన్నికల ముందు చెప్పలేదు. పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించి వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతామని చెప్పడంతో ప్రజల్లో మీ మీద నమ్మకం కలిగింది.

2.30 ము. మీరు కట్టలేరు కాబట్టి చెబుతున్నాను. నల్గొండలో రాజీవ్ స్వగృహ కార్యక్రమం కింద యాభై ఇళ్లకు సంబంధించి రూ. 20-30 కోట్లు ఖర్చుపెట్టారు. వాటిని పూర్తి చెయ్యలేదు. రాజీవ్ టౌన్‌లో మాత్రం పూర్తి చేశారు. ముఖ్యమంత్రి గారు మంచి ఉద్దేశ్యంతో చెప్పారు. పేద ప్రజలు నమ్మారు, ఓటు వేశారు. ఇప్పుడు కూడా కట్టమని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : చెప్పిందే చెబుతున్నారు.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి : చెప్పింది చెబితేనే కొంచెం అర్థం అవుతుంది. హరీష్‌రావు గారు సిద్ధిపేట్‌లో కడుతున్నారు. మా దగ్గర పేద ముస్లిమ్స్‌కి సంబంధించి ఒకొక్క ఇంట్లో నాలుగు కుటుంబాలున్నాయి. సిద్ధిపేట్‌లో, ఎర్రవల్లిలో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు కడుతున్నారు మన సంగతి ఏమిటని మమ్మల్ని అడుగుతున్నారు. మీరిచ్చిన వాగ్దానాలు నిలుపుకునే విధంగా ఉండాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. రెండు లక్షల అరవై ఇళ్లలో రెండు లక్షల ఇళ్లు కట్టినా చాలు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం క్యాంప్ ఆఫీసును ఎనిమిది నెలల్లో 150 గదులతో సీఎం గారి ఇల్లు కట్టారు. మేము గర్వపడుతున్నాము. మాకు చూసే అవకాశం లేదు. నేను అడ్వైజ్ చేస్తున్నాను. క్యాంప్ ఆఫీస్ కమ్ రెసిడెన్స్ అది. ఫెసిలిటీస్ ఉండాలి. 8 నెలల్లో స్పీడ్‌గా మీరు ఇల్లు కట్టుకున్నారు. మీరంటే మీ ఇల్లు కాదు, రేపు ఎవరు ముఖ్యమంత్రిగా వచ్చినా వారికీ అదే ఇల్లు. రెండున్నర సంవత్సరాలలో 1200 ఇళ్లు కట్టారు. ముఖ్యమంత్రి గారు అంత మంచి ఇల్లు కట్టుకున్నారు. మార్కెట్ వాల్యూ ప్రకారం ల్యాండ్ వాల్యూతో కలిపి రూ. 400 కోట్లు ఉంటుంది. పేదవాడికి ఇల్లుంటే ధైర్యంగా బతుకుతాడు. గ్రామానికి కనీసం 2-3 ఇళ్లు వచ్చే విధంగా చూడాలి. నియోజకవర్గానికి 400 ఇళ్లు ఇస్తామన్నారు. అవి వచ్చే రెండు సంవత్సరాలలో పూర్తి చెయ్యాలని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సీఎం గారి క్యాంప్ ఆఫీస్ అంటే రేపు ఎవరు సీఎంగా వచ్చినా అది పర్మినెంట్‌గా ఉంటుంది. మా దగ్గర మైనార్టీ వర్గాల వారు ఎక్కువగా ఉన్నారు. ఒకొక్క ఇంట్లో నాలుగు కుటుంబాలుంటున్నాయి. రాజీవ్ స్వగృహ కార్యక్రమానికి సంబంధించి 80 కట్టిన ఇళ్లకు రూ. 20 కోట్లు ప్రభుత్వం ఖర్చు పెట్టినప్పటికీ ఆ విషయంలో ప్రభుత్వం ఇప్పటికీ నిర్ణయం తీసుకోలేదు. కామారెడ్డి నియోజకవర్గం గురించి గంపా గోవర్ధన్ గారు చెప్పారు. కట్టిన ఇళ్లకు సంబంధించి ముప్పై మాసాల నుండి నిర్ణయం తీసుకోలేదు. అవి ఫోర్ బెడ్ రూమ్ హౌసెస్ అధ్యక్షా. దానిమీద నిర్ణయం తీసుకోడానికి రెండున్నర సంవత్సరాలు పట్టింది. తెలంగాణలోని ప్రజలు చాలా ఆశలు పెట్టుకున్నారు. దీనిని నిలబెట్టుకోవాలని, ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఏ ఊరికి వెళ్లినా సరే, మాకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కావాలని అడుగుతునారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రి కాకముందు ఆయన ఎక్స్‌ప్లెయిన్ చేసిన విధానం ప్రజలకు నచ్చింది. అల్లుడు వస్తే ఎక్కడుండాలి, కొడుకు వస్తే ఎక్కడుండాలి అని అన్నారు. ఆ కోరిక నెరవేర్చాలి. తెలంగాణ పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టించాలని, ఆ హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ విధంగా రెండు లక్షల అరవై ఇళ్లు కట్టినట్లయితే మేము చెప్పినట్లుగా వచ్చే ఎన్నికలలో పోటీ చేయకుండా మిమ్మల్ని గెలిపిస్తాము.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, వీకర్ సెక్షన్స్ హౌసింగ్ ప్రోగ్రామ్, డబుల్ బెడ్ ఇళ్ల నిర్మాణం విషయానికి సంబంధించి డి.కె.అరుణ గారు, అక్బరుద్దీన్ గారు, లక్ష్మణ్ గారు, వెంకటవీరయ్య గారు, గంపా గోవర్ధన్ గారు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు మాట్లాడారు. సభ్యులందరికీ నేను మనవిచేస్తున్నాను. విషయాన్ని పరిశీలించడంలో, విషయాన్ని ప్రాజెక్ట్ చెయ్యడంలో కాంగ్రెస్ పార్టీ మైండ్‌సెట్ గురించి స్పష్టంగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారి మాట ద్వారా బయటపెట్టుకున్నారు. ఏదైనా చెబితే అతికినట్లుండాలి. ప్రజలు

నమ్మేటట్లు ఉండాలి. ఇంత అభాసుపాలయ్యేటట్లు, డైరెక్ట్‌గా , ముఖ్యమంత్రి సభలో ఉన్నప్పుడు, అల్పంగా ముఖ్యమంత్రి నివాసం గురించి మాట్లాడారు. ముఖ్యమంత్రి గారి నివాసంలో 150 గదులు ఎక్కడైనా ఉంటాయా అధ్యక్షా? కాంగ్రెస్ పార్టీ వాళ్లు చూపిస్తారా? ఇది పద్ధతా? ఎంత అక్కసు వాళ్ల మైండ్‌లో ఉందో బయటపడుతుంది. ముఖ్యమంత్రి నివాసం గురించి ఎంత పేలవంగా మాట్లాడుతున్నారో! సందర్భం వచ్చింది కాబట్టి డెఫినెట్‌గా చెప్పాలి. యస్. కష్టపడి, ప్రాణాల మీదకు తెచ్చుకొని తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము. అనుకున్న విధంగా ఈ రాష్ట్రం, అద్భుతమైన ఆర్థిక ప్రగతి ఉన్నటువంటి రాష్ట్రం. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు ఆయన్ని కూడా విమర్శించారు. అంతకుముందు ఏ ఒక్క ముఖ్యమంత్రి గారికి డెజిగ్నేటెడ్ హౌస్ లేదు. ఇంత పెద్ద ఆంధ్రప్రదేశ్‌లో ఏం జరిగింది? హైదరాబాద్‌లో జాగాలేక కాదు. నిజాం నవాబు మనకు లక్షల ఎకరాల భూమి ఇచ్చి వెళ్లారు. ఇదేమి భావ దరిద్ర్యమో ఏమిటో ముఖ్యమంత్రి గారికి నివాస భవనం లేదు. భారతదేశంలో అనేక రాష్ట్రాలున్నాయి. వెళ్లి చూస్తే తెలిసిపోతుంది. ముఖ్యమంత్రి గారి నివాసం దగ్గర ఏం జరుగుతుంది? వందల మంది అధికారులు, ఎంఎల్ఏలు, ఎంపీలు, పొద్దున లేస్తే పథకాల రివ్యూలు, రూపకల్పనలు జరుగుతుంటాయి. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు కట్టిన దాంట్లోనే నేను మొన్నటి దాకా నివాసం ఉన్నాను. నిన్న కాక మొన్నే మారాను. క్యాంప ఆఫీస్‌లో ముఖ్యమంత్రి గారి కార్ లోపలకి వెళ్తుంది, మిగతా కాన్వాయ్ బజారులో ఉంటుంది. వారు అప్పుడు ఎందుకు ఆలోచించలేదో తెలీదు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటి దగ్గర ఫస్ట్ కావలసింది పార్కింగ్ ప్లేస్ అధ్యక్షా. 200-300 కార్లు పార్క్ చేసే విధంగా , కలెక్టర్స్ కాన్ఫరెన్స్ పెట్టుకున్నా, ఇంకో కాన్ఫరెన్స్ పెట్టుకున్నా మరొక చోటికి వెళ్లకుండా అదే విధంగా ప్రజలు వస్తే ప్రజలను కలుసుకోడానికి మంచి హాల్‌తోబాటు క్యాంప్ ఆఫీసును రూ. 36-37 కోట్లతో నిర్మించడం జరిగింది. కేసీఆర్ తరువాత అందులో ఎంతో మంది ముఖ్యమంత్రులు ఉంటారు. తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి నివాసం అది, కేసీఆర్ నివాసం కాదు. కేసీఆర్ సొంత భవనం కాదు. అది తెలంగాణ ప్రజల ఆస్తి. అక్కడికి విదేశీయులు వచ్చినా, పక్క రాష్ట్రాల వాళ్లు వచ్చినా, మన రాష్ట్రం యొక్క ప్రొఫైల్ తెలుపుతుంది. That is pride of telangana. తెలంగాణ రాష్ట్రం యొక్క గౌరవం తెలిపే ప్లేస్ అది. 150 రూమ్స్ కట్టారా? 150 రూమ్స్ ఉంటాయా? ఇదేం భావ దరిద్ర్యం? ఈ పద్ధతిని మార్చుకుంటే మంచిది జానారెడ్డి గారు. ఇంత దిగజారుడితనం మంచిది కాదు. ఎవరికి మంచిది కాదు. మాట్లాడితే ఒక అంచనా ఉండాలి. ఎన్ని రూమ్స్ ఉన్నాయని అక్కడ పనిచేసే వాడిని అడిగినా చెబుతాడు.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (మైక్ లేకుండా) : పేపర్స్‌లో రాశారు.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : పేపర్స్‌లో రాస్తే దాని గురించి అసెంబ్లీలో మాట్లాడతారా అధ్యక్షా? ఏం వాల్యూ అండీ? ముఖ్యమంత్రి ఇంటికి వాల్యూ ఉంటుందా అయ్యా? చేసిన కామెంట్‌కి విచారించాలి. సభ్యుడు రియలైజ్ కావాలి. దీనికి పెద్ద నోరు పెట్టుకొని మాట్లాడం ఏమిటి? I am not yielding. నీ గొప్పతనం ఏమిటో దేశానికి తెలిసిపోయింది. నువ్వు మాట్లాడింది ఏమిటో, నేను మాట్లాడింది ఏమిటో బయట టెలికాస్ట్ అయ్యింది? ఇంకెందుకు.

రెండవది, ఇంకొక మాట చెబుతాను. ఆయన పార్టీకి చెప్పుకున్నాడో లేక ఆయనకి చెప్పుకున్నాడో గాని ఆయన రాజకీయ భవిష్యత్తు ఆయనే పోగొట్టుకున్నాడు. This is beyond doubt. ఒక భ్రాంతిలో, నెగటీవ్ మైండ్ సెట్‌లో, మీరు అరవైవేల ఇళ్లు కట్టలేరని, లక్ష ఇళ్లు కట్టలేరని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని పథకం ఇది.

**2.40 మ.** ఈ పథకాన్ని మేం ప్రారంభించకముందు అంతులేని అవినీతి ఆ శాఖలో జరిగింది. 1200 ఇండ్ల మాత్రమే కట్టారని వారు చెబుతున్నారు. నేను నా స్టేట్‌మెంటులో చాలా సవివరంగా చెప్పిందేమిటంటే ఇప్పటివరకు ఎన్ని ఇండ్ల నిర్మాణం జరిగి ప్రజలు దాంట్లలోకి వెళ్లారు? ఎన్ని ఇండ్లు ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి, అనుకున్నంత స్పీడుగా ఇండ్ల నిర్మాణం కాకపోవడానికి గల కారణాలేంటి? టెండర్లకు రెస్పాన్స్ ఎందుకురావడం లేదనే విషయాలన్నింటి గురించి చెప్పాను. ప్రతిపక్షసభ్యులు పరిశోధనచేసి పట్టుకున్నట్లుగా చెబుతున్నారు.

అరుణ గారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. నేను దానిని కరెక్ట్ చేస్తున్నాను. ఇందిరమ్మ ఇండ్లు గానీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు గానీ వందకు వందశాతం పారదర్శకంగా ప్రభుత్వం ముందుకు పోతున్నది. అరుణ గారికి ఒక అపోహ వచ్చింది. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఇవ్వకుండా ఉండటానికి ఎంక్వైరీ వేశారని అన్నారు. అది కరెక్ట్‌కాదు. ఇప్పటివరకు దాదాపు రూ.336 కోట్లు చెల్లించాం. ఇంకొక రూ.1100 కోట్ల పైచిలుకు దానికి ఖర్చు అవుతాయని చెప్పాను. రూ.1500 కోట్లతో ఇందిరమ్మ ఇండ్లనిర్మాణం జరుగుతున్నది. రూ.550 కోట్లు సెటమ్‌నీని రెడీగా ఉంచామని చెప్పాను. వారు ఇంకొక మాట కూడా ఇన్‌కరెక్ట్‌గా చెప్పారు. 56వేల పైచిలుకు ఇండ్లు ఇప్పటికే పూర్తిచేసి పేమెంటు కూడా చేసినట్లుగా నేను సభకు సమర్పించిన స్టేట్‌మెంట్లో కూడా ఉన్నది. మిగతా ఇండ్లు కూడా కంప్లీషన్ స్టేజికి

వస్తున్నాయి. రూ.1500 కోట్లతో ఇందిరమ్మ ఇండ్లనిర్మాణం నిరాటంకంగా జరుగుతున్నది. ఎవరైతే ఎలిజిబుల్ ఉన్నారో వారికి పేమెంట్లు చెల్లిస్తున్నారు.

రెండవది సుమారు రూ.10వేల డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాన్ని రూ.500 కోట్లతో చేస్తున్నాము. వెంకట్‌రెడ్డి గారికి తెలియదో లేదంటే వారికి కనబడలేదేమో గానీ వారి జిల్లాలోని సూర్యాపేటలో కూడా పెద్దఎత్తున డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం జరుగుతున్నది. ఇప్పటివరకు 14వేల డబుల్ బెడ్‌రూం ఇండ్లకు టెండర్ల ప్రక్రియ పూర్తయింది. మిగతా వాటికి కాలేదు. మిగతా వాటికి ఎందుకు కాలేదనే దాని గురించి నేను చెప్పిన రీజన్ ఏమిటంటే బయట ప్రభుత్వం ప్రతిపాదించిన అనేక పథకాలలోనే అద్భుతమైన బిజినెస్ వారికి ఉన్నది. ఒక్కొక్క కాంట్రాక్టరు దగ్గర సుమారు రూ.10వేలు, రూ.12వేల కోట్ల పనులు ఉన్నాయి. అక్కడ మార్జిన్ ఎక్కువ ఉంటుంది. డబుల్ బెడ్‌రూం ఇండ్లలో మార్జిన్ తక్కువ ఉంటుంది. నేనే పెద్ద కంపెనీల వారిని పిలిచి మాట్లాడాను. ఈ మధ్యనే పూర్తిస్థాయిలో దీని గురించి సమీక్షచేశాను. వీటికి నిధుల కొరత కూడా లేదు. రూ.17వేల 600 కోట్లు ఆల్‌రెడీ టైఅప్ అయి ఉంది. ప్రధానమంత్రి గ్రామీణ గృహ యోజన కింద ఒక స్కీం ఉంటే దానిని నిన్ననే సంతకంచేసి పంపించడం జరిగింది. కేంద్రం కూడా ఎన్ని నిధులైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. ఇప్పుడు మనం సడన్‌గా టేకాఫ్ చేస్తే పెట్టుకున్న రూ.2 లక్షల 50వేల టార్గెట్ చేయడానికి మేం కూడా స్ట్రేటజీ వేసుకున్నాం.

చాలామంది సభ్యులు మాట్లాడుతూ మా ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాన్ని ప్రకటించినందుకే GHMCలో ప్రజలు ఓట్లువేసి గెలిపించారని అన్నారు. మేం దానిని కాదనడం లేదు. తప్పనిసరిగా జంటనగరాల ప్రజలు ఆశిస్తున్నట్లుగా వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాన్ని చేపడతాం. హైదరాబాదు నగరంలో ఒక ట్రిక్కీ సిచ్యుయేషన్ ఉన్నదేమిటంటే వారు ప్రస్తుతం నివాసముంటున్న దగ్గరనే డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టాలని అన్నిచోట్ల ఇన్సిస్ట్ చేస్తున్నారు. అక్కడ ఎంతమందిలబ్ధిదారులున్నారు? ఎన్ని ఫ్లోర్‌లు కడితే వారిని అక్కడ అకామడేట్ చేయగల్గుతామనే విషయంపై ఎగ్జామినేషన్ జరుగుతున్నది. అది పోను ఎక్కడ ఏం లేకుండా ఉండి ఇంటికోసం దరఖాస్తు చేసుకున్న వారి కోసం హౌసింగ్ బోర్డు తదితర ప్రభుత్వ సంస్థల దగ్గర ఉన్నటువంటి 650 ఎకరా భూమిని ఇప్పటికే రెడీచేసి పెట్టుకున్నాము. ఏజెన్సీలు ఫిక్సప్ అయి టేకప్ చేస్తే తప్పనిసరిగా దానినిముందుకు తీసుకపోతాం.

వెంకట్‌రెడ్డి గారు తనయొక్క రాజకీయ భవిష్యత్తు ఖరాబు చేసుకున్నాడని చెప్పాను. రూ.2 లక్షల 60వేలని కాకుండా దానికి మించి కూడా డబుల్ బెడ్‌రూం ఇండ్లను కట్టి చూపిస్తామని మనవి చేస్తున్నాను, అందులో మీకెవరికీ అనుమానం అవసరం లేదు. వారికి ఆత్మ విశ్వాసం లేకపోవచ్చు కానీ మాకున్నది. వీటికున్న బాలారిష్టాలను అధిగమించాం. ప్రభుత్వం ఇందులో ఉన్న ఇబ్బందులను కనిపెట్టింది. మీరు నిరాశలో ఉండొచ్చు కానీ మేం మాత్రం లేము. ప్రభుత్వమే డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణంలో జరుగుతున్న ఆలస్యానికి గల కారణాలను కూడా చెప్పడం జరిగింది. గత ప్రభుత్వాలు చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి అనేక పేర్లు పెట్టారు అవి రాజీవ్ గృహకల్ప, రాజీవ్ స్వగృహ ఇంకా కొన్ని పేర్లు పెట్టారు. అవి వేరియస్ స్టేజెస్‌లో ఉన్నాయి. వాటన్నింటిని మేం కొనసాగిస్తున్నాము. వాటికి డబ్బులు టైఅప్ చేశాము. ఎంప్లాయీస్‌ను పిలిచి ఎంప్లాయీస్‌కు ఇవ్వమన్నారు. దీని గురించి మన మాజీ చీఫ్ సెక్రటరీ గారు పది సమావేశాలు పెట్టారు. ఎలాగంటే అలా ఇండ్లు కేటాయించడానికి ప్రభుత్వానికి అధికారముండదు. మనం తీసుకున్న అప్పు ఎంత? దానికైన ఖర్చు గురించి శాసనసభకు చెప్పాలి, కాగ్‌కు కూడా వివరణనివ్వాలి. ఉద్యోగులను పిలిచి అడిగితే తక్కువ డబ్బులకు ఆ ఇండ్లను ఇస్తే తీసుకుంటామని చెప్పారు. కాబట్టి ప్రభుత్వం ఒక పాలసీ డెసిషన్ తీసుకోవాలి. లేదంటే ఎందుకు ఉద్యోగులకు తక్కువకివ్వాల్సి వచ్చిందని కాగ్ క్వశ్చన్ చేస్తుంది. కాబట్టి అఫీషియల్ సిస్టంను స్యాటిస్‌ఫై చేస్తూ, లీగల్ ఫ్రేంవర్క్ స్యాటిస్‌ఫై చేస్తూ కాన్స్టిట్యూషన్ ఫ్రేంవర్క్‌లో చట్ట పరిధిలో వీటిని చేయాల్సి ఉంటుంది.

తప్పనిసరిగా రాజీవ్ గృహకల్ప, రాజీవ్ స్వగృహాలను కూడా పూర్తి చేయబోతున్నాము. JNNURM కింద తీసుకున్న ఇండ్ల గురించి మొన్ననే రూ.330 కోట్లు GHMC కి పర్మిషన్ ఇచ్చాం. ఆ డబ్బులు కూడా వాళ్లు తెచ్చుకున్నారు కాబట్టి అవి పూర్తి చేయబోతున్నారు. That is also coming to a conclusion. ఒక పీటముడి మాదిరిగా తయారు చేసిన ఈ హౌసింగ్ విధానాన్ని అతి భయంకరమైన అవినీతి చోటుచేసుకొని ఆ ప్రభుత్వమే థర్డ్‌పార్టీ ఎంక్వైరీ చేసి వందల మంది ఉద్యోగులను సస్పెండ్ చేసిన సందర్భంలో హౌసింగ్ కార్పోరేషన్‌ను మా ప్రభుత్వం ఒక పాలసీ ప్రకారం మూసివేసింది. దానిని ఎట్టి పరిస్థితులలో రివైవ్ చేయము. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలోనే ఈ ఇండ్ల నిర్మాణం చేస్తాము. హౌసింగ్ కార్పోరేషన్‌లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను తీసివేయడం జరిగింది. మిగిలిన ఉద్యోగులను వేరియస్ శాఖలకు

కేటాయించమని చెప్పాం. ఇప్పటివరకు సుమారు 500 మంది ఇతర శాఖలకు వెళ్లారు. మిగతావారు కూడా ఆప్షన్లు ఇచ్చారు. వారిని కూడా పంపిస్తాము. ఇక నుంచి ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నంతవరకు బలహీనవర్గాల గృహనిర్మాణం ఖచ్చితంగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలోనే జరుగుతుందని మనవి చేస్తున్నాను. That is the policy of the Government.

అక్బరుద్దీన్ గారు మాట్లాడుతూ చాలా విషయాలు చెప్పారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపుల గురించి సెలక్షన్ క్రైటేరియా ఏమిటని అడిగారు. గతంలో ఉన్న రాజకీయ జోక్యం, ఇంఛార్జ్ మంత్రి కోటా, ఎమ్మెల్యే కోటాల వంటివి తొలగించాం. గ్రామీణ ప్రాంత ఎమ్మెల్యేలైతే గ్రామాలు చెప్పవచ్చు. ఎందుకంటే వారి నియోజకవర్గంలో జరిగే అభివృద్ధిని ఎమ్మెల్యే గారు సమన్వయం చేసుకుంటారు కాబట్టి ఒక దగ్గర ఇండ్లు కట్టొచ్చు, ఒక దగ్గర రోడ్లు వెయ్యొచ్చు, ఇంకొక దగ్గర ఇంకొకటి చెయ్యొచ్చు కాబట్టి రకరకాల వెసులుబాటు కోసం గ్రామాలను సెలక్ట్ చేసే అధికారం ఎమ్మెల్యేలకున్నది. లబ్ధిదారుల ఎంపిక మాత్రం ఎమ్మెల్యేగారు పట్టించుకోరు. ఆ అపవాదం మనకొద్దని నేను మా అధికార పార్టీ ఎమ్మెల్యేలను రిక్వెస్ట్‌చేస్తే వారు సహరించారు. వారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రతిపక్షసభ్యులు కూడా దయచేసి సహకరించాలని కోరుతున్నాను. ఎందుకంటే గతంలో చాలా ఘోరం జరిగింది. మనమే ఎంక్వైరీ చేసి అవినీతి జరిగిందని ఒప్పుకున్నాం కాబట్టి సెలక్షన్‌కి సంబంధించి జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారుల బృందానికి అప్పగిస్తాం. మంచి అయినా, చెడ్డ అయినా బాధ్యత అధికారుల మీదనే ఉంటుంది. ఎక్కడైనా అక్రమాలు జరిగినట్లు ప్రూవ్ అయితే వారిమీద కఠినమైన చర్యలు తీసుకుంటాం.

రెండవది డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి రూ.7 లక్షలు సరిపోదు, రూ.9 లక్షలు చేయాలని చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వానికి కూడా ఒకసంపూర్ణమైన అవగాహన వచ్చింది. ప్రభుత్వం దగ్గర నిధులు ఉన్నాయి. GHMC కమీషనర్ గారు, మున్సిపల్ సెక్రటరీ గారు హైదరాబాదు స్ట్రేటజీ గురించి ఏ విధంగా చేయాలనే దాని గురించి ఒక అవగాహనకు వచ్చారు.

ఈ సమావేశాలు జనవరి మొదటి వారం తరువాత ముగుస్తాయని నేను అనుకుంటున్నాను. జనవరిలో కూడా వారం రోజులు సమావేశాలు జరగాలని నేను కోరుతున్నాను. చాలా విషయాల గురించి మేం ప్రజలకు చెప్పాల్సి ఉన్నది. చాలా కార్యక్రమాల గురించి ఇక్కడ చర్చ జరగాల్సి ఉంది. కాబట్టి జనవరి మొదటి వారం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత హైదరాబాదు శాసన సభ్యులను, శాసనమండలి సభ్యులను, పార్లమెంటు సభ్యులను పిలిచి ముఖ్యమంత్రిగారి 150 గదుల రెసిడెన్షియల్ భవనంలోని ప్రగతిభవన్‌లో సమావేశం ఏర్పాటు చేస్తాను. ఆరోజు మొత్తం భవనం కూడా చూపిస్తాను. ఆ భవనం ఎలా ఉన్నది, ఎవరి కోసం కట్టారనేది అర్థమవుతుంది. ఇది దేశానికి కూడా తెలియాల్సిన అవసరమున్నది. కాబట్టి ప్రగతిభవన్‌లోనే మునిసిపల్ శాఖ మంత్రిగారితోబాటు జంటనగరాల శాసనసభ్యులను, శాసనమండలి సభ్యులను, పార్లమెంటు సభ్యులను పిలిచి మీటింగ్ పెట్టి మాట్లాడి సలహాలు తీసుకుంటాను. ఎందుకంటే ఎవరి నియోజకవర్గానికి వారు బాధ్యులు. ఏ బస్తీలో ఇండ్లు కట్టాలనేది ప్రజాప్రతినిధులు చెబుతారు. ప్రయారిటీలు వారి దగ్గర ఉంటాయి. కాబట్టి ఎక్కడ పేదప్రజలు ఎక్కువ ఉన్నారనేది వారు చెబుతారు కాబట్టి ఆ అధికారాం సభ్యులకు ఉన్నది కాబట్టి అందరం కలిసి సమావేశమై ఆ కార్యక్రమాన్ని చాలా వేగంగా పూర్తి చేసుకుందామని మనవి చేస్తున్నాను.

2.50 మ. గ్రామాలు, పట్టణాల్లో కలిపి దాదాపు 15 లక్షల మంది అప్లికేషన్స్‌ను పెట్టుకుంటే చాలా తక్కువ మంది ఎలిజిబుల్ అని చెప్పారని గౌరవ సభ్యులు అక్బర్ గారు చెప్పారు. కానీ, వాళ్లందరు ఎలిజిబుల్ కాదని చెప్పలేదు. ఇమ్మీడియట్‌గా కట్టడానికి ఆస్కారం, జాగా, ఇబ్బంది లేదని చెప్పారు. వాళ్లను రిజెక్ట్ చేయలేదు, ఇన్ ఎలిజిబుల్ అని చెప్పలేదు. అండర్ ప్రాసెస్ అని చెప్పారు. మీకు రాంగ్ రిప్లై ఇచ్చారనుకుంటాను. అది కరెక్ట్ కాదు. దానిని కరెక్ట్ చేయిస్తానని గౌరవ సభ్యులు అక్బర్ గారికి తెలియజేస్తున్నాను. ఎంక్వైరీని ఇంత ఆలస్యం ఎందుకు చేస్తున్నారని అరుణగారు కరెక్ట్ ప్రశ్ననే అడిగారు. మాకు కూడా రైట్ ఆన్సర్ ఉంది. ఇంతకు ముందు పేర్లు చెప్పలేదు, సర్పంచ్, ఎమ్.పి.టి.సి.లు ఎంతమందనే సభ్యుల సంఖ్యను చెప్పాను. చాలా మంది ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంది. సి.బి.సి.ఐ.డి. వాళ్లు ర్యాండమ్‌గా 36 గ్రామాలను ఎంక్వైరికి తీసుకున్నారు. అతి ఎక్కువగా నిధులు దుర్వినియోగమైనాయని తెలిసిన 18 నియోజకవర్గాల్లో చేసిన ప్రిలిమినరి ఎంక్వైరీలో భయంకరంగా సమాచారం వచ్చింది. అది చెప్పడానికి బాధ కలుగుతుంది. ఇంతకు ముందు సభలో ఆ విషయాన్ని స్పష్టంగా చెప్పాను. 1983వ సంవత్సరంలో ఎన్టీఆర్ గారు వీకర్ సెక్షన్ హౌసింగ్ ప్రోగ్రామ్‌ను మొదలు పెట్టినప్పటి నుంచి 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు కూడా యూనిట్ కాస్ట్ ఎంత, లబ్ధిదారుని భాగం ఎంత,

గవర్నమెంట్ సబ్సిడి, లోన్ కంపోనెంట్ ఎంత అనే వివరాలను సంవత్సరాల వారీగా సభ్యులకు అందించిన నోట్‌లో ఉన్నాయి. నేను లెక్కను స్ప్లిట్ చేసి ఇచ్చాను. అది మొత్తం చూస్తే 79 శాతం ప్రజల మీద భారం ఉంది. ఈ రోజుకు కూడా వీకర్ సెక్షన్ హౌసింగ్‌లో రూ.3920 కోట్ల రూపాయలు ప్రజల నుంచి వసూలు చేసే అవసరం ఉంది, ప్రజల నెత్తి మీద కత్తి వేలాడుతోంది. ప్రభుత్వం డబ్బు తక్కువ వాళ్ల డబ్బెక్కువ. ఆ డబ్బుని కొట్టేసింది రాజకీయ నాయకుడైన, అధికారైనా, మరొకడైనప్పటికి తినిపోయిన వాడి పేరు రికార్డులో రాదు. ఎవరు సంతంకం పెట్టి బిల్లులు తీసుకున్నారో వాళ్ల జైలుకు వెళ్తారు. ఈ దారుణానికి, ఈ ఘోరానికి ఎవరు బాధ్యులౌతారు.

2004-14 కాలంలో దారుణాలన్ని జరిగాయి. ఆ సమయంలోనే ఆ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంక్వైరీ వేసింది. ఇన్ని ఘోరాలు జరిగాయని వారే చెప్పారు. వందల మందికి శిక్షలు కూడా పడ్డాయి. 500 మంది ఉద్యోగస్తులను డిస్మిస్ చేశారు. ఉరిమి ఉరిమి మంగలి మీద పడ్డట్లు పోయి పోయి ఆ పేద వాళ్ల మీద పడుతుంది. ఎవరిని పట్టుకొని రావాలి, ఎవరిని జైల్‌లో వేయాలి, ఎట్లా వేయాలి. ఒక వేళ జైల్లో వేస్తే ఇదే నాయకులు టి.ఆర్.ఎస్. ప్రభుత్వం రాగానే ప్రతిపక్షాల మీద కక్షసాధింపు చేస్తున్నామని, ప్రతిపక్షాలను హెరాస్ చేస్తున్నామని చెబుతారు. అభివృద్ధిలో, సంక్షేమంలో, విద్యుచ్ఛక్తిలో, సంక్షేమంలో, అడవుల పెంపకం, అన్ని కార్యక్రమాల్లో మా లైన్, మా పాలసీ ఏమనే విషయం ప్రజల్లోకి పోయిన తరువాత, అరుణ గారు కోరిన విధంగా డెఫినెట్‌గా దొంగలను బయట పెడుతాము. 100 శాతం ఎంక్వైరీ వేగాన్ని పెంచుతాము.

గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ గారు, కాంగ్రెస్ సభ్యులు డి.కె. అరుణ గారు, ఇతర సభ్యుల డిమాండ్ చేసిన విధంగా మేము ఎంక్వైరీ వేగాన్ని పెంచుతాము. ఎవరెవరైతే దుర్మార్గం చేశారో వారి దగ్గరి నుంచి డబ్బులను కక్కిస్తాము. దానికి బాధ్యత కూడా వారే తీసుకోవాలని కోరుతున్నాము. వారిని వదిలిపెట్టే ఆలోచన లేదు. ఎందుకు ప్లీడ్ చేయాలి, ప్రభుత్వానికి ఏమి అవసరం ఉంది? ఏమి అవసరం లేదు. సొంత ఇంటి స్థలం ఉంటే అవకాశం ఇస్తారా అని వెంకట వీరయ్య గారు అడిగారు. ఈ పథకాన్ని మొదలు పెట్టాము. మొట్టమొదలు నియోజకవర్గాలకు రెస్పాన్స్ ఎలా వస్తది, జనాలు ఎలా వస్తారని, మంచి చెడ్డలు చూద్దామని నియోజకవర్గానికి 400 ఇండ్లను పెట్టుకున్నాము. ఇళ్లను కట్టటానికి పెద్ద కాంట్రాక్టర్లు, పెద్ద వ్యక్తులే రావాలని లేదు. మన మన నియోజకవర్గాల్లో లోకల్ మేస్త్రీలు, సుతారి సంఘాలు ఉంటాయి. వారు ఆ ఇళ్లను కట్టవచ్చు. నేను ఈ మధ్యనే కలెక్టర్లతో, శాసనసభ్యులతో ఈ విషయాన్ని మాట్లాడితే దానికి కట్టాల్సిన 7శాతం డిపాజిట్ డబ్బులను వాళ్లు కట్టలేకపోతున్నారని వారు చెప్పడం జరిగింది.

ఈ మధ్యనే రివ్యూ చేసి ఒక నిర్ణయానికి వచ్చాము. సిమెంట్ కంపెనీలు సిమెంట్‌ను ఎక్స్‌ఫ్యాక్టరి ధరకే ఇస్తామన్నారు, గవర్నమెంట్ శ్యాండ్ డిపోల నుంచి శ్యాండ్‌ను ఉచితంగా సప్లై చేస్తున్నాము. To facilitate speedy construction of Double Bed Room housing ఈ రెండు, మూడు మనకు పాజిటివ్ అంశాలున్నాయి. ఎన్ని ఇండ్లను ఇవ్వడానికైనా కేంద్రం సిద్ధంగా ఉంది. ఒక్కో ఇంటికి కేంద్రం నుంచి 1.5 లక్షలు వస్తాయి. కేంద్ర ప్రభుత్వం నార్మ్స్, రాష్ట్ర ప్రభుత్వం నార్మ్స్ వేరే ఉన్నాయి ఎలా సాధ్యమౌతుందని గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ గారు అడిగారు. ఆ సమస్యను అధిగమించడానికి, నేను ఢిల్లీకి వెళ్లినప్పుడు కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వెంకయ్య నాయుడు గారింటికి వెళ్లి స్వయంగా ఈ విషయం గురించి చెప్పాను. 100 శాతం మనకు పర్మిషన్ ఇస్తామని, మన రాష్ట్రానికి స్పెషల్ పర్మిషన్ ఇచ్చారు. మేము కేంద్ర ప్రభుత్వం ఒక్క రూమ్ ఇస్తామంటే మీ ముఖ్యమంత్రి గారు డబుల్ బెడ్ రూమ్ కడుతామని అంటున్నారు. చాలా సంతోషం. మా డబ్బులు, మీ డబ్బులు కలిసి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కావాలని కోరుకుంటున్నానని హైదరాబాద్‌లోనే స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు.

ہمارے لئے کوئی تکلیف نہیں ہے۔ Central Govt. کے norms میں ہمیں exemption دیا گیا۔ ہاں وہ پیسہ برابر استعمال ہوتا۔

మొత్తం భారం కూడా మనమీద లేదని చెబుతున్నాను. రూ. 5.04లక్షలకు గాను కేంద్ర ప్రభుత్వం పాలసీ ప్రకారం వారిచ్చే డబ్బులను లక్ష నుంచి లక్షన్నర రూపాయలకు పెంచారు. ఎన్ని ఇండ్లకైనా కేంద్ర ప్రభుత్వం నుంచి 1.5 లక్షల రూపాయలు వచ్చే ఆస్కారం ఉంది. మిగతా రూ. 3.5 లక్షలు మనం పెట్టుకునే అవసరం ఉంది. ప్రైస్ ఎస్కలేట్ అయి మరో 15, 000 నుంచి 20,000 రూపాయలు పెరిగినప్పటికీ కేంద్రం కూడా ఆ మేరకు పెంచుతుంది కాబట్టి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టవచ్చు. దీనిని నెగెటివ్ థింకింగ్‌లో, నెగెటివ్ ఫ్రేమ్‌లో ఆలోచించాల్సిన అవసరం లేదు. డెఫినెట్‌గా ఈ కార్యక్రమం టేకాఫ్ కావడానికి కొంత సమయం తీసుకున్నాము. మాకు ఆ కన్సర్న్ ఉంది. ప్రతిపక్ష సభ్యులకు ఎంత కన్సర్న్ ఉందో అధికార పార్టీ సభ్యులకూ అంత కన్సర్న్ ఉంది. రేపు

ఇండ్లు కట్టకుండా ఎలక్షన్స్‌కు వెళ్తే ఏ పరిస్థితి ఉంటుందో మాకు తెలుసు, అంత అమాయకంగా లేము. ఈ రాష్ట్రానికి ఆర్థికంగా వెసలుబాటు ఉంది. ఈ రాష్ట్రానికి ఎకనామిక్ బాయన్సీ ఉంది. ఈ రాష్ట్రంలో ఉండే ప్రజలు ఆత్మగౌరవంతో బ్రతకాలని, ఖచ్చితంగా మంచి సంప్రదాయానికి స్వీకారం చుట్టాలని ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాన్ని ఆశించాము.

دیر آئے، تندرست آئے۔

ఇంకా నాలుగు నెలలు ఆలస్యమైనా మంచిదే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లనే కడుతాము. ఖచ్చితంగా పిల్లర్స్ పోసే కడుతాము. పిల్లర్స్ పోసే ఎందుకు కడుతామంటే, పేదలకు ఈ రోజు ఆ విధంగా ఇళ్లను కట్టిస్తే, రేపు వారు బుద్ధిమంతులై, వారిళ్లలోని వారికి ఒకరికి ఉద్యోగం వచ్చినట్లైతే, పంటలు మంచిగా పండి ధనవంతులైతే వారు అప్పుడు మరొక ఫ్లోర్‌ను వేసుకునే వీలుండాలి కాబట్టి ధనవంతులకు ఏ ఇల్లైతే ఉంటుందో పేదలకు కూడా అదే ఇల్లు ఉండాలి. ఆ విధంగా ప్రివిలేజ్‌తో కట్టమని నేను ఇన్సిస్ట్ చేశాను. This is aimed to improve the dignity of the poor, దీంట్లో ప్రధాన లక్ష్యం అదే. లక్షల, లక్షల ఇల్లు కట్టామని సంతోషం పడటం కాదు. కట్టినవి తక్కువ నెంబర్ అయినా కూడా మంచిగా ఉండాలని, గౌరవ పూర్వకంగా ఉండాలనే సదుద్దేశమే కాని మరోటి కాదు.

جناب اکبرالدین اویسی (Janab Akbaruddin Owaisi): صاحب! تیس برس میں مسلمانوں کو ایک فیصد گھر بھی نہیں دئے گئے صاحب۔ اس نا انصافی کو انصاف میں بدلنا ضروری ہے صاحب۔

جناب کے۔ چندر شیکھر راؤ (Janab K.Chandrashekar Rao): اکبر صاحب! میں آپ کو promise کرتا ہوں۔ میں اندر بیٹھ کر آپ کا demand سن رہا تھا، آپ کی تقریر سن رہا تھا، آپ نے جو بات کہی وہ حقیقت ہے۔ جو گھر بنائے گئے، اس میں جتنا ہماری مسلم community کو ملنا تھا نہیں ملا۔ صرف اسی میں نہیں بلکہ کئی چیزوں میں نہیں ملا۔ DRDA میں نہیں ملا، دیہات میں جو مسلمان ہیں، اس میں بھی نہیں ملا، مسلمان جہاں کے وہاں غریب رہ گئے، وہ concern ہمیں بھی ہے۔ آپ نے جو demand کیا ہے، اس کے مطابق ضرور کچھ per cent reservation اقلیتوں کے لئے رکھیں گے، اس میں خاص مسلمان کے لئے بھی mention کریں گے۔ گھر بن رہے ہیں تو ہر کسی کے لئے بننا چاہئے، تب ہی یہ انصاف کہلاتا ہے۔ اسی لئے میں نے آپ کی بات کو seriously لے لیا، جلد سے جلد جب حیدرآباد کے ایم ایل ایز کی میٹنگ ہوگی، ہم سب لوگ بیٹھ کر طے کریں گے کہ کتنا per cent ہونا چاہئے۔

అధ్యక్షా, పత్రికా విలేఖరులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కడుతారా అని అడిగారు. హైదరాబాద్, మునిసిపల్ కార్పొరేషన్స్ ఉన్న చోట్ల కడుతామని చెప్పిన విధంగా తప్పకుండా ఇళ్లు కట్టిస్తాము. వారు కూడా గౌరవించ వలసిన వ్యక్తులు, ప్రజా జీవనంలో ఉన్నందున వారికి తప్పకుండా కట్టిస్తాము. రాజీవ్ స్వగృహ ఇండ్లను ఉద్యోగస్తులకు, మన జి.హెచ్.ఎమ్.సి. ఎంప్లాయస్‌కు, పోలీసు కానిస్టేబుల్స్‌కు, హోమ్ గార్డులకు, ఎవరు టేకర్స్ ఉంటే వాళ్లకు, ఎన్.జి.ఓస్. సిద్ధంగా ఉంటే వాళ్లకు ఇవ్వండి అని చెప్పాము. తప్పకుండా దానిని పూర్తి చేస్తాము. రాజీవ్ గృహకల్పను కూడా పూర్తి చేస్తాము. దాని గురించి ఎవరికి చర్చ అవసరం లేదు. జి.హెచ్.ఎమ్.సి.లో ఓట్లు వేశారని అరుణ గారు చెప్పిన విషయం వాస్తవం, ఎక్కడ ఏమి లేని వాళ్లకు, ఎండలో, నీడలో ఉన్నవాళ్లకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని అన్నందుకు, ఈ పార్టీని గెలిపిస్తే మనకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వస్తాయని ప్రజలు మాకు జి.హెచ్.ఎమ్.సి. ఎన్నికల్లో ఓట్లు వేశారు.

**3.00 మ.** జి.హెచ్.ఎం.సి. ఎన్నికల్లో ప్రజలు మాకు ఓట్లు వేసిన మాట వాస్తవము. అందులో తప్పేమీ లేదు. నేను దానిని విమర్శగా తీసుకోవడం లేదు. వంద శాతం కాలనీలు ఎక్కడ ఉన్నాయో, అక్కడే 650 ఎకరాల్లో ఇళ్లు కట్టి ప్రారంభం చేస్తాము. రాబోయే రోజుల్లో మీరు చూస్తారు. చాలా మెరుపు వేగంతో కార్యక్రమాలు జరుగుతాయి. స్థలాలు లేని వారి గురించి హౌసింగ్‌బోర్డు స్థలాలు కావచ్చు, ప్రభుత్వం దగ్గర ఉన్న స్థలాలు కావచ్చు హైదరాబాదు జంట నగరాల పేదల కోసం నేను శుభవార్త చెబుతున్నాను. 650 ఎకరాల స్థలం ఆల్‌రెడీ తీసి పెట్టడం జరిగింది. అక్కడ త్వరలోనే పెద్ద పెద్ద కంపెనీలను ఇన్వాల్వ్ చేసి టెండర్లను పిలిచి వెంటనే శరవేగంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం హైదరాబాదులో మీరందరూ చూడబోతారని సంతోషంగా తెలియజేస్తున్నాను. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలు విషయంలో సభ్యులు కోరినట్లుగా సి.ఐ.డి. విచారణ వేగం పెంచుతాం, దోషులు ఎవరుంటే వారిని తప్పకుండా శిక్షిస్తాం, ప్రజలకు న్యాయం జరిగేట్టు చేస్తాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ ఈ శుభ సందర్భంలో చాలా మందికి చాలా సంతోషాలు కలిగించాము. ఉద్యోగస్తులకు మంచి జీతాలు పెంచాము, పవర్ సప్లై బాగా చేసుకుంటున్నాం, వెయ్యి రూపాయల పెన్షన్ ఇవ్వగలుగుతున్నాము అనేక పనులు చేసుకుంటున్నాము. ఈ రాష్ట్రంలో ఈరోజు బలహీన వర్గాల గృహనిర్మాణం నూటికి నూరు శాతం ప్రభుత్వ ఖర్చుతోనే చేస్తున్నాము. ఇక ముందు కూడా అలాగే చేస్తాము. పేదల మీద పైసా భారం కూడా పడనీయం. జానా రెడ్డిగారు

1983 సంవత్సరంలో ఎలెక్ట్ అయ్యారు. నేను 1985 సంవత్సరంలో ఎలెక్ట్ అయ్యాను. సమాంతరంగా మేము శాసన సభలో ఉన్నాము. కరీంనగర్ జిల్లాలో ప్రస్తుత జి.హెచ్.ఎమ్.సి. కమీషనర్‌గా ఉన్న జనార్ధన్ రెడ్డి గారు, మంచి అధికారి. వారు అక్కడ పి.డి., డి.ఆర్.డి.ఎ.గా డి.ఎమ్, హౌసింగ్‌గా పని చేశారు. తదనంతరం వరంగల్ జిల్లాలో కలెక్టరుగా పని చేశారు. వారు నాకు ఇల్లు వచ్చింది అని ఒక నాటిక రచించారు. ఆ నాటిక సారాంశం ఏమిటంటే నాకు ఇల్లు వచ్చింది. చాలా మంది శాసన సభ్యులు చూసారు. సభ్యులు సభలో లేరు, వారు జగిత్యాల ఎమ్.ఎల్.ఏ.గా ఉన్న రమణగారు. అప్పటి మెట్‌పల్లి ఎమ్.ఎల్.ఏ. ప్రస్తుత మహారాష్ట్ర గవర్నరు విద్యాసాగర్ గారు చూశారు. వరంగల్ జిల్లా ఎమ్.ఎల్.ఏ. కూడా చూశారు. నాకు ఇల్లొచ్చింది కథ సారాంశం ఏమిటంటే చాలా మంది సీనియర్ శాసన సభ్యులకు తెలుసు. ఇల్లు వస్తుంది, మనకు మంజూరు అవుతుంది. రూ.20వేలు రూ.9వేలు ప్రభుత్వం వద్ద ఉన్నంత లెక్క.. మెసులుబాటు లేక, ఆ డబ్బు సరిపోదు, ఆ ఇల్లు కట్టడు ఏమి చేయాలి. ప్రైవేటుగా అప్పు తీసుకుని రావాలి. అది రెండేళ్లకు కాదు, మూడేళ్లకు కాదు. వడ్డీ పెరుగుతూ ఉంటుంది. వసూళ్లకు వచ్చి తలుపులు పీక్కుపోవుడు, వీళ్లు పారిపోవుడు. నేను కూడా ఎమ్.ఎల్.ఏ.గా ఉన్నాను. వారిని ఆపడం కోసం కడతారులే అని పైరవీకారులను మేము ఆపడం. ఇదంతా జరుగుతూ వచ్చింది. ఫైనల్‌గా ఈరోజు అన్ని చెల్లింపులు పోను కొంత వాళ్ల నుండి రికవరీ పోను వసూలు చేయడం పోను ఇంకా రూ.3920కోట్లు పేదల మీద కత్తి వేలాడుతోంది. గతపది సంవత్సరాలుగా ఇబ్బంది పెట్టకండని చెప్పారు కాని లోను మాఫీ చేయలేదు. మన రాష్ట్రంలో ఈరోజు పేదలకు పూర్తి స్థాయిలో ఉచితంగానే ఇళ్లు నిర్మించి ఇస్తున్నాము కాబట్టి, లక్షల మంది ప్రజల మీద భారంగా ఉన్న 3,920కోట్ల రూపాయలను మాఫీ చేస్తామని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. గతంలో జరిగిన అనేక భారాలు, అనేక ఇబ్బందులు పేదల నుంచి పోవాలి. ఇకమీదట ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. మీ దర్వాజాలు ఎవరూ పీక్కునిపోరు. పేదలు కడుపు నిండా తిని కంటి నిండా తిని నిద్రపోవచ్చు, బాకీల బాధ ప్రజలకు ఉండదని నేను తెలియజేస్తున్నాను. రాజీవ్ స్వగృహలో కూడా పేదలు ఉన్నారు వారి ఋణాలు కూడా మాఫీ చేయమని భారతీయ జనతా పార్టీ నాయకులు లక్ష్మణ్ గారు అడిగారు. ఇంత పెద్ద కార్యక్రమం చేపడుతున్నప్పుడు, ఇంత ఎక్కువగా నిధులు ఖర్చు పెడుతున్నప్పుడు వారు కూడా పేదలే కాబట్టి, వాళ్ల ఋణం కూడా మాఫీ చేసి ప్రభుత్వమే ఇళ్లు కట్టేవాళ్లకు ఇస్తుందని తెలియజేస్తున్నాను. పేదల కోసం పని చేసే విషయంలో, పేదలకు కడుపు నిండా అన్నం పెట్టే విషయంలో, పేదలకు ఇళ్లు కట్టే విషయంలో మా ప్రభుత్వం ముందు వరుసలో ఉంటుందని మనవి చేస్తున్నాను. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో కొంచెం ఆలస్యం జరిగిన మాట వాస్తవమే. దానికి నేను షైఫీల్ కావడంలేదు. తప్పకుండా మీరు చేసిన విమర్శను సద్విమర్శగా తీసుకుంటున్నాను. ఎన్నో ఆశలతో ప్రజలు ఎదురు చూస్తున్న మాట వాస్తవము. వాస్తవాన్ని అంగీకరించాలి. ప్రజల ఆశలు వమ్ము కానివ్వము. శరవేగంతో ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తాము. ఈ 2,60,000 ఇళ్లు ఎంత తొందరగా పూర్తైతే అంత తొందరగా పూర్తి చేయించి, వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల్లో కూడా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం చేపడతాము. ఖచ్చితంగా ఈ కార్యక్రమాన్ని నిరాఘాటంగా కొనసాగిస్తాము. కేంద్రం నుండి సహకారం తీసుకుంటాము. రాష్ట్ర ప్రభుత్వ నిధులు కూడా ఏర్పాటు చేసుకుంటాము. చంద్రబాబు నాయుడి గారి క్యాబినెట్‌లో నేను కూడా మంత్రిగా పని చేశాను. డి.కె.అరుణగారు అన్నట్టు అది వాస్తవము. ఏదో ఒక టైంలో ప్రజా జీవితంలోకి వచ్చాము కాబట్టి, అవకాశం వచ్చినట్టు అక్కడక్కడా పని చేశాము. నేను కూడా మూడేండ్లు మంత్రిగా ఉన్నాను. ఈ కర్మకాండలో నేను కూడా భాగస్వామినే. నేను అతీతం కాదు. దర్వాజాలు పీక్కుపోవుడు, వాళ్లు పారిపోవుడు, ఎమ్.ఎల్.ఏ.గా మనం విడిపించుడు ఈ బాధలన్నీ నేను చూశాను కాబట్టే ఋణ మాఫీ ప్రకటించాను. గౌరవ సభ్యులందరూ దయ చేసి ఆలోచించాలి. పెద్దలు జానా రెడ్డి గారు తీవ్రంగా ఆలోచించాలని కోరుతున్నాను. మనది ఇన్ని రోజుల అనుభవం. లక్ష్మణ్‌గారు చెప్పినట్టు ఏ స్కీము పెట్టినా అక్కడ ఒక పైరవీ కారుడు వస్తాడు, అవినీతి వస్తుంది. ఎందుకు మనకు చెడ్డ పేరు రావాలి? ఒక శాసన సభ్యునిగా ఉండి, ఒక మంత్రిగా ఉండి, ఒక ముఖ్యమంత్రిగా ఉండి మనమేమైనా దురుద్దేశంతో చేస్తామా? ప్రజాప్రతినిధుల గౌరవం కాపాడడం కోసమే ఈరోజు సెలక్షన్ మనకు వద్దని నేను ఆ నిర్ణయం తీసుకున్నాను. నాకు బయాస్డ్ అప్రోచ్ లేదు. ఇంతకు ముందు అందరు సభ్యులు చెప్పినట్టు ఇళ్ల విషయంలో ఎక్కడో ఒక దగ్గర ముగింపు రావాలి. అసలు ఎంత మందికి ఇళ్లు అవసరం ఉంది? నేను సమగ్ర కుటుంబ సర్వే చేయించిన కారణం కూడా అదే. తదనంతరం కలెక్టర్లతో సర్వే చేయిస్తే 8,70,000 మందికి ఇళ్లు కడితే ఒక లెవెల్‌కి వస్తుందని తేలింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక రూము చొప్పున 43లక్షల ఇళ్లు కట్టినట్టు లెక్కలు ఉంటే అందులో 8 నుండి 9 లక్షలు దుర్వినియోగం జరిగినట్లు తేలింది. మిగిలిన ఇళ్లు కట్టారు. ఇనీషియల్‌గా కట్టిన ఇళ్లు కొన్ని దెబ్బ తిన్నప్పటికీ, ఈ పదేండ్లలో కట్టిన ఇళ్లలో ప్రజలు ఉంటున్నారు. మొత్తం మీద

తప్పు జరిగిందని నేను అనడంలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పనే చేయలేదు, ఇళ్లే కట్టలేదని నేను ఎక్కడా అనలేదు. నేను జరిగింది చెప్పాను తప్ప, ఎవరికీ అపాయం చేయలేదు. నన్ను అపార్థం చేసుకోనక్కరలేదు. మొట్టమొదట శ్యాచురేట్ కావాలి. శ్యాచురేషన్‌ను వై.ఎస్.ఆర్. గారి ప్రభుత్వంలో ఆయన ప్రయత్నం చేశారు. ఆ స్పీడ్‌లో చేయాలనే ప్రయత్నంలో బిల్ పేమెంట్ సర్టిఫికేషన్ కోసం ఎమ్.ఆర్.ఓ., ఎమ్.డి.ఓ., వి.ఆర్.ఓ.లకు, గ్రూపుల వాళ్లకు కూడా ఇచ్చారు. వారు అధికారులు కాకపోయినప్పటికీ ఇచ్చారు. అక్కడే గోల్‌మాల్ జరిగింది. స్కాటర్డ్ హౌసెస్‌కు ఇచ్చారు. ఇండివిడ్యువల్ హౌసెస్ అని ఇచ్చారు. ఒక ఇల్లు కట్టి, నాలుగు ఇళ్ల బిల్లు తీసుకున్నారు. ఈ విధంగా కొన్ని దుర్మార్గాలు జరిగాయి. అందుకే ఆనాటి ప్రభుత్వమే ఎంక్వైరీ చేసింది. దీనికి చరమగీతం పాడాలంటే మనం ఈరోజు అవలంభించాల్సిన వ్యూహం ఉంది. మనం ప్రైకాస్ట్ యూనిట్ పెట్టాము. రేపు ఇంకా పెరిగే అవకాశం ఉంది. కొన్ని విషయాల్లో పెడతాము కాని తీసేయలేము. మండలాలు ఏర్పాటు చేశాము తీసేస్తామా, జిల్లాలు ఏర్పాటు చేశాము వెనుకకు తీసుకుంటామా,

3.10 ప. అధ్యక్షా, కొన్ని మంచి కార్యక్రమాలను చేసినప్పుడు ఏ ప్రభుత్వమైనా వాటిని తీసివేయలేదు. రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం జరిగిన తరువాత ఏ ప్రభుత్వం పరిపాలనలోకి వచ్చినా కూడా ఈ విధంగానే ఇళ్ల నిర్మాణాలు జరగాలి, లేదంటే ప్రజలు ఊరుకోరని మనవి చేస్తున్నాను. కనుక ఈ విషయంపై బాధ్యతతో అన్ని విషయాలను జాగ్రత్తగా పాటించవలసిన అవసరం ఉంది. ఎన్ని కుటుంబాలకు ఇళ్ల నిర్మాణాలు జరిగితే సరిపోతాయనే విషయాలను ఆలోచించవలసిన అక్కర ఉన్నదని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను, మంచి పాలసీని తీసుకువచ్చి, ఎన్ని ఇళ్లను నిర్మించాలనే విషయంపై లిస్ట్ డిక్లేర్ చేసుకుందాము. ఒక ఎమ్.ఎల్.ఏ. 20 నుంచి 40 ఇళ్లను ప్రతిపాదించవచ్చు. 50మంది వరకు లబ్ధిదారులు ఉండవచ్చు. ఎవరికి వీటిని శ్యాంక్షన్ చేయాలన్నప్పుడు, ఆ బస్తీలోని చిన్న పిల్లని పిలిచి ఆ అమ్మాయితో లాట్రీ తీయించమని చెప్పాను. ఎర్రవెల్లి, సిద్ధిపేట, కెటిఆర్ నియోజక వర్గంలోనే ఇళ్లను కడుతున్నారని, అభివృద్ధి మీ నియోజక వర్గాల్లోనే జరుగుతుందాని, డి.కె.అరుణ గారు సెటైరికల్‌గా అన్నారు, నేను ఈ మాటలను సీరియస్‌గా తీసుకోవడం లేదు. గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నదేమంటే, అనేక విషయాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ అంశమైనా, అభివృద్ధైనా మనదే అన్న సూత్రాన్ని మేము పాటిస్తున్నాము. మిషన్ కాకతీయ చెరువులను తీసుకుంటే, ఈచ్ అండ్ ఎవెరీ మండలాల్లో 1-5 ట్యాంక్స్‌ను తీసుకోమని, ఉత్తర్వులు ఇచ్చాము. ఆ విధంగానే పనులు జరుగుతున్నాయి. అధికార పార్టీకి ఒక నీతి, మరో పార్టీకి ఇంకో నీతి కాదు. అందరు శాసనసభ్యులకు మొదటి ఫేజ్‌లో 400 ఇళ్లను ఇచ్చాము. రెండో ఫేజ్‌లో లక్ష ఇళ్లు హైదరాబాద్‌కు, మిగిలిన లక్ష ఇళ్లలో ప్రతి నియోజక వర్గానికి వెయ్యి ఇళ్లను ఇచ్చాము. ప్రతి నియోజక వర్గానికి 1400 ఇళ్లు సాంక్షన్ ఉన్నాయి. డిపాజిట్లను కొంత సరళీకృతం చేస్తాము. ఎవరి నియోజక వర్గంలో వారు ఈ విషయాలపై ప్రయత్నం చేస్తే ఎక్కువ ప్రోగ్రెస్ వచ్చే ఆస్కారం ఉంటుంది. గౌరవ సభ్యులు తమ నియోజక వర్గాల్లో లోకల్ కాంట్రాక్టర్లను కాని, మీ లోకల్ సొసైటీలను భాగం చేసినట్లైతే బాగుంటుందని నా అభిప్రాయమని తెలియజేస్తున్నాను. అన్ని ప్రాంతాలను సమాంతరంగా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉన్నది కాని, కొన్ని పనులను చేసి, కొన్ని పనులను చేయకూడదనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. ఇంటి ఇంటికి నల్లా ఇవ్వడానికి అందువల్ల మిషన్ భగీరథ పథకాన్ని చేపట్టాము. డిమాండ్ జస్టిఫుల్‌గా వచ్చినప్పుడు అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుంటున్నామని తెలియజేస్తున్నాను. అందరినీ సమాన ధోరణిలో చూస్తూ, పక్షపాత వైఖరి, మరోరకమైన వైఖరి అవలంబించే పద్ధతి లేదని తెలియజేస్తున్నాను. నేషనల్ హైవేస్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఇవే కాకుండా అన్ని కార్యక్రమాలు, అన్ని ప్రాంతాలకు, అన్ని నియోజక వర్గాలను కవర్ చేసే విధంగా ఉన్నాయి, కనుక ఆరోపణలు, ప్రత్యారోపణలు కాకుండా పాజిటివ్ కార్యక్రమాన్ని ప్రజలకు అందించే విధంగా గౌరవ సభ్యులందరూ ప్రభుత్వానికి సహకరించాలని కోరుకుంటున్నాను. పేద ప్రజలు కడుతున్న లోన్లలోని పాత బకాయిలను దశాబ్దాల నుంచి ఉన్న 3వేల,920 కోట్ల రూపాయలను మాఫీ చేశాము. కనుక వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కోమటి రెడ్డి వెంకట రెడ్డి: అధ్యక్షా, సి.ఎమ్ గారిని కాని, ప్రభుత్వాన్ని కాని విమర్శించలేదు. కాని వారెందుకు నా పై కోప్పడ్డారో నాకు తెలియదు.

(అంతరాయం)

(మైకు కట్ చేయబడింది.)

శ్రీ కె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, సభలో ఇంత మంది సభ్యులున్నారు. వారిపై నేను కోప్పడ్డానా, సి.ఎమ్ గారి ఇంట్లో 150 గదులు కట్టారంటే, ఆ విధంగా మాట్లాడవద్దు, పద్ధతి కాదు, ఈ

విధంగా సమాచారం లేకుండా మాట్లాడ్డం మీకు మంచిది కాదని అన్నాను.

మిస్టర్ స్పీకర్: సిటీ ఎమ్.ఎల్.ఏ.ముని సి.ఎమ్.గారికి తెలిపారు.

శ్రీ కోమటి రెడ్డి వెంకట రెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారంటే, నాకు వ్యక్తిగతంగా చాలా గౌరవం ఉంది. మీ ప్రభుత్వం చేపట్టవలసిన ప్రాజెక్టులు చాలా ఉన్నాయి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆలోచించాలని తెలియజేశాను. ఆయన ఇళ్లు కూడా చూడలేదు. ఆ భూమి విలువ కనుక్కుని దాని విలువ తెలియజేశాను. ముఖ్య మంత్రి గారు ఆ విషయాన్ని మనసులో పెట్టుకుని నాపై కామెంట్ చేయడం జరిగిందని భావిస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, డిమానిటైజేషన్ విషయంలో మొన్న ఉభయ సభల్లో అప్పీల్ చేశాను, మరల అప్పీల్ చేస్తున్నాను. లేని భయోత్పాన్ని ప్రజల్లో సృష్టించే ప్రయత్నం మనం చేయవద్దని, అవసరం లేదని, కొంపలేవరిపీ అంటుకుని పోవడంలేదు. మొదటలో నేను కొంత భయపడిన విషయాన్ని ప్రధాన మంత్రి గారి వద్ద షేర్ చేసుకున్నాను. స్వల్పకాలికంగా కొంత ఆదాయం తగ్గుతున్న మాట వాస్తవం. మన వద్ద 15 నుంచి 16 కోట్ల రూపాయల రిజిస్ట్రేషన్ ఉండేది. మొత్తం పోతాయని అనుకున్నాను. కాని దాదాపు పదిన్నర కోట్లు రూపాయలు వస్తున్నాయి. వ్యాట్‌లో కూడా ఊహించినంత పెద్దదెబ్బ తగలలేదు. దీని వల్ల మనం భయపడి, ప్రజలను భయపెట్టే పద్ధతి మంచిది కాదు. ఈ విషయాలపై డిసెంబర్ 30నాడు ప్రధాన మంత్రి గారు ప్రకటిస్తారు. అనవసర భయాలు, ఆందోళనలు వద్దు. మన రాష్ట్రం ఆర్థికంగా సౌష్టవంగా ఉన్న రాష్ట్రం. ఈ విషయాలు ప్రజలకు తెలవాల్సిన అవసరం ఉంది. ప్రాజెక్టులన్నీ సుభిక్షంగా ఉంటాయి. మనందరం ఉద్యమ సమయంలో ఎకానమీ బాగుంటుందని కల గన్నామో, అంతకు ఎన్నో రెట్లు మించి ఎకానమీ బాగున్నది. 6 మాసాల తరువాత, స్టేట్ ఓన్డ్ రెవెన్యూని గమనిస్తే 21శాతం పోతున్నది. ఈ విషయాన్ని మోదీ గారికి చెబితే, ఆయన గుజరాత్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు 11శాతం ఉన్నది. కొత్త రాష్ట్రం కనుక నష్టపోకుండా ముందుకు నడిపేందుకు ప్రయత్నిస్తానని ఆయన నాకు తెలిపారు. మన రాష్ట్రంలో అర్బన్ పాపులేషన్ ఎక్కువగా ఉంది, అనవసర భయాలు మనకవసరం లేదు. నెగెటివ్‌గా ఫ్రేమ్‌లో పయనించొద్దు. Let us not curse our own State. Let us bless our State.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు భోజనం చేసి వచ్చినట్టున్నారు. నన్ను పిలవ లేదు.

శ్రీ కె. చంద్రశేఖర రావు: అధ్యక్షా, ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి నాకు ఒకకోరిక ఉంది. ప్రతిపక్షనాయకుల ఇంటికివెళ్లి భోజనం చేయడం ఒకప్పుడు మంచి సాంప్రదాయం ఉండేదని తెలియ జేస్తున్నాను. జానారెడ్డిగారి ఇంటికి భోజనానికి వెళదామనుకున్నాను. కాని ఉప ఎన్నికలు వచ్చాయి. మరీ ఏమైనా బద్‌నామ్ చేస్తారో, అని భోజనానికి వెళ్లలేదు. గతంలో ప్రతిపక్ష నాయకుడి ఇళ్లకు వెళ్లేవారు. సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రి గా ఉన్న సందర్భంలో, మరియు ఓల్డ్ ఎమ్.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో సుందరయ్య గారు వెళ్లి అధికార పార్టీ సభ్యులు మాట్లాడేవారు. జానారెడ్డి గారి ఇంటికి భోజనానికి తొందరలోనే వెళతానని, వారు పప్పు పెట్టినా, పులుసు పెట్టినా సంతోషంగా తింటానని తెలియజేస్తున్నాను.

(సభలో నవ్వులు)

3.20 ప.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, నేను ఈ కాగితం మీద ముఖ్యమంత్రిగారిని ఏమి అడగాలో రాసిపెట్టుకున్నాను. గతంలో బలహీన వర్గాల వారికి గృహాలను నిర్మాణం చేశారు, వారికి చెల్లించవలసిన బకాయిలను రద్దు చేయడానికి ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు నేను ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. పేదల పక్షాన నేను ఇది మాట్లాడాలి. దీనిని రద్దు చేయమని ముఖ్యమంత్రిని అడగాలని నేను ఇప్పుడే ఈ కాగితము మీద రాసుకున్నాను. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రిగారికి ఒక క్లారిఫికేషన్, రెండు మూడు సూచనలు ఇవ్వదలుచుకున్నాను. కోటా పద్ధతి అని ఏదైతే చెబుతున్నారో, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో2007లోనే కోటాపద్ధతిని రద్దు చేయడం జరిగింది. అప్పుడు అర్హత కలిగిన వారందరికి ఇవ్వమని నిర్ణయం తీసుకున్నాము. క్షేత్ర స్థాయిలో వారు అనుభవిస్తున్న బాధను ముఖ్యమంత్రిగారు చెప్పినందుకు వారిని అభినందిస్తున్నాను. మేము ఆ రోజు ఆ విధంగానే భావించి క్యాబినేట్‌లో బలవంతంగా వసూలు చేయకూడదు. ప్రభుత్వమే ఈ డబ్బు చెల్లించాలని మేము ఇన్ఫార్మల్‌గా మాట్లాడుకున్నాము. ఆ విధంగా గత పది సంవత్సరాల నుంచి వాళ్ల దగ్గర వసూళ్లను మానివేశాము. టెక్నికల్‌గా వాళ్ల లోను వాళ్ల పేరు మీదనే ఉన్నది. గతంలో చాలా లోన్లు మాఫీ చేశాము. చాలా ముఖ్యమైన విషయాన్ని చెబుతున్నాను. మొత్తం నాలుగులక్షల తొంబై ఆరు ఇళ్లల్లో, రెండు లక్షల నలభై ఆరు ఇళ్లు అర్హత కలిగిన

ఇళ్లుగా మీరు నిర్ణయించారు. ఎంక్వైరీ తర్వాత 56వేలమందికి చెల్లించామన్నారు. ఇంకా రెండు లక్షల నాలుగువేల మందికి చెల్లించాలి. ముఖ్యమంత్రిగారిని కోరేదేమనగా వాళ్లు వివిధ ప్రదేశాలల్లో ఉండి మళ్లీ ప్రభుత్వం డబ్బులు ఇస్తుందో ఇవ్వదో అని ఎక్కడివారు అక్కడే ఉండిపోయారు. కొందరికి డబ్బు ఇవ్వలేదు. అందుచేత ఈ రెండులక్షల నలభై ఆరు వేలమందికి వెంటనే మూడు మాసాల్లో మార్చిలోపల వాళ్లకు ఈ బకాయిలను చెల్లించి వాటిని పూర్తి చేయవలసినదిగా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు: అధ్యక్షా, జానారెడ్డిగారు కోటా రద్దును గతంలోనే వారు చేశామని చెప్పారు. సంతోషం. అది మంచి సాంప్రదాయం. రుణమాఫీ చేయలేదు కానీ, వసూలు చేయలేదని చెప్పారు. అది కూడా వాస్తవం. కానీ, రుణం మాత్రం అలాగే ఉన్నది. కొన్ని సందర్భాల్లో ప్రజలకు చెల్లించకతప్పడం లేదు. రకరకాల సందర్భాల్లో చెల్లించాల్సిన భారం ఉన్నది. ఇందిరమ్మ విషయంలో ఇది వరకు అరుణగారు చెప్పారు. నేను నా స్టేట్‌మెంట్‌లో స్పష్టంగా చెప్పాను. అందులో అర్హులని తేలిన వారి సంఖ్యను గత శాసనసభలో నేను చెప్పాను. ఇప్పుడు ప్రతిపక్షనాయకుల వారు చెప్పారు. దానికి రూ.336కోట్ల రూపాయలు బిల్లులు ఆల్‌రెడీ చెల్లించి ఒక రూ.56వేలు ఇళ్లు పూర్తి కావడం జరిగింది. ఇందిరమ్మఇళ్లు రెండులక్షల పైచిలుకు సంఖ్య ఏదైతే ఉందో వాటికి తప్పకుండా ప్రభుత్వం నిధులు ఇస్తుంది. ప్రజలు ఇబ్బంది పడక్కరల్లేదు. సుమారు రూ.500 కోట్ల నెట్ అమౌంట్ ప్రభుత్వం దగ్గర అందుబాటులో ఉన్నది. కేంద్రం నుంచి నిధులు అడిగాము. వాళ్లు నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా అర్హులు నిర్మించుకున్నటువంటి రెండు లక్షల పైచిలుకు ఇళ్లను అతి త్వరలోనే పూర్తి చేయిస్తామని జానారెడ్డి ద్వారా ఆ లబ్ధిదారులకు నేను హామీ ఇస్తున్నాను.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, ఈ విషయాన్ని ఆన్‌లైన్‌లో ఫీడ్ చేసి లబ్ధిదారులకు ముట్టాలని అక్కడ ఉన్నది. కానీ, అక్కడ సిబ్బంది లేక ఎవరు ఆన్‌లైన్‌లో ఫీడ్ చేసే వాళ్లు లేక అది మొత్తం స్టాండ్‌స్టిల్‌గా ఉన్నది. ఇళ్లు కట్టుకునే వాళ్లకు కట్టుకోవాలా వద్దా అనే విషయం అర్థంకావడం లేదు. అందుకని వెంటనే దానికి ఒక స్పెషల్ టీమ్‌ను ఏర్పాటు చేసి రెండు నెలల్లో ఎంత కట్టుకుంటే అంత మొత్తం మీకు చెల్లించడం జరుగుతుందని చెప్పి పూర్తిచేయాలి. వంద రెండు వందలు ఎక్కువగా కట్టుకుంటే అటువంటి వారు అర్హులుకాదని కొన్ని ఇళ్లను ఆపివేశారు. అర్హుడయి ఉండి వంద రెండు వందలు అతని డబ్బు పెట్టుకొని కట్టుకునే విధంగా మీరు సూచిస్తే బాగుంటుంది. వేరే విధంగా అర్హత లేకుంటే వాటిని తీసివేయండి. నియోజవర్గానికి సుమారుగా 15వందలు వస్తాయని నేను రాసుకున్నాను. 1400లని మీరు చెప్పారు. అలాగే మీరు సర్వే చేసిన ప్రకారం 43లక్షల్లో ఒక ఐదారు లక్షలు రిపీటైన ఇళ్లు ఉన్నాయి. ఆ రకంగా చూస్తే రు.38లక్షలు సుమారుగా ఉన్నాయి. ప్రభుత్వం 84 లక్షల రేషన్ కార్డులు ఇస్తుంది. లక్షా మూడు వేల పైన కుటుంబాలు ఉన్నాయని సర్వే అయింది. అందులో ఇరవైశాతం సంపన్నులు ఉంటే, సుమారు 80శాతం పేదవాళ్లు ఉన్నారు. అంటే దీని అర్థం సుమారు 80లక్షల పేదల గృహాలు ఉన్నాయి. 37లక్షలు పూర్తయితే సుమారు 40లక్షల ఇళ్ల దాక అర్హులు ఉన్నారని అర్థమవుతుంది. ఆ నలభై లక్షలు కూడా అర్హత గల వారిని మనం లెక్కకడితే ముప్పైలక్షలు, ఇరవై అయిదు లక్షలు రావచ్చు. అంటే సుమారు పాతికలక్షల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మాణం చేయవలసి ఉన్నది. మేము సహకరించడానికి రెడీగా ఉన్నాము. ఈ విషయాన్ని మీరు కూడా గుర్తుంచుకోవాలి. మీకు ఎంత బాధ్యత ఉన్నదో మాకు అంతే బాధ్యత ఉన్నది. మీరు నిర్ణయించి వాగ్దానం చేసిన దాన్ని చేయలేకపోతున్నారని మేము గుర్తుచేస్తున్నాము. ప్రజలు మమల్ని అడినప్పుడు వారికి జవాబు చెప్పే బాధ్యత మాపై ఉన్నది. ఈ విషయాన్ని లేవనెత్తకపోతే మీరు మేము కలిసి ఈ రాష్ట్రాన్ని ఏదో చేస్తున్నామని భావించరా? అందుకని మీ పాత్ర మీరు నిర్వహిస్తున్నారు. మా పాత్రను కూడా ప్రతిసారి తప్పుపట్టద్దని సభ్యులకు తెలియజేస్తున్నాను. మా హయాంలో అవినీతి జరిగినటువంటి విషయాన్ని ఎంక్వైరీ చేసి నిర్ధారణ చేయవలసినదిగా కోరుతున్నాను.

3.30 మ.

కానీ ప్రతిసారీ ఇదేదో ఎమ్.ఎల్.ఎ.లో, మంత్రులో చేసినట్లుగా భావించి మాట్లాడే విధానాన్ని మాత్రమే తప్పు పడుతున్నాము తప్ప, ఆ అవకతవకలను ఎంక్వైరీ చేసి మీరు శిక్షించే విధానాన్ని మేము తప్పు పట్టడం లేదు, పైగా మేము మీకు పూర్తిగా సహకరిస్తాము. రూ.6 వేలు, రూ.10 వేలు, 15 వేలు, 20 వేలు, ఏ ఎమ్.ఎల్.ఎ.నో, ఏ శాసన సభ్యుడో లేక ఏ మంత్రో అలా ఎన్ని వసూలు చేస్తే ఎన్ని అవుతాయి. ఎవరో మంత్రో, ఎమ్.ఎల్.ఎ.నో కాజేసినటువంటి విషయాన్ని పరస్పరం మనం మాట్లాడుకోవడం వల్ల మనం మన గౌరవాన్ని తగ్గించుకోవడమే అవుతుంది. అందులో కూడా ఎవరైనా ఉంటే, వాటిని తప్పనిసరిగా వెలికి తీయడంలో అభ్యంతరము లేదు. కానీ పదే పదే ఒకరి మీద ఒకరు స్టేట్‌మెంట్‌లు ఇచ్చుకోవడం సరైనది కాదని సూచిస్తున్నాను. అలాగే ఈ స్పీడు

ఏదైతే ఉన్నదో ఈ లక్ష కనీసం ఈ రెండు లక్షల రూపాయలను సంవత్సరానికి కట్టినా మన రాష్ట్రంలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లు పూర్తి చేయడానికి పది నుంచి పదిహేను సంవత్సరాలు పడుతుంది. రెండు, రెండున్నర లక్షల చొప్పున అయినా మీరు ముందుకు పోవాలని మేము ప్రజల పక్షాన కోరుతున్నాము. ఆ విధంగానైనా ఆ దిశలో మనం పోతున్నట్లు భావించడానికి అవకాశం ఉంది. ఈ విషయంలో ఇంకా స్పీడు పెంచాల్సిన అవసరం ఉందని నేను మనవి చేస్తూ ఆ రెండున్నర లక్షల డబ్బు వెంటనే చెల్లించి, ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే మనం ఇచ్చిన సూచనల్లో కొంచెం లిబరలైజేషన్ చేసి వారికి కూడా ఇస్తే ప్రభుత్వ భారం కూడా తగ్గుతుందని తెలియజేస్తున్నాను.

డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు మా విజ్ఞప్తి మేరకు, సహృదయంతో రాష్ట్రంలో ఉన్న పేదవారు, వారి ఇళ్ల మీద చేసినటువంటి అప్పులను పూర్తిగా మాఫీ చేస్తామని సభ ద్వారా మాట ఇచ్చినందుకు, రాష్ట్ర భారతీయ జనతా పార్టీ తరఫున వారిని అభినందిస్తూ, నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాజీవ్ గృహకల్పలో ఉన్న వారి ఇళ్ల పట్టాలు అన్నీ కూడా తనఖాలో ఉండడం వల్ల ఆ ఇళ్లు సొంతంగా లేకపోవడంతో కనీసం అప్పులు కూడా తీర్చుకోలేక ఇబ్బంది పడుతున్నారు. బ్యాంకుల్లోను చాలా వరకూ కలెక్టరు ఆఫీసుల్లో సంవత్సరాల తరబడిగా తనఖాలో ఉన్న పట్టాలను విడిపించి అర్హులైన వారికి పట్టాలు లభ్యం అయ్యే విధంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. కలెక్టరు ఆఫీసులో ఏ రకంగా పొందుపరిచారో వాటిని తీసుకొచ్చి ఎవరి పట్టాలు వారికిస్తే అది వారికొక హోదా, ఒక ఆత్మగౌరవం, ఒక సొంత ఆస్తి నిర్మాణం వారికి కలుగుతుంది. కాబట్టి ముఖ్యమంత్రి గారు దయచేసి దానిమీద దృష్టి సారించాలి. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా సాచ్యురేషన్ అనే పాయింటుకు రావడానికి సమగ్ర కుటుంబ సర్వే ద్వారా ఎనిమిదిన్నర లక్షలు వచ్చినా, ఇంకా ఏది వచ్చినా గానీ ఇంటికి సొంతదారుడు ఎవరైతే ఉన్నారో అతని ఆధార్ కార్డుకు లింకు పెట్టినట్లైతే ఒకసారి ఇల్లు పొందిన వారు భవిష్యత్తులో మరొకసారి ఇల్లు పొందకుండా ఉండడానికి వీలవుతుంది. కాబట్టి ఆ ప్రక్రియను అన్ని జిల్లాల్లో ప్రారంభిస్తే బాగుటుందని సూచిస్తున్నాను. బినామీ పేర్ల మీద ఎవరైతే ఖాళీగా ఉన్న ఇళ్లలో ఉంటున్నారో వారిని ఖాళీ చేయించడానికి అవసరమైతే పోలీసుల సహాయం తీసుకుని అర్హులైన వారికి వాటిని అలాట్ చేయడానికి ఖచ్చితంగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ఉచిత ఇసుక అన్నారు, కానీ మాకు ఉన్న సమాచారం ప్రకారం గ్రామాలలో ఈ ఇసుకను గ్రామస్తులు గానీ ఆ గ్రామ పంచాయితీలు గాని ఉచితంగా తీసుకు వెళ్లడానికి వారికి ఏ మాత్రం కూడా అవకాశం కల్పించడం లేదు. బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఇళ్ల నిర్మాణం చేసే కాంట్రాక్టర్లకు రూ.7 లక్షలకు పైగా ఖర్చు అవుతుంది. కాబట్టి ఉచిత ఇసుక అనే వెసులుబాటును ఏదైతే కల్పించారో ఆ ఉచిత ఇసుకను వారు గ్రామాలకు వెళ్లి వచ్చేటప్పుడు ఏ గ్రామంలో కూడా డబ్బులు చెల్లించకుండా ఉచితంగా తీసుకునే విధంగా ఆస్కారం కల్పించాలి. గ్రామ పంచాయితీ సభ్యులు గానీ, గ్రామస్తులు గానీ ఆ చర్య ద్వారా వారిని ఏ విధంగా ఉపసంహరిస్తారో అది కూడా చూడండి. అదే రకంగా ఈ సిమెంటు సప్లై విషయంలో డిపార్టుమెంటులు కూడా సకాలంలో సిమెంటును సరిపోయేంత సప్లై చేస్తే గానీ పనులు జరగవు. లేకపోతే ఇబ్బంది అవుతుంది.

సెంట్రింగ్ ఛార్జీల విషయంలో ఐదు ఫ్లోర్లవరకు హైదరాబాదులో సబబుగానే ఉంది గానీ, తొమ్మిది ఫ్లోర్లకు వెళ్లినప్పుడు ఈ సెంట్రింగ్ ఛార్జీలు పెంచకపోతే ఇబ్బంది అవుతుందని సెంట్రింగ్ మేస్త్రీలు మా దృష్టికి తీసుకు వచ్చారు. సెంట్రింగ్ ఛార్జీలను కూడా యూనిట్ ఛార్జీలలో పొందుపరచడానికి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ రెండు, మూడు విషయాలతో పాటూ కొన్ని విషయాల గురించి హైదరాబాద్‌లో డిప్యూటీ సి.ఎం.గారితో ప్రస్తావించాను. జి.ఓ. నెం.59 కూడా పేదవారిని పట్టి పీడిస్తున్నది. గతంలో రెవెన్యూ రికార్డుల్లో జరిగినటువంటి పొరపాట్ల వల్ల ఈ రోజు హైదరాబాదులోని చాలా బస్తీల్లో పేదలు లక్షల రూపాయలు కట్టాలని నోటీసులు ఇస్తున్నారు. దానికి ఉపసంహారణగా రికార్డులను సవరించండి. వారి వద్ద ఆల్‌రెడీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నాయి. డబ్బులు పెట్టి కొనుక్కున్న తరువాత కూడా తిరిగి చెల్లించమంటే, అందరూ మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే కాబట్టి దాని గురించి కూడా ముఖ్యమంత్రి గారు సహృదయంతో ఆలోచన చేస్తారని మీ ద్వారా కోరుతున్నాను. హౌజింగ్ కార్పొరేషన్లలో మిగిలిన ఉద్యోగులలో ఇప్పటికే 500 మందిని కొత్త జిల్లాల్లోని సంబంధిత డిపార్టుమెంట్లకు పంపించామన్నారు. అలాగే మిగిలిన వారిని కూడా ఈ హౌజింగ్ యాక్టివిటీ ఉన్న చోట అడ్జెస్టు చేసినట్లైతే వారి అనుభవాలు కూడా ఉపయోగపడతాయని మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను.

جناب احمد بن عبداللہ بلعلہ (Janab Ahmed Bin Abdullah Balala): اسپیکر صاحب! سب سے پہلے میں آپ کے ذریعہ سی ایم صاحب کا شکریہ ادا کرتا ہوں جنہوں نے تفصیل کے ساتھ تمام جوابات دئے۔ ساتھ ہی ساتھ ہم مشکور ہیں کہ سی ایم صاحب نے کہا کہ مسلمانوں کے تعلق سے جو ہوا ہے، مسلمانوں کے تعلق سے جو نا انصافی ہوئی ہے، اس سلسلہ میں حیدرآباد کے ایم ایل ایز کی ایک میٹنگ بلائیں گے اور اس کے اندر طے کریں گے کہ مسلمانوں کو کتنا فیصد دیا جائے۔ میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہوں گا کہ نہ صرف شہر حیدرآباد میں بلکہ پوری ریاست میں مسلمانوں کے ساتھ ناانصافی کی گئی ہے۔ اس تعلق سے بھی حکومت غور کرتے ہوئے تمام اضلاع کے اندر مسلمانوں کے تناسب کے حساب سے ان کو کتنا share دیا جائے، اس کے اوپر غور کیا جائے۔ ساتھ ہی ساتھ میں یہ بھی کہنا چاہوں گا کہ ابھی اس وقت کئی ہزار گھر بن کر تیار ہیں، جیسا کہ چندرائن گٹہ constituency کے اندر بنڈلہ گوڑہ میں Ex-servicemen Colony کے اندر کئی مکانات بن کر تیار ہیں، اس کا allotment ابھی تک نہیں کیا گیا جس کی وجہ سے اس میں کئی لوگوں کی جانب سے encroachments ہو رہے ہیں، آئے دن police cases ہو رہے ہیں، کوئی دروازے توڑ کر لے جا رہا ہے، کوئی قفل ڈال دے رہا ہے، تو ایک پریشانی کا عالم بنا ہوا ہے۔ حکومت جب لوگوں کو گھر دینے کی کوشش کر رہی ہے، تو ہم چاہیں گے کہ جو تمام گھر بن کر تیار ہیں، eligibility criteria کے حساب سے ان کو فوری طور پر لوگوں کو الاٹ کر کے ان کو وہاں بسایا جائے تا کہ اس کا جو misuse ہو رہا ہے، یہ ختم ہو۔ ساتھ ہی ساتھ میں سی ایم صاحب سے یہ بھی کہوں گا کہ private Contractors کو بلا کر گھر بنانے کے لئے آگے آنے کے لئے سی ایم صاحب نے جو تجویز رکھی، یہ بہت اچھی ہے، لیکن اس میں ہماری طرف سے ایک مشورہ دینا چاہوں گا کہ نہ صرف کسی Contractor کو بلکہ ہماری constituencies میں private builders جو عمارتیں بنا کر اور ان کو develop کر کے کروڑہا روپے کما رہے ہیں، ان کو بھی ہم پابند کر کے سامنے لے کر آئیں، اور ویسے builders کو بھی ان گھروں کو بنانے کی اجازت دیں تا کہ ہم جلد سے جلد اس کو اچھے پیمانہ پر مکمل کروا کر عوام میں تقسیم کر سکیں۔ شکریہ۔

శ్రీ సండ్ర వెంకట వీరయ్య: అధ్యక్ష, పాత బకాయిలు రద్దు చేసినందుకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ముఖ్యంగా మూడు విషయాల గురించి మనవి చేస్తున్నాను. మా దగ్గర కాలిపోయిన ఇళ్లు చాలా ఉన్నాయి, అక్కడ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తారా లేక ఐ.ఎ.వై. ఇళ్లు కట్టిస్తారా అనే విషయం మీద నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. గతంలో 85లో 6వేల రూపాయలకు పెంకుటిళ్లను ఇచ్చారు. మా సత్తుపల్లి టౌన్‌లో 6వేల రూపాయలకు ఇచ్చిన పెంకుటిళ్లు అన్నీ ఇప్పుడు వర్షాలు పడితే కురుస్తున్నాయి. అవన్నీ ఒకే ఏరియాలో ఉన్నాయి. కాబట్టి వాటిని డబుల్ బెడ్ రూం ఇళ్ల క్రిందకు మార్చడానికి అవకాశం ఏమన్నా ఉందా అని అడుగుతున్నాను. హౌసింగ్ ఆన్‌లైన్ సైట్ క్లోజ్ అయినందున పాత బిల్లులకు సంబంధించి బిల్లులు చెల్లించలేక పోతున్నాము. దాన్ని ఓపెన్ చేస్తే గాని బిల్లులు కట్టడానికి వీలు లేకుండా ఉంది.

3.40 మ. అది ఒకటి చెప్పాలని కోరుతున్నాను. 1/70 చట్ట పరధిలోని ఏరియాస్‌లో నాన్ ట్రైబల్స్‌కి ఆ స్థలాలలో ఇళ్లు కట్టుకోడానికి కొంత ఇబ్బంది ఉంది. అక్కడ ఏ రకంగా ఈ కార్యక్రమం చేస్తారో చెప్పాలి. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సత్తుపల్లి, ఖమ్మం బహిరంగ సభల్లో స్థలాలు లేకుండానే ఇళ్ల స్థలాలకు సంబంధించిన పట్టాలు పేదలకు ఇచ్చారు. గత ప్రభుత్వంలో ఆ ముఖ్యమంత్రి గారు ఆ విధంగా ఇచ్చారు. అక్కడ ఏ ఒక్క ఇంటికి స్థలం లేకపోవడంతో పట్టాలు పట్టుకొని రోజు తిరుగుతున్నారు. మొన్న కూడా ఇదే సభలో ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకొచ్చాను. కలెక్టర్ గారికి కూడా చెప్పారు. అక్కడ ఇళ్లు కట్టుకోడానికి లేదు. గౌరవ కలెక్టర్ గారితో మాట్లాడి, ఆ రెండు పట్టణాలలో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. అదే విధంగా ఎంప్లాయిస్‌కి సంబంధించిన విషయంలో ఇంద్రకరణ్ రెడ్డి గారు నాలుగైదు డిపార్ట్‌మెంట్స్‌కి లేఖలు రాశారు. 1100 మంది ఇంజనీర్లు ఉన్నారు. వారి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, జానారెడ్డి గారు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం విషయంలో క్లారిటీ ఉంది. ఆన్‌లైన్‌లో వివరాలు లేకపోవడం వల్ల కన్‌ఫ్యూజన్ ఉందన్నారు. వంద శాతం కన్‌ఫ్యూజన్ లేకుండా చేస్తాము. క్లారిటీ వచ్చే విధంగా ఆ లబ్ధిదారుడుకి కమ్యూనికేషన్ ఇచ్చి, ఇళ్లు నిర్మించుకోండి, బిల్లులు చెల్లిస్తామని వారికి తెలియజేస్తాము. ఇప్పుడు జిల్లాలు ఎక్కువ అయ్యాయి కాబట్టి కలెక్టర్లు వాళ్లకు సులువుగా చెప్పగలుగుతారు. కాబట్టి ఆ లిస్టులు ప్రిపేర్ చేసి ఇవ్వమని చెబుతాము. అధికారులు కూడా ఇక్కడే ఉన్నారు. ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి, అసెంబ్లీ నియోజకవర్గం వారీగా ఎన్ని ఇళ్లు ఉంటాయో వాటికి సంబంధించి ఆయా ఎం.ఎల్.ఏ.ల ద్వారా లిస్ట్‌లు ఇవ్వమని చెబుతామని తమరి ద్వారా సభకు మనవిచేస్తున్నాను. రుణాలు తీసుకునేటప్పుడు పట్టాలు తనఖా పెట్టుకున్నారని లక్ష్మణ్ గారు చెప్పారు. అది వంద శాతం కరెక్ట్. ఒకసారి మనం రుణ మాఫీకి సంబంధించి నిర్ణయం తీసుకున్న తరువాత ఎవరి పట్టాలు వారికి ఇవ్వాలి. అప్పుడు వారు ఆ ఇంటికి ఓనర్ అయ్యే ఆస్కారం ఉంటుంది. ప్రాపర్టీకి వాల్యూ వచ్చే ఆస్కారం ఉంటుంది. నాకు కొద్దిగా టైం కావాలని కోరుతున్నాను. మే బీ ఎ ఫోర్ట్ నైట్ కావాలి, బ్యాంకర్స్‌తో మాట్లాడాలి. లోన్ మాఫీ గురించి నేను ఇక్కడ డిక్లేర్ చేసినా అధికారికంగా మన ఫైనాన్స్ సెక్రటరీ గారు బ్యాంకర్స్‌తో మాట్లాడి ఫార్మాలిటీని కంప్లీట్ చేసుకోవాలి. గవర్నమెంట్ ఆ విధంగా చేస్తే వాళ్లకు ఇవ్వడం ఈజీగా ఉంటుంది. ఫోర్ట్ నైట్

తరువాత నెక్స్ ఫోర్ట్ నైట్‌లో అంటే ముప్పై రోజులలో ఆ పట్టాలు తిరిగి ప్రజలకు అందజేస్తామని లక్ష్మణ్ గారికి తెలియజేస్తున్నాను. బినామీలు కొంతమంది చొరబడ్డారని చెప్పారు, దాని గురించి నాకు ఐడియా లేదు. జంట నగరాల శాసనసభ్యులతో జరిగే సమావేశంలో వివరాలు చెబితే, తప్పకుండా దాని విషయంలో ఏం చెయ్యాలో ఆలోచిద్దాము. ఫ్రీ శ్యాండ్ విషయంలో డబ్బులు చెల్లించకుండా తెచ్చుకునే పరిస్థితి హైదరాబాద్ నుండి వెళ్లిన వాళ్లకి లేదని చెప్పారు. మైనింగ్ మినిస్టర్ గారు ఇక్కడే ఉన్నారు. ఈ విషయంలో స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాము. ఫ్రీ శ్యాండ్‌కి సంబంధించి హైదరాబాద్‌లోనే డిపో పెట్టి వారికిచ్చే ఏర్పాట్లు చేస్తాము. హౌసింగ్ మినిస్టర్ ఇక్కడే ఉన్నారు, అధికారులు కూడా ఇక్కడే ఉన్నారు. వీకర్ సెక్షన్స్ గృహనిర్మాణం కోసం తీసుకువెళ్లే శ్యాండ్ కోసం ప్రత్యేకమైన పత్రం తయారుచేస్తాము. లారీల వాళ్లు, కాంట్రాక్టర్లు వచ్చి శ్యాండ్ తీసుకెళ్లిచ్చే విధంగా చర్యలు తీసుకుంటాము. జీఓ. నెం. 59 గురించి లక్ష్మణ్ గారు మాట్లాడారు. దాని గురించి ఆలోచన చేద్దాము. అందులో ధనవంతులు కూడా ఉన్నారు. మొత్తం పేద వాళ్లే లేరు. మనకు మళ్లీ చెడ్డపేరు వచ్చే ఆస్కారం ఉంటుంది. డబ్బున్న వారికి, జాగాలు కబ్జా చేసిన వారికి అన్నీ ఫ్రీగా ఇచ్చారని అంటారు. నిజంగా పేదలు మీ దృష్టిలో ఉన్నట్లయితే మాకు రిప్రజెంట్ చెయ్యండి. వాళ్లను ఎగ్జెంప్ట్ చేద్దాము. మొత్తం కట్టగట్టి చేయడం కరెక్ట్ కాదని నా ఉద్దేశ్యం. జంట నగరాలకు చెందిన శాసనసభ్యుల సమావేశంలో ప్రత్యేకంగా కేసులుంటే నా దృష్టికి తీసుకురండని చెబుతున్నాను. బలాలా గారు మాట్లాడారు. ముస్లిమ్స్‌కి కోటా ఏర్పాటు చేస్తాము. అందులో అనుమానం లేదు. సండ్ర వెంకట వీరయ్య గారు కూడా మాట్లాడారు. 1/70 చట్టం అమలు ఉన్న ప్రాంతంలో ఏమి చేస్తారని అన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం జాగా అక్వైర్ చేయవలసి వస్తే ఏజెన్సీ రూల్స్ మనకు అడ్డం రావు. Government can take it for the public purpose అనే రూల్ ఉంది. ఎక్కడ అటువంటి అవసరాలుంటాయో వాటి గురించి ఎగ్జామిన్ చెయ్యమని నేను చీఫ్ సెక్రటరీ గారికి చెబుతాను. పర్టిక్యులర్‌గా ఏదైనా మీ దృష్టిలో ఉన్నట్లయితే ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. 1/70 చట్టం అమలులో ఉన్న చోట్ల, ఏజెన్సీ ప్రాంతాలలో ఏ విధమైన చర్యలు తీసుకోవాలో ఆ ప్రకారం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. I think Government is well within its right. మనకు ఆ అధికారం ఉంది. ఆ ప్రకారం ముందుకు వెళ్తాము. కాలిన ఇళ్ల గురించి చెప్పారు. గతంలో ఉన్న సాంప్రదాయం ప్రకారం కాలిన ఇళ్లకు సంబంధించి ఐ.ఏ.వై. ఇళ్లు మంజూరు చేసే వాళ్లు. ఐ.ఏ.వై., కాలిన ఇళ్లకు సంబంధించి స్పెసిఫిక్‌గా వివరాలు ఉన్నట్లయితే మీరు నాకు లేదంటే హౌసింగ్ మినిస్టర్ గారికి రిప్రజెంటేషన్ ఇవ్వండి. వాళ్లకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిస్తామని హామీ ఇస్తున్నాను. రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బహిరంగ సభలో పట్టాలిచ్చామని చెబుతున్నారు. ఏ ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా ముఖ్యమంత్రే కాబట్టి దాన్ని గౌరవించే బాధ్యత మన మీద ఉంటుంది. అధికారులు తప్పు చేసి ఉండొచ్చు, ముఖ్యమంత్రులు తప్పు చేయవలసిన అవసరం ఉండదు. అధికారులు ఏది ఇస్తే అది ముఖ్యమంత్రి గారు వాళ్లకు పంచిపెడతారు. ఒకవేళ అర్హులు ఉన్నట్లయితే, వారికి స్థలం చూపించి స్థలం ఇప్పించే చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: The House is adjourned to meet at 10.00 A.M. tomorrow.

(The House then adjourned at 3.45 P.M. to meet again at 10.00 A.M. on Wednesday, the 28th December, 2016)

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad.”**